RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

తెలంగాణ తల్లి

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :139 శుక్రవారం , సెప్టెంబర్ 05, 2025, పేజీలు -20 వెల :5/-



## కొడంగల్ ఎంతో నాకు కామారెడ్డి కూడా అంతే

### కామారెడ్డి జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

●కొడంగల్ ఎంతో ..నాకు కామారెడ్డి కూడా అంతే ●ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం ●నష్టపోయిన రైతులను ఆదుకుంటాం ●నష్టపోయిన విద్యార్థులకు భరోసా ●జలమయమైన కామారెడ్డి జిఆర్ కాలనీలో పర్యటన ●భాధిత ప్రజలతో చర్చించిన సిఎం రేవంత్



-వరద నష్టాలపై స్థానికులతో చర్చ
-బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు -ఆదేశంవరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
-వరద నష్టాలపై స్థానికులతో చర్చ
-బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం

## కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేటీఆర్ సుదీర్ఘ మంతనాలు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గత నాలుగు రోజులుగా ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే ఉన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ సుదీర్ఘ మంతనాలు జరుపుతున్నారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ , కవిత ఎపీసోడ్‌పై ఇద్దరు నేతలు సమాలోచనలు చేస్తున్నారు. కవిత ఆరోపణలపై ఇప్పటివరకూ కేసీఆర్, కేటీఆర్ స్పందించలేదు.మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ రావుల -మిగతా2లో



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. -మిగతా2లో

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం

నష్టానికి సంబంధించి నివేదికలు సిద్దంచేయాలి

కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి

యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి

కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష



## కవిత సస్పెన్షన్ సరైనదే

కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

హరీష్ రావుపై విమర్శలు అనుచితం: పద్మాదేవేందర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసి కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు అని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గత రెండు, మూడు రోజులుగా కవిత మాట్లాడుతున్న మాటలు చూస్తున్నాం. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కవిత తన తీరుతో పార్టీ కి ఎంతో నష్టం చేశారు. బీఆర్ఎస్‌కు సంపద లాంటి వ్యక్తి హరీష్ రావు.. ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు నష్టం కాదా..?అని ఆమె ప్రశ్నించారు. కార్యకర్తగా, నేతగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో - మిగతా2లో

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

-తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి
-దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది
-కేంద్రహోంమంత్రి అమిత్ షా,నిర్మలా సీతారామన్‌లకు వినతి
-తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల



## తగ్గనున్న నిత్యావసరాల ధరలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)పాలు, పనీర్, హేర్ ఆయిల్, పాల ఉత్పత్తులు, టూత్ బ్రష్లు, సబ్బులు, షాంపూలపై జీఎస్టీ తగ్గింపు వల్ల వాటి ధరలు తగ్గుతాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై 18 శాతం నుండి 5 శాతం, కొన్నింటిపై 12 శాతం నుండి 5 శాతం, మరికొన్ని జీరో శాతానికి తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతమేదీ సాధించలేక, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తోందని అన్నారు. ముఖ్యంగా మోడీ తల్లిని దూషించేలా చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. -మిగతా2లో



## ఒటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి

లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, : ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ -మిగతా2లో

## వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం... హేతుబద్దమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన డిఎస్‌సి రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. 2లో




## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

12లో

అమిత్ షా రాకతో భద్రత మరింత కట్టుదిట్టం

6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు

## కవిత ఆరోపణలతో తెరపైకి నేరెళ్ల కేసు




## పంజాబ్ లో వరద బీభత్సం 37 మంది మృతి



## టారిఫ్ యుద్దాన్ని ముగించండి

ట్రంప్‌కు శశిథరూర్ సలహా

వివరాలు2లో



## జిఎస్టీ భారాలతో తప్పదోవలో కేంద్రం

ఈ మాత్రం సంస్కరణలకు ఎనిమేదేళ్ల కాలయాపన

ఘాటుగా విమర్శలు చేసిన చిదంబరం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) వస్తుసేవల పన్నుపై కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవలో వెళ్లిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ఆ తప్పును గ్రహించి తాజాగా యూటర్న్ తీసుకుందని అన్నారు. ఈనెల 22 నుంచి 5, 18 శాతాల శ్లాబులు తీసుకొస్తున్నామని ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో చిదంబరం స్పదించారు. -మిగతా2లో

## ఎసిబి వలలో మహిళా అధికారి

20వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

రూ. 20 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. 12లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

### కేసీఆర్‌తో ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేటీఆర్ సుదీర్ఘ మంతనాలు

-మొదటిపేజీ తరువాయి
మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులపై కవిత ఆరోపణలకు ఒకరిద్దరు బీఆర్ఎస్ సీనియర్లు కౌంటర్ ఇచ్చారు. మరోవైపు యూకే పర్యటనలో హరీష్‌రావు ఉన్నారు. యూకే పర్యటన ముగించుకొని ఎల్లుండి(శనివారం) ఆయన హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఇంకోవైపు బంజారాహిల్స్ నివాసంలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఉన్నారు. తన కుమారుడు పుట్టినరోజు తన కుటుంబంతోనే ఉండాలని కవిత నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## తగ్గనున్న నిత్యావసరాల ధరలు

-మొదటిపేజీ తరువాయి
ప్రధాని నరేంద్ర మోడీకి జీఎస్టీ తగ్గించినందుకు, పండుగ సమయంలో ఊరట ఇచ్చినందుకు బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాలభిషేకం చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. మహిళా మోర్చా, కిసాన్ మోర్చా, యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో పాలాభిషేకం నిర్వహించాలని తెలిపారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తెలంగాణలోని భాగ్యనగరం గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరు రానున్నారని తెలిపారు. మొజంజాహి మార్కెట్లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానానికి అనుగుణంగా శోభాయాత్రలో పాల్గొని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు.

## కవిత సస్పెన్షన్ సరైనదే

-మొదటిపేజీ తరువాయి: ఉండి పనులు చేసిన వ్యక్తి హరీష్ రావు. నాడు హరీష్ రావు పనితీరును పొగిడిన వారే నేడు ఆరోపణలు చేస్తున్నారు. వారికి ఎలా మనసు ఒప్పుతుందో అర్థం కావడం లేదు. ఈ-టె-ల రాజేందర్ పార్టీ నుండి వెళ్లిపోవడంలో హరీష్ రావు పాత్ర లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల మీద శాసనసభలో హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారు. కవిత హరీష్ రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పేగు బంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే, పార్టీ శ్రేణులు ముఖ్యమని కేసీఆర్ నిరూపించారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశం ఇచ్చారు. పార్టీ నుండి సస్పెండ్ అయినా కవిత మాటలు అర్థ రహితం.. తీవ్రంగా ఖండిస్తున్నాం. కవిత వ్యాఖ్యలను తన విజ్ఞతకు వదిలేస్తున్నాం. ఇంకోసారి హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత పని చేస్తున్నారు. పార్టీ ఉంటె- ఎంత పోతే ఎంత అని కవిత మాట్లాడొచ్చా..? కవితనే కేసీఆర్‌కు మచ్చ తెచ్చిందని ప్రజలు భావించారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం గొప్పది అని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో కాళేశ్వరంపై కాంగ్రెస్ డొల్లతనాన్ని హరీశ్‌రావు ఎండగట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లను ఆయన మొక్కారంటూ కవిత ఆరోపించడం బాధ కలిగించిందని తెలిపారు. హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. కవిత గతంలో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదు. సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో ఆమె వెళ్తున్నారు. కేసీఆర్ కుమార్తెగా గౌరవాన్ని నిలుపుకోలేకపోయారు. కవిత తన గొయ్యి తానే తవ్వుకున్నారు' అని పద్మా దేవేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### పంజాబ్ లో వరద బీభత్సం: 37 మంది మృతి

-మొదటిపేజీ తరువాయి: పంజాబ్‌లో వరద బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు కురవడంతో నదులు, కాలువలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. వరదలో కొట్టుకొనిపోయి ఇప్పటివరకు 37 మంది మృతి చెందారు. పంజాబ్ పలు గ్రామాలు నీళ్లలో మునిగిపోయాయి. రహదారులన్నీ జలమయంగా మారాయి. పశువులు వరదలలో కొట్టుకొనిపోయి వందల సంఖ్యలో చనిపోయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది. పంజాబ్‌లో 37 ఏళ్ల తర్వాత భారీ వర్షపాతం నమోదైంది. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్ల పంట నష్టం జరిగింది. పంజాబ్ ప్రభుత్వం రూ.71 కోట్ల తక్షణ సాయం ప్రకటించింది. ఈ నెల 7 వరకు పంజాబ్‌లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. కేంద్రం నుంచి తక్షణమే సహాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.

### ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

-మొదటిపేజీ తరువాయి:అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు- ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ- సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

## వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ

-మొదటిపేజీ తరువాయి: ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది. 2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్లు -టె-ట్‌ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో -టె-ట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో -టె-ట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇది ఉపాధ్యాయ బోధన విద్య పూర్తి చేసిన వారికి ఎంతో ఊరట కలిగించింది.

## టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

న్యూఢిల్లీ,సెప్టెంబరు4: ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యూహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూఢిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు. అది ఇండో-పసిఫిక్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం. న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ కూటమి సదస్సును భారత్ త్వరలో నిర్వహించనుంది. ఏ దేశమైన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొంటుంది. తమ ఇంధన సరఫరాదారుల ఎంపిక.. లేదా ఆయుధ కొనుగోళ్లను విషయంలో భారత్‌ను శిక్షించడం సరికాదు. అవి ప్రతికూల ప్రభావం చూపుతాయని థరూర్ పేర్కొన్నారు. భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ మార్కెట్‌ను ప్రభావితం చేసే విధించిన టారిఫ్‌లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్ని వేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు. అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్‌తో మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి.. విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్‌లు పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

# కొడంగల్ ఎంతో ..నాకు కామారెడ్డి కూడా అంతే

-మొదటిపేజీ తరువాయి నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో



పాటు- స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు- మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీలనలో సీఎం గుర్తించారు. తాము పరామర్శించుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటామని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరదలకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలించారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-మొదటిపేజీ తరువాయి అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు- చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

-మొదటిపేజీ తరువాయి: ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విప్తతుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ- ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

## కవిత ఆరోపణలతో.. తెరపైకి నేరెళ్ల కేసు..

-మొదటిపేజీ తరువాయి: మాజీ ఎమ్మెల్సీ కవిత నేరెళ్ల కేసులో మాజీ ఎంపీ సంతోష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి నేరెళ్ల బాధితుల కేసు తెరపైకి వచ్చింది. నేరెళ్ల ఇసుక లారీల కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కేసులో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌రావుపై తంగలపల్లి పీఎస్‌లో నేరెళ్ల బాధితుల ఫిర్యాదు చేశారు. సంతోష్ రావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నేరెళ్లలో దళిత కుటుంబాలపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడానికి సంతోష్ రావు కారణమని, కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చేలా సంతోష్ రావు వ్యవహరించారని మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బాధితుల ఇచ్చిన ఫిర్యాదు మేరక పోలీసులు కేసు నమోదు చేస్తారా..? లేదా..? అనేది చర్చనీయాంశంగా మారింది.రాజన్నసిరిసిల్ల జిల్లా నేరెళ్లలో ఇసుక లారీలను తగలబెట్టారనే ఆరోపణలపై దళితులను, బీసీ యువకులను పోలీసులు నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసిన విషయం తెలిసిందే. ఇసుక లారీ ఢీకొని, ఓ వ్యక్తి మృతి చెందడంతో ఆగ్రహించిన స్థానికులు పలు ఇసుక లారీలను తగులబెట్టారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కొందరిని చిత్రహింసలకు గురిచేశారు. 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ ఘటన జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది.

# జిఎస్టీ భారాలతో తప్పదోవలో కేంద్రం

-మొదటిపేజీ తరువాయి: ఈ మాత్రం 'జీఎస్టీ హేతుబద్ధీకరణ, రేట్లు- తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి 8 ఏళ్లు పట్టడం చాలా ఆలస్యమేనని పేర్కొన్నారు. జీఎస్టీ రూపకల్పన సరిగా లేదని కాంగ్రెస్ సహా పలువురు ఆర్థికవేత్తలు గతంలోనే ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మధ్యతరగతి, పేద ప్రజలు ఈవిషయంపై గొంతెత్తినా ప్రభుత్వం వినిపించుకోలేదని ఆరోపించారు. జీఎస్టీ ఎల్లప్పుడూ 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం ఆకాంక్షించారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి వర్గాలకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లోపభూయిష్టమైన జీఎస్టీ డిజైన్, సంక్లిష్ట శ్లాబులను ప్రభుత్వం, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పలుమార్లు సమర్థించుకున్నారని చెప్పారు. నిన్నటి మార్పులకు వారే చప్పట్లు- కొట్టుకోవడం గమనించాల్సిన విషయమన్నారు. వృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమా? అని ప్రశ్నించారు. అసలైన జీఎస్టీ 2.0 కోసం ఎదురుచూస్తున్నానని కాంగ్రెస్‌కు చెందిన మరో సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. జీఎస్టీ 1.5 సంస్కరణలు బాగున్నాయన్నారు. తమ ఆదాయాలను రక్షించుకోవడానికి మరో ఐదేళ్లు పరిహారం పొడిగించాలని రాష్ట్రాలు చేస్తున్న డిమాండ్ ఇంకా మిగిలేఉందని గుర్తు చేశారు. నూతన జీఎస్టీ ప్రైవేటు పెట్టుబడులకు ఊతమిస్తుందా? ఎంఎస్ఎంఈ లపై భారాన్ని తగ్గిస్తుందా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానమివ్వాలన్నారు. జీఎస్టీ 1.0 తుది అంకానికి చేరిందనే విషయాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎట్టకేలకు గుర్తించారన్నారు. 2017లోనే కాంగ్రెస్ దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిందని చెప్పారు. మంచి సులభతర పన్ను కాస్తా వృద్ధిని అణిచివేసే పన్నుగా మారుతుందని తాము అప్పట్లోనే హెచ్చరించామని తెలిపారు. ఆలసయంగా అయినా కొంత సడలింపు ఇచ్చినా, పూర్తిస్థాయి సంస్కరణలకు అవకాశం ఇవ్వలేదన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

– జడల అంజయ్య.

కల్లూరు, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులైన ప్రతి ఒక్కరితో పాటుగా ప్రైవేట్ ఎలక్ట్రీషన్లకు కార్మిక శాఖ ద్వారా అందిస్తున్న ప్రమాద బీమాను 10 లక్షల వరకు ప్రభుత్వం పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని మధిర రోడ్డులో గల ఇమేజ్ ఫంక్షన్ హాల్ నందు కల్లూరు మండల అధ్యక్షుడు పథకమూడి నరసింహచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల తొమ్మిదవ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో ప్రమాదకరమైన విద్యుత్ రంగాన్ని ఆసరా చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల మంది కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఆ క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురైతే కనీసం పక్కనున్న వారు కూడా సహాయం చేయలేని స్థితిలో ఘోరంగా తమ ప్రాణాలను కోల్పోయి తమ కుటుంబాలను కష్టాలపాలు చేసుకుంటున్నారని, అటువంటి కుటుంబాలు ఆదుకోవటానికి ప్రమాద బీమా 10 లక్షల రూపాయలతో ప్రమాద బీమా తో పాటుగా, తద్వారా వితంతువులుగా మారిన మహిళలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. వారి పిల్లలకు ప్రభుత్వమే ఉచిత విద్యను అందించాలని ఆయన అన్నారు.



భవన నిర్మాణ రంగంలో, సమయపాలన లేకుండా 24 గంటలు పని చేసే కార్మికులు ప్రైవేటు ఎలక్ట్రీషన్లని కితాభించారు. చాలు చాలు నాదాయంతో కుటుంబాలను పోషించుకుంటూ సరైన సమయానికి తిండి లేక పనులు చేస్తూ 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి దీర్ఘకాలిక వ్యాధులు చోకడంతో తమ పిల్లల్ని చదివించలేక కుటుంబాన్ని పోషించలేక అవస్థలు పడుతున్న 50 సంవత్సరాలు దాటిన ప్రైవేటు ఎలక్ట్రీషన్ లందరికీ 5000 రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఎలక్ట్రీషన్కు బ్యాంకు లింకేజీలతో సంబంధం లేకుండా కార్మిక శాఖ ద్వారా సగం సబ్సిడీతో లక్ష రూపాయలు రుణ సౌకర్యం అందించాలని కోరారు. ఎలక్ట్రీషన్ లందరూ ఐకమత్యంగా పనిచేసుకొని ఆత్మగౌరవంతో జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యుత్ ఏఈ పి. వెంకట్ మాట్లాడుతూ త్రీఫేస్ విద్యుత్ వైరింగ్ లో లోడు సమానంగా మూడు పేసులకు అందేలా వైరింగ్ చేస్తూ విద్యుత్ వృధాను అరికట్టాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రీషన్ లందరూ విద్యుత్తు లైన్ల వలన కానీ ట్రాన్స్ఫార్మర్ల వలన కానీ ఏదైనా ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నప్పుడు విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆ సమాచారం డైరెక్ట్ సిబ్బందికి గాని తనకు గాని ఇవ్వాలని వారి సెల్ నెంబర్ ను, విద్యుత్ శాఖ ఎమర్జెన్సీ నెంబర్ను కూడా వారు అందరికీ తెలియజేశారు. 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మండల ఎలక్ట్రీషన్ అందరికీ తెలియజేశారు. అనంతరం సభ నిర్వాహకులు అతిధులందరినీ శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్షులు ధర్నా బాలరాజు, ఉపాధ్యక్షులు వీరబాబు,ప్రధాన కార్యదర్శి ఎస్ కే హాసిన్ షరీఫ్, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు జూపూడి జయరాజు, మీర్జా కమల్సా బేగ్, వలసల సురేష్, ఎస్.కె మోషన్ పాషా, ధర్నాసి కరుణాకర రావు, నయీమ్ భాష, భాష రాము, హరి, సంపసాల శ్రీనివాసరావు, ఎలక్ట్రీషన్లు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు జీవనోపాధి కల్పించిన నాయకుడు కేసీఆర్

-పోరండ్ల చెరువును పరిశీలించిన అనంతరం దావ వసంత సురేష్ వ్యాఖ్యలు.

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలోని చెరువును నాయకులతో కలిసి పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు పోరండ్ల చెరువు నిండి తూములో బండలు చెత్త ఇసుకలతో నిండి ఉండి నీళ్ళు బయటకు రాక చెరువు వెనకాల ఉన్న పొలాలు అన్ని నీట మునిగిపోయి తీవ్ర పంట నష్టం జరిగిందని తూము మరమ్మతులు చేపట్టి శెట్టర్ బిగించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు.కేసీఆర్



ప్రభుత్వంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించి రైతులకు,మత్స్యకారులకు సబ్బండ వర్గాల ప్రజలకు జీవనోపాధి కల్పించిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. ఈ అసమర్థ ముఖ్య మంత్రి గద్దె ఎక్కిన రోజు నుండి తట్టెడు మట్టి కూడా తీయలేదు.తట్టెడు మట్టి తీయని ముఖ్య మంత్రి కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారు.ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి నాయకులు మహేష్ కర్నాల శీను,గొల్లపల్లి లింగన్న,బాలకృష్ణ పవన్, రవి చందు, గట్ల బాలు,మల్లేశం, అశోక్,గంగరాజం,లక్ష్మణ్ నరేష్ శ్రీకాంత్,శాంతక్క రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అన్వేష్ కు వివోఏ ల ఘన సన్మానం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో సేవలు అందించిన తిరుమలాయపాలెం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అన్వేష్ బదిలీపై మణుగూరు బ్రాంచ్ కి వెళ్తుండగా తిరుమలాయపాలెం బ్యాంకు పరిధిలో ఉన్న వివోఏలు ఘనంగా సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ అన్వేష్ మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలు తిరుమలాయపాలెం బ్యాంకులో మేనేజర్ గా విధులు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వివో ఏలు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు ఇప్పించడం తిరిగి కట్టించడంలో ఎంతో అంకితభావంతో పనిచేశారని



వారి సేవలను ఎప్పుడు గుర్తుపెట్టుకుంటామని ఆయన తెలిపారు. పొదుపు సంఘాల మహిళలు రుణాలను తీసుకొని తిరిగి చెల్లించినట్లయితే ప్రభుత్వం ద్వారా వడ్డీ లేని రుణాలు పొందవచ్చు అని ప్రతి ఒక్కరూ పొదుపు సంఘాల మహిళలు తమ వ్యక్తిగత ఇన్సూరెన్స్ ను తీసుకోవాలని అని తెలిపారు. బ్యాంకులో ఖాతాదారులుగా ఉన్నవారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రమాద బీమా నగదును అందించామని దీనికి వివోఏలు ఎంతో సహకరించారని తోటి సిబ్బంది కూడా సహకరించారని అందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వేణు, దయాకర్, క్యాషియర్ ఉపేందర్, అకౌంటెంట్ సంధ్యారాణి, అటెండర్ సునీత, ఉమేష్, వివోఏలు కరుణ, కృష్ణవేణి, ఉపేంద్ర, కుసుమ, జ్యోతి, విజయ, నాగమణి, ఉష, తదితరులు పాల్గొన్నారు.

# విధులకు హాజరుకాకుండా డుమ్మలు కొట్టే అంగన్వాడి టీచర్ పై నిరసన చేసిన గ్రామస్తులు

వాంకిడి సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):-

బాల బాలికలకు, గర్భిణీలకు ముఖ్యంగా పేద వారి పిల్లలకు, పేద మహిళలకు పుష్టికరమైన ఆహారము సంపూర్ణ ఆహారము అందటం లేదని, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో భారత ప్రభుత్వము, అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశ పెట్టింది. కాని కొంత మంది అంగన్వాడి కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న టీచర్లు సక్రమంగా విధులకు హాజరు కాకుండా , సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. సంబధిత అధికారులు వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా వాళ్ళకే వత్తాసు పలుకుతున్నారు. ఇదే విధముగా వాంకిడి మండలంలోని చిన్న బెండర అంగన్వాడి టీచర్ ఇలానే వ్యవరించడం తో అంగన్వాడి టీచర్ సంధ్య రాణి పనితీరు సరిగా లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు నెలల నుంచి చిన్నపిల్లలకు, బాలింతలకు మరియు గర్భిణీలకు గుడ్లు మరియు పౌష్టికాహారం అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె ఒక్కరోజు కూడా అంగన్వాడి కేంద్రానికి రావడంలేదని మండి పడుతున్నారు. సంబంధిత అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అధికారులపై ఆరోపణలు చేస్తున్నారు. అంగన్వాడి టీచర్ ఉన్నంత వరకు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపమని గ్రామస్తులు చెబుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు అంగన్వాడి టీచర్ పై చర్యలు తీసుకొని , గ్రామానికి వేరే అంగన్వాడి టీచర్ ను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సీఎం జిల్లా పర్యటన సందర్భంగా, భారతీయ కిసాన్ సంఘ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుని పోలిసుల నిర్బంధం

కామారెడ్డి, సెప్టెంబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లో ఉన్న ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని , అనునిత్యం రైతు సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కారానికి ప్రయత్నించే భారతీయ కిసాన్ సంఘ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీ పైడి విట్టల్ రెడ్డి ని నిన్న (బుధవారం) అర్ధరాత్రి తాడ్వాయి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. ఈ చర్య రైతులను అత్యంత అవమానపరచడమేనని, రైతుల సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్న చట్ట వ్యతిరేక మైన పద్ధతిలో కాకుండా, భారతీయ కిసాన్ సంఘ్ సిద్ధాంతం ప్రకారం శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో సంబంధిత అధికారులతో చర్చిస్తూ, మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేసే ఒకఅతి సాధారణ రైతు బిడ్డను పోలీసులు పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం అత్యంత దురదృష్టకరం, అవమానకరం. ఈ చర్యను సమస్త కామారెడ్డి జిల్లా రైతాంగం వ్యతిరేకిస్తుంది.




# గణపతి నవరాత్రులు సందర్భంగా 50 డివిజన్ అధ్యక్షులు





తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 4:

సయ్యద్ అఫ్సర్ పాషా వినాయకునికి పూజలు అన్నదానం కార్యక్రమాలు సంతోషకరంగా ఉంది ప్రజలందరూ నిమజ్జనం పలు జాగ్రత్తలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు మహమ్మద్ బషీర్ సీనియర్ నాయకులు

# సింగపూర్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4

సింగపూర్ లో నివసిస్తున్న చిట్ల విక్రమ్ వారి సతీమణి ఉష, వినాయక నవరాత్రుల సందర్భంగా వారం రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవాల ముగింపు సందర్భంగా, సింగపూర్‌లోని మన తెలంగాణ మిత్రులతో కలిసి ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమంలో చిట్ల విక్రం, చిట్ల విజయ్, చెట్ పల్లి మహేష్, చల్ల కృష్ణ,విజయ్, మహేష్, స్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.మన హిందూ సంప్రదాయాలకు గౌరవం చాటి చెబుతూ, భక్తిపూర్వకంగా సముద్ర తీరం వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళహారతులు, భజనలు, నినాదాలతో ఉత్సాహంగా గణపతి బప్పా మోరియా అంటూ వినాయకుడిని నిమజ్జనం చేశారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న. రేగోడు ఎస్ఐ పోచయ్య

( తెలంగాణ పత్రిక రేగోడు సెప్టెంబర్4)



అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని రేగోడు ఎస్సై పోచయ్య అన్నారు, రేగోడు లోని బసవ గణేష్ మండపం ఏర్పాటుచేసిన మట్టి గణపతి వద్ద నవరాత్రి ఉత్సవాల లలో భాగంగా బసవ గణేష్ మండపం నిర్వాకులు బిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్ ఏర్పాటుచేసిన పూజ కార్యక్రమం తోపాటు అన్నదాన కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేగోడు ఎస్సై పోచయ్య హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని ఎస్సై పోచయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, నాయకులు రాధా కిషన్ గుప్తా, మన్నే విజయ భాస్కర్, శ్యామ్ రావు కులకర్ణి, హనుమంతు, మోయిజ్ పటేల్, కుమ్మరి నారాయణ, కండక్టర్ శేఖర్, విలేకరులు చంద్రమోహన్, సంతోష్ కుమార్, వినయ్ కుమార్, పూర్ణచందర్, మతిన్, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.ం

# గణేష్ పూజలో పాల్గొన్న జిల్లా SP

సంగారెడ్డి జిల్లాజహీరాబాద్ నియోజకవర్గం, తెలంగాణ పత్రిక 04:



ఆర్యనగర్ శివాజీ సేన గణేష్ ఉత్సవ కమిటీ పూజ కార్యక్రమూలో జిల్లా ఎస్పీ పారితోషకం పంకజ్ ముఖ్య అతిధిగా రావడం జరిగింది. అలాగే జహీరాబాద్ డీఎస్పీ,సీఐ – ఎస్ ఐ పాల్గోనాడం జరిగింది. ముఖ్య నాయకులు వంశీకృష్ణ గోడ్కేవిశాల్, బండి మహేష్, చంద్రశేఖర్,రాజ్ కుమార్,గొల్ల భాస్కర్ శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి,పాండు యాదవ్,అనిల్ రెడ్డి సాయి గణేష్ భక్తులు అందరూ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎల్.ఓ.సి.చెక్కు అందజేసిన... ఎమ్మెల్యే..



పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కళ్ళపెల్లి సంపత్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా వారి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 2,50,000/– లక్షల రూపాయల విలువ గల ఎల్.ఓ.సి చెక్కును గురువారం రోజున శివపల్లిలోని తన నివాసంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మండల కేంద్రంలో గంజాయి పట్టివేత

వాంకిడి, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై దుర్గం మహేందర్ వివరాల ప్రకారం చిన్న వాంకిడి గ్రామానికి చెందిన వాడై చంద్రశేఖర్ గంజాయి విక్రయిస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తనిఖీ చేయగా, అతని వద్ద 140 గ్రాముల గంజాయి లభ్యమైంది. గంజాయి స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో గంజాయి అమ్మిన, పేకాట ఆడిన ఎటువంటి అ సాంఘిక కార్యకలాపాలు చేసిన, జన జీవనానికి హాని కలిగించే పని చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించె ప్రసక్తే లేదని ఎస్సై మహేందర్ హెచ్చరించారు.

# లక్ష్మీ గణపతి, శ్రీకృష్ణ అవతారాలలో భక్తులకు దర్శనమిస్తున్న గణనాథుడు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక



పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలోని గణేష్ గడ్డ దేవస్థానంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు గణనాథుడు లక్ష్మీ గణపతి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అదే విధంగా రామచంద్రాపురం డివిజన్ అశోక్ నగర్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో వినాయకుని దశావతారాల్లో భాగంగా గణనాథుడు శ్రీకృష్ణ అవతారంలో అలంకరింపబడి భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంలో ఆలయంలో ప్రత్యేక పూజలు జరగగా, భక్తులు గణనాథుని ఆశీర్వాదం పొందేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# గణనాథుని ఆశీస్సులతో అన్నదానం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4:

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంలో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ యువ నాయకులు కొలుకుల జైహింద్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రులు భక్తుల ఐక్యతకు, సమాజ సేవకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి శుభ సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అనేది అతి పుణ్యకార్యం అని ఆయన పేర్కొన్నారు. సోమయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది గణేష్ నవరాత్రులను ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవతో కలిపి నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదానం ద్వారా సమాజంలో సత్సంకల్పాలు పెరుగుతాయని, భక్తులందరూ కలిసికట్టుగా పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు.

# బొల్లారం దామర చెరువులో హైడ్రా బృందం, రెవెన్యూ అధికారుల పరిశీలన

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక:



జిన్నారం మండలం బొల్లారం దామర చెరువులోని సర్వే నెంబర్ 21లో హైడ్రా బృందం, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేపట్టారు. భూసంబంధిత అంశాలపై స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా డీ ఈ అర్చనా, హైడ్రా సీఐ బాలగోపాల్, హైడ్రా ఎంఆర్ఓ హర్దీప్ సింగ్, జిన్నారం ఎంఆర్ఓ దేవదాస్ పాల్గొన్నారు. అధికారులు సర్వే నెంబర్ పరిధిలో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత రికార్డులు, స్థల పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన చోట సూచనలు ఇచ్చి, తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో భూసమస్యలు లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులు స్పష్టం చేశారు.

# ఆదర్శంగా నిలుస్తున్నా నేటి తరం ఉపాధ్యాయుడి "ఉత్తమ "విద్య బోధన







-నిత్యం క్షేత్ర స్థాయి, ప్రాక్టికల్స్ తో వినూత్నమైన
-తన బోధనలతో బడి పిల్లలను అబ్బుర పరుస్తున్నా రాజేష్ సారు
-ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా మోటి వేషనల్ స్పీకర్ గా పిల్లలను బడివైపు ఆకర్షించే విధంగా ఆన్లైన్ ద్వారా ప్రేరణ తరగతులు
-జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తమ ఉపాధ్యాయుని గురించి ప్రత్యేక కథనం....

వాంకిడి, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):-

చిత్త శుద్ధితో పాటు అంకిత భావంతో భావంతో కూడిన ఔత్సాహిక ఉపాధ్యాయుడుగా వద్లూరి రాజేష్ పని చేస్తున్నారు వాంకిడి మండల కేంద్రానికి చెందిన వద్లూరి రాజేష్ పని చేస్తున్నారు. జనకా పూర్ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు రాజేష్ విద్యార్థులకు జీవశాస్త్రం విషయాలు అర్థం కావడానికి సైన్స్ అంటే సంక్లిష్టం కారాదు అనే భావన కలిగి అంతర్గత అవయవాల పట్ల అమూర్త భావనలు కలిగి ఉండరాదు అనే టీ షర్ట్ ల పైన అంతర్గత అవయవాల చిత్రాలను ముద్రించి తరగతి గదిలో బోధించడం లో ఈయన దిట్టా. సైన్స్ విషయాలు పూర్తిగా అవగాహన పొందేందుకు డూయింగ్ బై లెర్నింగ్ జాన్ డూయింగ్ విధానములో బోధించేందుకు విద్యార్థులను క్షేత్రా పర్యటనలకు తీసుకువెళ్లి సహజ వాతావరణంలో ప్రకృతిలో స్వయం అనుభూతి కలిగించేలా చేయడం ఈయనకే సాధ్యం మైంది. ప్రకృతిలోని వివిధ కణజాలాల విధులను ప్రత్యక్షంగా చూపించడం బడి అంటే కేవలం నాలుగు గోడల మధ్య చదువు చెప్పడం కాదు విశాల ప్రపంచంలో పాఠ్య మరియు సహా పాఠ్య కార్యక్రమాలు సైన్స్ డ్రామా సైన్స్ సెమిస్టర్ చెకుముకి లాంటి వాటిలో రాష్ట్ర స్థాయి పోటీలో నిలిపి ఎస్.సి.ఆర్.టి. డైరెక్టర్ జి.రమేష్ గారి నుండి శభాష్ అనిపించుకున్నారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ విద్యాను బోదిస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు గా అనేక పురస్కారాలు ప్రతిష్టాత్మక ఐఐటి గౌహతి, అస్సాం లాంటి వాటిలో సెమినార్ లో పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుడుగా అంటే సమాజంలో ఒక భాగం అని గుర్తించిన ఈయన తన అవయవాలను డొనేట్ చేయడానికి అంగీకార పత్రాన్ని రాసి ఇచ్చి ఇతరులకు రోల్ మోడల్ గా నిలిచారు. ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ గా ఇంపాక్ట్ ఫౌండేషన్ స్థాపించి గంప నాగేశ్వర్ రావు ద్వారా సర్టిఫైడ్ ట్రైనర్ గుర్తింపు పొంది వివిధ ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నారు. తుననసర్థ. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొమురం భీం జిల్లా లోని చాలా రెసిడెన్షియల్ కస్తూరిబా పాఠశాలలో జిల్లా పాలనాధికారి, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్త్రీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులు చెప్పి, కొమురం భీం జిల్లా పాలనాధికారి చే సన్మానం పొందారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభ పురష్కార ధ్రువపత్రాలు ఇప్పించారు. ఉచితంగా ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ నోట్ బుక్స్ ఇప్పించారు.



జూమ్ ఆన్లైన్ తరగతుల ద్వారా ద్వారా యంగ్ మైండ్స్ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు,తల్లిదండ్రుల పట్ల భక్తి గౌరమును పిల్లలకు బోధిస్తున్నారు. సైన్స్ విత్ స్టోరీస్ అనే వాట్సప్ గ్రూప్ తయారు చేసి విద్యార్థులకు అనేక చదువు విషయాలు మార్గనిర్దేశనం చేస్తున్నారు . తన యూట్యూబ్ మోటివేషనల్ ఛానెల్ ద్వారా డబ్బులు ఆశంచ కుండ సమాజ హితమైన సూచనలు మోటివేషన్స్ ద్వారా చెప్తున్నారు. విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన కథలను బోధిస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్తింపు కొమరం భీం జిల్లా స్థాయిలో 2022వ సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయ బహుమతి కి ఎన్నికయ్యారు.అప్పటి జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ చేతుల మీదుగా సన్మానం పొందారు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు మ్యాజిక్ అండ్ ఆర్ట్ విశ్వవిద్యాలయం ఫరీదబాద్ హర్యానా భారతదేశం వారు పాఠశాల స్థాయిలో అసాధారణ పనితీరు గాను నిబద్ధత, స్ఫూర్తిదాయక, ఉన్నత ప్రమాణాలను అనుసరిస్తూ, కర్తవ్య నిర్వహణకు గాను గుర్తింపుగా మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ ద్వారా గౌరవ డాక్టరేట్ రెండు ఆగస్టు 2025న ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. ఇలానే రాజేష్ గారు మరిన్నో బహుమతులు గెలుచుకొని, పిల్లల సర్వతో ముఖ అభివృద్ధికి పాటుపడాలని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని తెలంగాణ పత్రిక నుంచి ఆశిస్తున్నాము.

# కామారెడ్డి లో సీఎం పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టు

కామారెడ్డి ,సెప్టెంబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ముఖ్యమంత్రి పర్యటన కోసం కమ్యూనిస్టు నాయకుల ముందస్తు అరెస్టులు ఏమి ప్రజాస్వామ్యానికి సంకేతం రాష్ట్ర ముఖ్యమంత్రి కి యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి భారీ వర్షాల వలన దెబ్బ తిన్న కామారెడ్డి ప్రాంతాన్ని సందర్శించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వెలుతున్న దాన్ని అందరం స్వాగతించాలి. కానీ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తెల్లవారుజామున 5 గం లకే కమ్యూనిస్టు నాయకుల ఇండ్ల వద్దకు వెళ్ళి పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించటం ఏ ప్రజాస్వామిక పద్ధతో రాష్ట్ర ముఖ్యమంత్రి కామారెడ్డి వేదికగా ప్రకటించాలని,ఈ అక్రమ అరెస్టుల పద్ధతులను నియంత్రించే చర్యలు తీసుకోవాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఈరోజు ఓంకార్ భవన్ హైదరాబాదు నుండి బహిరంగ లేఖ ను రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాయడం జరిగింది. ఇటీవల ముఖ్యమంత్రి కమ్యూనిస్టు లు ప్రజల కోసమే పని చేస్తారని ఇతర పార్టీల జెండాలు ఎజెండాలు వేరైనా కమ్యూనిస్టు ఎర్రజెండా



కార్యకర్తలు మాత్రం ప్రజల కోసమే జీవిస్తారు అని చెప్పటం, దానికి భిన్నంగా ఈరోజు ముఖ్యమంత్రి పర్యటన కారణం చెప్పి యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు, జబ్బర్ నాయక్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి తో పాటు ప్రజా సంఘాల నాయకులనుఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ దశరథ్ బాలరాజ్ వెంకట్ గౌడ్ వినోద్ లను తక్షణమే విడుదల చేయాలని తెలియజేశారు తెల్లవారుజామున 5 గం లకు ఇండ్ల వద్దకు వెళ్ళి అరెస్టు చేసి పోలీసు స్టేషన్కు తరలించటం ఏ ప్రజాస్వామిక విలువలు తెలియుచున్నాయి అని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు జిల్లాల పర్యటనలకు వస్తే ప్రతి పక్ష రాజకీయ నాయకుల ఇచ్చే మెమోరాండం లు తీసుకోవడం సాధ్యం అయితే పరిష్కారం చూపటం, ప్రజా పాలనపై, ప్రజలపై చిత్త శుద్ధి ఉన్న పాలకులు చేయాల్సిన పని అని అలా కాకుండా రాజు నేనే, మంత్రి నేనే, సైనికుడు నేనే, చివరకు ప్రజా నేనే అనే నియంత పాలన ను తలపించే చర్యలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయి అని నిలదీసారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని.భవిష్యత్తులో పర్యటన ల సందర్భంగా ఈ లాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పోలీసులు దిగకుండా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని లేనిచో నియంతలకు గతం లో ఏ చరిత్ర మిగిలిందో నేటి ప్రజాస్వామిక ముసుగులో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నకు కూడా అదే గతి పడుతుంది అని హెచ్చరించారు. ఈ విషయం పై అనేక సార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళిన అవే పద్ధతులు కొనసాగడం ప్రజలకు ప్రజాస్వామిక అభిమానులకు మీరు ఇచ్చే హామీలు గాలి మాటలు గానె మిగులుతాయి అని యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ నుంచి స్పష్టం చేస్తున్నా అన్నారు

# గణేశ్ నిమజ్జనంలో ఉపయోగించిన రెండు డి జె యజమానులపై కేసు నమోదు : భిక్నూర్ యస్.ఐ

భిక్నూర్, సెప్టెంబర్ 04 ( తెలంగాణ పత్రిక )

భిక్నూర్ మండల కేంద్రంలో ప్రజారోగ్యం, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, కోర్టు గైడెన్స్ మేరకు గణేశ్ నిమజ్జనంలో అధిక తీవ్రత గల శబ్దాలను విడుదల చేసే డి జె లను వినియోగించరాదని స్థానిక డీజే ఆపరేటర్స్ ని బైండ్ ఓవర్ చేయడమైనది అన్ని మండపాల నిర్వాహకులతో వరుస సమావేశాలు పెట్టి డి జె నిషేధం గురించి అన్ని గ్రామాలలో పోలీస్ వారు సమావేశాలు పెట్టి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ నిబంధనలను బేఖాతరు చేస్తూ నిన్న 03.09.2025 రోజున భిక్నూర్ మండలం బాగిర్తిపల్లి గ్రామంలో వేములవాడకు చెందినటువంటి ఫుల్ డీజే ని పెట్టుకుని అధిక మోతాదులో శబ్దం పెట్టి మరియు వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించినారు అలాగే భిక్నూర్ మండలం అయ్యవారిపల్లి లో మెదక్ జిల్లా తిప్పనగుల్ల కి చెందిన డిజె ను పెట్టుకొని అధిక మోతాదుల శబ్దం పెట్టి మరియు వాహనాలు మరియు జనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించినారు ఇట్టి విషయమై పలుమార్లు అందిన డయల్ 100 ఫిర్యాదుల మేరకు అట్టి రెండు డి జె లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేసి అట్టి డీజే లను మరియు వాహనాలను సీజ్ చేయడమైనది. కావున మండలంలోని అన్ని గ్రామాల గణేష్ మండప



నిర్వాహకులు దయచేసి డిజె లను నిమజ్జనంలో ప్రజా ఆరోగ్యం దృష్ట్యా వినియోగించరాదు ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని భిక్నూర్ ఎస్ ఐ తెలియజేసారు.

## గణనాథుని మండపం వద్ద అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక

వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్తకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వంగరి అశోక్, మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# శాంతియుత వాతావరణంలో నిమజ్జనపు వేడుకలు జరుపుకోవాలని

-విఘ్నేశ్వరుడి ఘాటును సందర్శించడం జరిగింది..
-నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన..
-ఎమ్మెల్యే సిహెచ్. విజయరమణారావు..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో గురువారం రోజున పెద్ద చెరువు విఘ్నేశ్వరుని ఘాటును స్థానిక నాయకులు అధికారులతో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ,మున్సిపల్ పరిధి తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విఘ్నేశ్వరుడి మంటపాలా నిర్వాహకులు శాంతియుతంగా తమ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించి ఎలాంటి గొడవలకు తావు లేకుండా మధ్యానికి దూరంగా ఉండి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ తీగలను గమనిస్తూ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా క్రమ పద్ధతిన చక్కటి వాతావరణంలో భజనలతో ర్యాలీలు నిర్వహించాలని అలాగే గొడవలకు ఎవరు తావు ఇవ్వవద్దని నిర్దేశించిన సమయంలో విగ్రహాలను మండపాల నుంచి తరలించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి సమీప చెరువుకు తరలివెళ్లి త్వరితగతిన నిమజ్జనం చేపట్టాలని సూచించారు.చెరువు కట్ట వద్ద అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ క్రాంతి తోపాటు వైద్యము మంచినీటి సదుపాయం అందుబాటులో ఉంటాయని అలాగే చెరువు సమీపాన



గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్ ను ఏర్పాటు చేశామని కట్టపై భారీ కేట్లు ఏర్పాటు చేస్తున్నామని చెరువులో సైతం గజ ఈత గాళ్ళు అందుబాటులో ఉంటారని చిన్నపిల్లలు వృద్ధులు నిమజ్జనం చేసే సమయంలో విగ్రహాలతో ఉండకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పడాలని సూచించారు.భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని అలాగే మున్సిపల్ సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని ప్రశాంతంగా వేడుకలు ముగించు కోవాలని తెలిపారు.తదుపరిజి ఎలిగేడు మండల కేంద్రంలో శివపల్లి గ్రామం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో గురువారం రోజున పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య



గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మునిపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సీ.ఐ.సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,మండల అధ్యక్షులు చిలుక సతీష్,సమా రాజేశ్వర్ రెడ్డి,దుగ్యాల సంతోష్ రావు,సాయిరి మహేందర్,గాజుల రాజమల్లు,పడాల అజయ్ గౌడ్,అమీరిశెట్టి రాజలింగం,పన్నాల రాములు, కుమార్ కిషోర్,కల్లేపల్లి జానీ, దున్నపోతుల రాజయ్య,మమ్మద్ రఫీక్,సంతోష్ రావు, శ్రీనివాసరావు,ప్రభాకర్,గాదాసు రవీందర్,మందల సత్యనారాయణ రెడ్డి,మూల సత్యం,వలస నీలయ్య,నోముల శ్రీనివాస్ రెడ్డి,ముత్యాల రవీందర్,ఎస్సై శ్రావణ్ కుమార్,ఏ.ఈ.రాజ్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ రాజు,పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

# అంధకారంలో అడుగులు, వీధి దీపాల నిర్లక్ష్యం,ప్రమాద ఘంటికలు



-అంధకారంలో వీధులు, అధికారులు పట్టించుకోరు
-ఒకవైపు అంధకారంలో వీధులు, మరోవైపు పగలు వెలుగులో దీపాలు
-ప్రమాద అంచులో ఆన్ ఆఫ్ స్విచ్ బాక్సులు, పని చేయని ఆన్ ఆఫ్ ఆటోమేటిక్ స్విచ్ లు
-పట్టణ మున్సిపాలిటీ పనితీరుపై మండిపడుతున్న పట్టణ స్థానిక ప్రజలు

కోదాడ : సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక )

అంధకారంలో భయం భయంగా అడుగులు



వేయవలసిన పరిస్థితి కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగుండా వీధిలో వీధిలైట్లు వెలగక నెలలు గడుస్తున్నా పట్టించుకోని మున్సిపాలిటీ యంత్రాంగం ఆ దారి గుండా షాపింగ్ మాల్, ఫాన్సీ షాప్, ఉద్యోగ మహిళలు, స్టడీ అవర్ కు వెళ్లే విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు ఆ దారి గుండా ఎక్కువగా వెళుతుంటారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు వీధిలోనే లైట్లు లేకపోవడం దురదృష్టకరమని.అటువంటి ప్రధాన వీధిలో వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రివేళ వీధుల్లో తిరుగలేని



పరిస్థితి ఏర్పడింది. కార్లు, సైకిళ్లు ఇతర వాహనాల లైట్ల ద్వారా ముందుకు నడవాల్సిన పరిస్థితి నెలకొందని స్థానిక జన వాసులు వాహనదారులు మున్సిపాలిటీ నిర్లక్ష్యం పనులపై స్థానిక పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇలా ఉండగా మరోవైపు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల విధులలో రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం వెలుగుల్లో వీధి దీపాలు. వీటికి ఆన్ ఆఫ్ ఉండవు. చూసి చూడనట్లు మున్సిపాలిటీ యొక్క పనితీరు, మున్సిపాలిటీ నిర్లక్ష్యపు పనులు మానుకొని ప్రభుత్వ సొమ్ములు వృధా చేయకుండా ఇప్పటికైనా దీనిపై మున్సిపాలిటీ అధికారులు స్పందించి వీధిని వెలుగులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

-స్వగ్రామం సేవాదాస్ నగర్ కళ బ్రిడ్జి నిర్మాణానికి సైతం శ్రీకారం

తెలంగాణ పత్రిక- బోథ్ ఆర్ సి - సెప్టెంబర్ 04 :-

బోథ్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రతీ జీవోలో అనిల్ జాదవ్ రోడ్ల మంజూరు రాబోయే రోజుల్లో బోథ్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా... ఎమ్మెల్యే చొరవతో నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి 13.24 కోట్లు మంజూరు గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు గురువారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గిరిజన శాఖ జీవో నం. 240 ద్వారా నియోజకవర్గంలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు బిటి రోడ్ల నిర్మాణానికి రూ. 13.24 కోట్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా నేరడిగొండ మండలంలోని గొలిగూడ





గ్రామానికి రూ. 1.10 కోట్లు, బర్కపల్లి గ్రామానికి రూ. 57 లక్షలు, సేవాదాస్ నగర్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3.35 కోట్లు, నారాయణ పూర్ గ్రామానికి రూ. 20 లక్షలు అలాగే తాంసి మండలంలోని వడ్డడి నుంచి తాంసి వరకు 87 లక్షలు, తాంసి నుంచి కుమలపూర్ వరకు రూ. 1.20 కోట్లు, పొన్నారి నుంచి కప్పర్ల రూ. 1.50 కోట్లు, జామిడి నుంచి సవర్గావ్ రూ. 1.80 కోట్లు, బండల నాగపూర్ నుంచి వడ్డాడి కి



రూ. 2.65 కోట్లు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.... ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడానికి కష్టపడతానని ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికే ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గతంలో సైతం రోడ్ల చేయించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని ముందు ముందు కూడా నియోజకవర్గానికి రోడ్లు మరియు ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తానని అన్నారు.

## భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతుల ఏవరు ఆందోళన చెందొద్దు, ప్రభుత్వం అండగా ఉంటుంది





-మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి
-బోథ్ నియోజకవర్గంలో దాదాపుగా 4704 రైతుల 7వేల 484 ఎకరాలు, పంట నష్టపోయింది
- ఆడే గజేందర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్ సి - సెప్టెంబర్ 04 :-

బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు మండలంలోని కజ్జర్ల, రుయ్యాడి గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తో కలిసి పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని ప్రస్తుత పరిస్థితులను ఆడే గజేందర్ మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి కి తెలిపారు. దాదాపుగా దాదాపుగా 4704 రైతుల 7వేల 484 ఎకరాలు, పంట నష్టపోయింది తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి మాట్లాడుతూ నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు అని తెలిపారు క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతులను కలిసి వారి పంట పొలాలను పరిశీలించి ధైర్యం చెప్పారు, క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ అధికారులు పక్కగా నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు మరియు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లను కూడా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, త్వరగా మరమ్మతులు చేసే విధంగా చూస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

-ఎస్సై దుర్గం మహేందర్



వాంకిడి, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని ప్రజలు గణపతి పండుగను శాంతియుతంగా అందరు కలిసి మెలిసి ఉండి ఐక్యంగా పండుగను జరుపుకోవాలని వాంకిడి ఎస్సై దుర్గం మహేందర్ తెలిపారు. పండగలో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కమిటీ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుందని రాత్రిపూట విగ్రహాల వద్ద నిర్వాహకులు, వాలంటీర్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, ఆయన పేర్కొన్నారు. మరియు అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని, అల్లర్లు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకుల కమిటీపై ఉందన్నారు . డీజే మరియు పెద్ద పెద్ద సౌండ్ సిస్టంలు లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదని ఒకవేళ డీజే పెట్టిన కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గణపతి విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికపై చర్చించాలని తెలిపారు. గణపతి మండపాల నిర్వాహకులు కూడా సాధ్యమైనంత త్వరగా నిమజ్జనానికి బయలుదేరి, క్షేమంగా ఇల్లు చేరుకోవాలని సూచించారు.

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4:

గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 28 - 11వ డివిజన్ లో బజరంగ్ యూత్ సభ్యులు %డ% టీమ్ మహాభల్ యూత్ సభ్యల వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు మేకల మధుసూదన్ లు హాజరై అన్నప్రసాదన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ సభ్యులు - టీమ్ మహాభల్ యూత్ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శం హనుమాన్ భక్తమండలి



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 04(తెలంగాణ పత్రిక):

పర్యావరణ పరిరక్షణ కోసం లక్షెట్టిపేట పట్టణంలోని హనుమాన్ మందిర్ హనుమాన్ భక్త మండలి అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. వినాయక నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు మధ్యాహ్నం రాత్రి అన్నదానం మరియు అల్పాహార కార్యక్రమంలో స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులతో భోజనాలు వడ్డిస్తూ ప్లాస్టిక్ ప్లేట్లలో తినవద్దంటూ అవగాహన కల్పిస్తుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎం రమేష్ వి శ్రీనివాస్ రాహుల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ దూరంగా ఉండే విధంగా చెప్పన్నామని అంతేకాకుండా అదేవిధంగా పాటిస్తున్నామన్నారు. గురువారం పూజలో కూర్చున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏరియాలో ఎక్కడ లేని విధంగా హనుమాన్ మందిర్ లో స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులు వాడడం అభినందనీయమన్నారు ప్రతి ఒక్కరూ ఇదేవిధంగా ప్లాస్టిక్ ను దూరంగా ఉంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వేద పండితుడు భరద్వాజ శర్మ మాట్లాడుతూ పూజా కార్యక్రమాల్లో సైతం ప్లాస్టిక్ ని దూరంగా ఉంచుతున్నామని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు తాను పూజ చేసే ప్రతి చోట ప్లాస్టిక్ పై అవగాహన కల్పిస్తున్నానని హనుమాన్ భక్తమండలి దానిని పాటించడం తనకు ఆనందంగా ఉందన్నారు.౦

## మేకప్ ఆర్టిస్ట్ స్వాతికి దక్షిణ మహానంది అవార్డు

దేవరుప్పుల, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

మండలం లోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఫౌండర్, మేకప్ ఆర్టిస్ట్ రుద్రోజు స్వాతి కి మహానంది అవార్డు దక్కింది. ది పవర్ ఆఫ్ ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఓలిఫైర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన బ్యూటీషియన్ కాంటెస్ట్ లో ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా మహానంది అవార్డును ఆమె దక్కించుకోగా గురువారం అట అవార్డును ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక



## గణేశ నవరాత్రులు ఐక్యత, స్నేహభావాలకు ప్రతీక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4 :**
కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శంభీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గణేశ మండపాన్ని సందర్శించి గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక నిమర్జనోత్సవాల్లో భాగంగా జరిగిన ఉట్టి, ఊరేగింపులో పాల్గొని భక్తులకు ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, "గణేశ నవరాత్రి వేడుకలు మన సాంప్రదాయాల ప్రతీకగా, సమాజంలో ఐక్యత, స్నేహభావాలను పెంపొందించే వేదికలు" అని అన్నారు. ప్రజలందరికీ వినాయక ఆశీస్సులతో ఆరోగ్యం, ఆనందం, శాంతి, శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**
సత్తుపల్లి పట్టణ పరిధిలోని నేతాజీ రోడ్ లో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, గణేష్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.ద.

## బీజేయంయస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా పలగాని శ్రీనివాసరావు గౌడ్

**సత్తుపల్లి, సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**



భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామానికి చెందిన పలగాని శ్రీనివాసరావు గౌడ్ నియమితులయ్యారు. భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్ ఆయనను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు. ఈ నియామకం పట్ల పలగాని శ్రీనివాసరావు అభిమానులు, ప్రజలు, సంతోషం వ్యక్తం చేశారు. ఈ బాధ్యతలు రావడానికి కారణం అయిన ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు కి , జాతీయ అధ్యక్షులకు ఈ సందర్భంగా పలగాని శ్రీనివాసరావు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ఇన్స్పైరింగ్, ఇగ్నైట్ కార్యక్రమం




**కల్లూరు, సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**
కల్లూరు గురుకుల పాఠశాలలో గురువారం ఇన్స్పైరింగ్, ఇగ్నైట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రకు పటిష్టమైన బందోబస్తు

**-1300 మంది సిబ్బందితో భారీ ఏర్పాట్లు**
**-శోభాయాత్ర రూట్ పొడవునా నిఘా వ్యవస్థ**
**-డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ, 200 సి.సి కెమెరాలతో ఏర్పాట్లు**

**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 4, (తెలంగాణ పత్రిక)**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సం శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు జరిగిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. గణేష్ నిమజ్జనోత్సవ శోభాయాత్ర శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. అన్ని డివిజన్ పరిధిలలో ప్రధాన నిమజ్జన మార్గాల్లో దాదాపు 1300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని




నియమించామని, సి.సి కెమెరాల ద్వారా నిఘా డ్రోన్ కెమెరాలలతో పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాట్లు పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్ శాఖ, ఫారెస్టు శాఖ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ మొదలగు వారితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు.. శోభాయాత్రలో తప్పనిసరి పాటించవలసిన సూచనలు సీపీ తెలియజేశారు.. 1) నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలి 2) అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి 3) లిట్రాఫిక్ నియమాలు అందరూ పాటించాలి 4) ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలి 5) డి.జేలు పూర్తిగా నిషేదం 6) లిఎటువంటి " రూమర్స్" ( పుకార్లు) నమ్మరాదు 7) మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పు వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. అత్యవసర సమయంలో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు కూడా.. 1) 100 డయల్ 2) పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-59700 3) సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించగలరు మండళ్ల వారు ప్రజలందరూ ఈ గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు..

# యుద్ధప్రాతిపదికన సౌకర్యాల పునరుద్ధరణ జరగాలి







**-అధికారులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశం**

**నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 4, (తెలంగాణ పత్రిక)**
నిజామాబాద్ జిల్లాలో ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. ఇందల్వాయి - ధికారులను ఆదేశించారు. తక్షణమే చేపట్టాల్సిన పనుల జాబితాలో కొండూరు రోడ్డు మార్గాన్ని చేర్చి, వెంటనే సౌకర్యాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వంటి వసతులను సాధ్యమైనంత త్వరగా తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ చూపాలన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన తక్షణమే చేపట్టాల్సిన పనులను, శాశ్వత ప్రాతిపదికన జరిపించాల్సిన పనులను వేర్వేరుగా విభజించుకుని ప్రాధాన్యతా క్రమంలో వాటిని చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. అనంతరం పెద్దవాల్గోట్ గ్రామంలో కొనసాగుతున్న రోడ్డు పునరుద్ధరణ పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అధికారులు, సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. స్థానిక రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, వరద నష్టంపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని అన్నారు. విద్యుత్, రవాణా, మంచినీటి సరఫరా వంటి వసతులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ నాయక్, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రావు, ఆర్ అండ్ బీ ఏ.ఈ గంగాధర్ తదితరులు ఉన్నారు..

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని మాట్లాడిన తెల్లం వెంకట్రావు సోయం బాబురావులపై రాజ్య ద్రోహం కేసు నమోదు చేసి వారిపై చర్యలు భూ తీసుకోవాలి

**హుస్నాబాద్ .తెలంగాణ పత్రిక. 04**
ఎనేడు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించిన గిరిజన సంఘాల నాయకులు లంబాడి జాతిని ST జాబితా నుండి తొలగించాలనే కుట్రను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడి జాతిని ST జాబితా నుండి తొలగించాలని ఇటీవల సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం MLA శ్రీ తెల్లం వెంకట్రావు గారితో పిటిషన్ వేయించడంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మోసపూరితమైన కుట్రను లంబాడీజాతి పక్షాన బిజెపి పార్టీ నుండి తిప్పి కొట్టాలని గిరిజన సంఘాల వైపున తమరికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు..... భారత రాజ్యాంగం ST ల రిజర్వేషన్ 342 ప్రకారమే లంబాడి జాతిని %ూ% జాబితాలో కలపడం జరిగింది. తెల్లం వెంకట్రావు గారి ఆరోపణ నిజంకాదని లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని పేర్కొంటున్నాము. లంబాడి, కోయ జాతుల మధ్య విద్వేషాలు సృష్టించి, రాజకీయ పబ్బం గడపడానికి జాతిని అడ్డుపెట్టుకుని లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఈ విధంగా అన్నదమ్ములలా కలిసి మెలిసి ఉన్న లంబాడి కోయ జాతుల మధ్య విబేధాలు సృష్టిస్తున్నారు. CM ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి MLA గా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లో "ఫార్మాసిటీ" కేంద్రం తీసుకురావాలని ప్రయత్నం చేయగా, అక్కడ ఉన్న లంబాడీలు అడ్డుకోగా, ఫార్మాసిటీ కేంద్రం ప్రతిపాదన వెనుకకు తీసుకున్నారు. ఈ విషయాని మనసులో పెట్టుకుని ముఖ్యమంత్రి గారు, ఆదిలాబాద్ మాజీ MP సోయం బాపూరావును BJP నుండి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుని, అప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిఉన్న తెల్లం వెంకట్రావు గారిని కలుపుకొని లంబాడీలను అణగదొక్కాలని కుట్రపన్నినారు. (సుప్రీం కోర్టులో లంబాడీ జాతిని ST జాబితా నుండి తొలగించాలనే కేసుపై ముఖ్యమంత్రి మౌనం వహించడం వెనుక కుట్ర వున్నట్లు తెలుస్తుందని అన్నారూ సుప్రీంకోర్టులో పిట 1976 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం బంజారాలను ఎస్టిగా గుర్తించాలని, ఎస్టీ జాబితాలోకి చేరడం అనేది దశాబ్దాల పోరాటం, చారిత్రక హక్కు, రాజ్యాంగబద్ధ గుర్తింపు ఫలితం, ఈ హక్కును ప్రశ్నించే లేదా తగ్గించే ఏ ప్రయత్నమూ మా గౌరవం, వారసత్వం, సామాజిక న్యాయం మీద దాడి చేసినట్టే, అందువల్ల అన్ని బంజారా సోదర సోదరీమణులు ఐక్యంగా, క్రమశిక్షణతో, శాంతియుతంగా ఉండి చట్టపరమైన పోరాటానికి అండగా నిలబడాలని మా బంజారా కులం పైన జరుగుతున్న దాడిని రాష్ట్రా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని



తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం, మా వర్గం హక్కుల పరిరక్షణలో న్యాయపరంగా పోరాటానికి మేము సిద్ధంగా ఉన్నాము గౌరవనీయ సుప్రీంకోర్టు న్యాయం చేస్తుందని మాకు పూర్తి విశ్వాసం ఉంది బంజారా లు ఆదివాసుల మధ్య చిచ్చుపెట్టి ఆ ప్రభుత్వం రెండు వర్గాలతో హైదరాబాదు నడిబొడ్డులో ఆదివాసి కులాలతో, మరియు లంబాడ కులాలతో బహిరంగ సభలు పెట్టించి మా గిరిజనుల మధ్య గొడవలకు కారణమై ఆదిలాబాద్లో గతంలో ఆస్తి నష్టం, ప్రాణా నష్టం కూడా జరిగినాయి, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మళ్ళీ గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతూ శాంతియుతంగా బ్రతుకుతున్న గిరిజనుల మధ్య గొడవలు సృష్టించే వారి రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు ఇద్దరు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అండతో లంబాడ ప్రజల పైన విషం కక్కుతున్నారు కావున దయానియులైన మీరు ఈ అంశంపై మన బిజెపి పార్టీ వైఖరిని స్పష్టం చేసి గిరిజన కులాలలో చిచ్చు పెడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించి , గిరిజన తెగల ప్రజలు శాంతియుతంగా బ్రతకడానికి తమరు ఈ విషయంపై బహిరంగంగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఈ అంశాన్ని ముగిస్తారని కరీంనగర్ ఉమ్మడి జిల్లా బంజారా నాయకుల తరఫున కోరుకుంటున్నాం విజ్ఞప్తి చేశారు దీనిపై గౌరవనీయులు బండి సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ గతంలోనే బిజెపిలో ఉన్న స్వయం బాబురావు బంజారాల పట్ల వ్యవహరించిన తీరును బిజెపి పార్టీ తీవ్రంగా ఖండించిందని బంజారాలంటే హిందూ సాంప్రదాయాలకు ప్రతీకలుగా ఉన్నవారిని వారిపట్ల భిన్న అభిప్రాయాలు వచ్చే విధంగా మాట్లాడవద్దని చెబితే అది జీర్ణించుకొని స్వయం బాబురావు రేవంత్ రెడ్డికి వత్తాసుగా పలికి కాంగ్రెస్ పార్టీలో చేరినాడని మీరు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని దీనిని ఎవరు కూడా వ్యతిరేకించారని బిజెపి పార్టీ సంపూర్ణంగా బంజారా జాతుల పక్షాన గిరిజన జాతి పక్షాన నిలబడుతుందని అన్నారు దీని వెనుక ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి బువచ్చే విధంగా మీరు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాలని దానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ అంశంపై పార్టీ పరంగా తెలియజేస్తామని అన్నారు ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ... భూక్య తిరుపతి నాయక్ లంబాడ జేఏసీ కన్వీనర్... గుగులోతు తిరుపతి నాయక్ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు..... గుగులోత్ రాజు నాయక్ %ూనూూ% రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు..... గుగులోతు రవి నాయక్ TGVYS అధ్యక్షులు..... గుగులోతు సదానందం నాయక్... గిరిజన మోర్చా అధ్యక్షులు..... గుగులోతు లక్పతి నాయక్ లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు.... మూరావత్ సంతోష్ నాయక్... గిరిజన సంఘం అధ్యక్షులు.... లావుడియా రాజన్ నాయక్ గిరిజన మోర్చా కార్యదర్శి...... ఉద్యోగుల సంఘం నాయకులు లాకావత్ రవి నాయక్..... గుగులోతు రాజ్ కుమార్ గిరిజన సంఘాల కోఆర్డినేటర్..... తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# శివాజీ యూత్ గణేష్ నవరాత్రుల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**-ముఖ్యఅతిథి రియల్ ఎస్టేట్ కొండా రాంబాబుకు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

కోదాడ : సెప్టెంబర్ 04 ( తెలంగాణ పత్రిక )

శివాజీ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ నవరాత్రుల సందర్భంగా కోదాడ పట్టణ ఉత్తమ్ పద్మావతి నగర్ లో గణేష్ మండపం వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో సాంకృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బిల్డర్ కొండా రాంబాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను



అందజేశారు. శివాజీ యూత్ సభ్యులు కొండ రాంబాబు ను శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం గణేష్ మండపం వద్ద సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులను పలువురును అభినందించారు. ఈ కార్యక్రమంలో మండవ ప్రసన్న కుమార్, హనుమాన్ యూత్ సభ్యులు వెన్నా సీతారామ్, కాసాని నాగేశ్వర్



రావు, కట్టె కోల గోవింద్, గుండు అంజి, వేణు, వీరేంద్ర వర్మ, గురవయ్య, సతీష్, మరియు శివాజీ యూత్ సభ్యులు సుధర్శన్ సందీప్ శ్రీరామ్ నికిల్ సుధాకర్ శ్రీధర్ హేమంత్ జశ్వంత్ కిరణ్ తది తరులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించడానికి దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

**-మామిడి పల్లి ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షుడు ఎడ్ల వాసు దేవా రెడ్డి,**

రాజేంద్రనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 04,తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మామిడి పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గ్రామస్తులతో కలిసి ఎడ్ల వాసుదేవరెడ్డి సందర్శించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం పరిశీలించారు,ప్రధాన ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులకు పాఠశాలలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భౌతిక శాస్త్రం, పి టీ, ఉపాధ్యాయుడి కొరవ ఉందని పాఠశాల ఉపాధ్యాయులు తెలుపగా వెంటనే ఈ విషయం వైష్ణవి గ్రూప్ డైరెక్టర్ ఎడ్ల కృష్ణా రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం తెలపడంతో ఎడ్ల కృష్ణా రెడ్డి,వెంటనే స్పందించి తమ గ్రామం లోని పాఠశాల



భౌతిక శాస్త్రం, పి టీ, ఉపాధ్యాయులను నియమించుకుంటే తమ స్వంత ఖర్చులతో ఇద్దరికీ జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు, ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల జీతాలు చెలించే భాద్యతలు తీసుకునందుకు ఉపాధ్యాయులు



గ్రామస్తులు వాసుదేవ రెడ్డి ని సన్మానించి కృత్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో బాలాజీ దేవాలయం చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, ఎండీ నయీం (అడ్వకేట్) , లాల్ సతీష్ గౌడ్, జి గణేష్ గౌడ్, కె రంగనాథ్, ఎల్ కృష్ణ, లాల్ విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ గణేష్ నిమజ్జనంలో విషాదం: తండ్రి-కొడుకుల మృతి

**-దుండిగల్ చెరువులో తండ్రి-కొడుకుల మృతిపై ఎమ్మెల్యే వివేకానంద్ సంతాపం**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 4 :

దుండిగల్ గ్రామం గణేష్ నిమజ్జన కార్యక్రమంలో జరిగిన విషాద ఘటనపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుండిగల్ శ్రీనివాస కాలనీకి చెందిన డొక్కా శ్రీనివాస్, ఆయన కుమారుడు డొక్కా జాన్ వెస్లీ ఆటోతో చెరువులో పడిపోయి మృతిచెందిన సంఘటన గత ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎమ్మెల్యే వివేకానంద్ గురువారం దుండిగల్ గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను



పరామర్శించారు. ఇలాంటి కష్ట సమయంలో వారి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇస్తూ ఆర్థిక సహాయం అందించారు. "గణేష్ నిమజ్జన ఉత్సవంలో ఇలాంటి దుర్ఘటన జరగడం చాలా బాధాకరమని, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను" అని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, పాక్స్ వైస్ చైర్మన్ నలుతురి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, జగన్ నాయక్, వీరాస్వామి, నర్సింగ్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే రాజు, శ్రీకాంత్, విష్ణు యాదవ్ తదితరులు మృతుల కుటుంబంతో కలిసి సంతాపం తెలియజేశారు.

# సంగారెడ్డిలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కొత్త రేషన్ కార్డుల చెక్కుల పంపిణీ

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**

సంగారెడ్డి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లాలో నియోజకవర్గంలోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గంలోని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళ్యాణ లక్ష్మి స్కీములో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి (15) సదాశివపేట (75) కొండాపూర్ (17) కంది (6) మండలాలకు చెందిన మొత్తం 113 మంది లబ్ధిదారులకు ఒక కోటి 13 లక్షల 13వేల 108 రూపాయలను పంపిణీ చేశారు. అలాగే, షాది ముబారక్ టీంలో భాగంగా నియోజకవర్గంలోని సంగారెడ్డి (46) సదాశివపేట (64) కొండాపూర్ (9)



కంది (4) మండలాలకు చెందిన మొత్తం 123 మంది లబ్ధిదారులకు 1కోటి23 లక్షల 14 వేల 277 రూపాయలను మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణీ చేశారు. సంగారెడ్డిలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేది అందరికీ అనుకూలమైన ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడు చులకన చూడద్దని దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామన్నా ఆమెని నిలబెట్టుకోవాలని కోరారు, మంత్రి దామోదర్ ను ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం పంపిణీ జరిగేలా చూడాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విస్తరించాలని కూడా ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజీ ఐఐసీ లు చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జహీరాబాదపార్లమెంట్ సభ్యుడు సురేష్ షెటాకర్, నారాయణఖేడ్ పార్లమెంట్ సభ్యుడు సంజీవరెడ్డి, నాయకులు తదితరులు హాజరయ్యారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు







జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 04, (తెలంగాణ పత్రిక ):

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ పుట్టినరోజు పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఎల్ రమణ క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిగింది. శ్రీ వాల్మీకి ఆవాసంలో పిల్లలకు ఒక్కరోజు భోజన నిర్వహణ ఖర్చులు మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం 7వ వార్డు గౌతమి నగర్ లో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసి, 7వ వార్డు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ , ఉపాధ్యక్షులు వొళ్ళెం మల్లేశం, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, తాజా మాజీ కౌన్సిలర్లు అవారి శివకేశారి బాబు, దేవేందర్ నాయక్ రాథోడ్, ప్యాక్ చైర్మన్ అయిల్నేని సాగర్ రావు, అల్లాల దామోదర్ రావు, వొళ్ళాల గంగాధర్ , దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము, వనమాల నిరంజన్, గడ్డం లక్ష్మీపతి, నవ్వోత్ రవీందర్, బుర్ర శ్రీధర్ గౌడ్, చెని తిరుపతి, గంగిపల్లి వేణుమాధవ్ , కొట్టిన గంగిపల్లి శేఖర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, మైనారిటీ నాయకులు ఆసిఫ్, ఎత మత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక :



రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిజెపి ఎస్టీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బద్రీ నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బి.గోపాల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ సరిపడా యూరియా బస్తాలు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. పంటలకు ఎరువులు వేసే సమయం ఆసన్నమైందని, యూరియా బస్తాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంతోష్, పలు గ్రామాల రైతులు ఉన్నారు.

# డిజె సౌండ్ సిస్టం నిషేధం

తెలంగాణ పత్రిక. బోధన్. సెప్టెంబర్ 4



నిబంధనలు అతిక్రమిస్తే తప్పవు చర్యలు. బోధన్ పట్టణ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ బోధన్ పట్టణంలోని ఈ నెల 4.8. తేదీలలో జరగనున్న గణేష్ నిమజ్జనం దృష్ట పట్టణ పోలీసులు భద్రత ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు మండపనిర్వాకులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు వినాయక నిమజ్జనం దృష్టిలో పెట్టుకుని డీజే సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధించినట్లు బోధన్ టౌన్ సిఐ వెంకటనారాయణ స్పష్టం చేశారు ఉల్లంఘన జరిగితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తప్పక తీసుకోబడతాయని హెచ్చరించారు శబ్ద కాలుష్యం నివారణ శాంతిభద్ర త పరిరక్షణ దృష్ట ఈ నిషేధం అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. గణేష్ నిమర్జనం ప్రజలుభక్తి భవంతో సంప్రదాయ బద్ధంగా మరియు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)



ఉపాధ్యాయ దినోత్సవం పునస్కరించుకొని సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శు క్రవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి సన్మానించారు. అందులో బాగంగా ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్ కౌర్ మాట్లాడుతూ, ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే ఋషి.జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు.శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే..గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి,విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ..ఆచార్య దేవోభవ అన్నారు.సమాజంలో గురువు పాత్ర అద్వితమైనదని ప్రతి ఒక్క విద్యార్ధి తమ ఉపాధ్యాయుల సూచనలు పాటించి జీవితంలో అభివృద్ధి చెందాలని సూచించారు.

## అప్పుల బాధ భరించలేక యువరైతు ఆత్మహత్య

**-సేరిల గ్రామంలో విషాదం**



వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 04(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని సేరిల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది అప్పుల బాధ భరించలేక యువరైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని సెరీలా గ్రామపంచాయతీ లో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన మిర్జాపల్లి బాబు 35 రోజు మాదిరిలాగే ఉదయం తన పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల రైతులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. బాబు ఇల్లు కట్టడంతో అప్పుల పాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా మృతుడికి భార్య షేక్ అమ్మ కొడుకు కూతురు ఉన్నారు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసుకున్నట్లు వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపారు అందరితో కలిసి ఉండే బాబు అప్పుల బాధ భరించలేక చనిపోవడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటగా గ్రామస్తులు కంటతడి పెట్టారు దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నేడు రేషన్ దుకాణాలు బంద్

-రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి

దేవరుప్పుల, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఈ నెల 5న రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల బంద్‌కు పిలుపునిచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డీలర్లు డిమాం డ్ చేశారు. దేవ రుప్పులలో జరిగిన సమావేశంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గింపుడి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు నెలకు రూ.5వేల కనీస గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడిచినా తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు పంపిణీ చేసిన కేంద్ర ప్రభుత్వ బియ్యం కమీషన్ బకాయిలతో పాటు పదేళ్ళుగా పేరుకుపోయిన పాత బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమములో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఇస్లావత్ సుబ్బారావు దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నలబోలు సౌమ్య రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సహకార నగర్ గాయత్రి మానసిక వికలాంగుల దివ్యాంగుల కేంద్రంలో నలబోలు సౌమ్య రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారుగా 50 మంది పిల్లలకు రుచికరమైన భోజనం వడ్డించడమే కాకుండా వారికి సంతోషాన్ని పంచారు. పిల్లల ముఖాల్లో వెలిసిన ఆనందం అక్కడి వాతావరణాన్ని మరింత ఆనందదాయకంగా మార్చింది. పుట్టినరోజును కేవలం కుటుంబ సభ్యులతో కాకుండా, ఇలాంటి సేవా కార్యక్రమం ద్వారా జరుపుకోవడం ఒక మంచి సంప్రదాయంగా మారాలని అక్కడి నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కంటే వేణు, బీరెల్లి జానకి రెడ్డి తదితరులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. పిల్లలకు స్వయంగా ఆహారం వడ్డించి, వారితో కలసి సంతోషంగా గడిపారు. సమాజంలో దివ్యాంగులు, నిరుపేదలు, సహాయం అవసరమున్న వారికి చేయూత ఇవ్వడం ద్వారా మాత్రమే మనిషి జీవితానికి నిజమైన అర్థం వస్తుందని వారు తెలిపారు. నలబోలు సౌమ్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశమైంది. "ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరెందరికి స్ఫూర్తి కలిగించాలి" అని ప్రముఖులు అభినందించారు.

## విఘ్నేశ్వరునికి లక్ష పుష్పార్చన

దేవరుప్పుల, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):



వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని జనగామ పట్టణంలోని 18 వ వార్డులో గల వాసవి కాలనీ ఫేజ్-2 లో విగ్నేశ్వరుడికి లక్ష పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన 35 రకాల పుష్పాలను, ప్రతి ఇంటి నుండి 10 రకాల పుష్పాలు తెప్పించి ప్రత్యేకంగా అలంకరించారు. అట్టి పుష్పాలతో వినాయకుడిని అష్టోత్తర నామాలతో పుష్పాభిషేకం చేశారు. కాలనీలోని మహిళలు అందరూ ఉత్సాహంగా పాల్గొని గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు .ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వప్న రాథోడ్, భాగ్యమ్మ, పుష్పరాణి, షాలిని, నళిని, రజనీ, శిరీష, అండాలు ,కళ్యాణి, కమల, జ్యోతి, లక్ష్మి , గిరిజ, నీరజ, పావని, కాలనీ మహిళలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సుచిత్ర - సుభాష్ నగర్ లింక్ రోడ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4:





కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్ రూ.3 కోట్ల నిధులతో మంజూరైన సుభాష్ నగర్ పైప్‌లైన్ రోడ్ నుండి సుచిత్ర వరకు లింక్ రోడ్ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు HRDCL అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ నివాసులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ రహదారి పూర్తయిన తర్వాత రెండు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ భారం తగ్గి ప్రజల ప్రయాణ సమయం ఆదా అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో రహదారి మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా మెరుగైన కనెక్టివిటీ, సాఫీగా ట్రాఫిక్ ప్రవాహం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో HRDCL అధికారులు ఈఈ మెహబూబ్ మియా, డిఈ అరవింద్, ఎఈ శ్రీలత, బి.ఆర్.ఎస్. నాయకులు సంపత్ మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్, కాలే నాగేష్, బలరాం, బాల మల్లేష్, విజయ హరీష్, కాలే గణేష్, మధు కృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా లక్ష్మీ గంగా ఎంక్లేవ్ నివాసులు రమణా రెడ్డి, భాస్కర్ రెడ్డి, సత్తి రెడ్డి, కౌశిక్, సాయికిరణ్ గౌడ్, అలాగే లోటస్ హోమ్స్, లోటస్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ వాసులు సతీష్ చంద్ర, పురుషోత్తం చారి, సాయిప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ వర్మ, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 గుమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ సదరు ఉద్యోగులకు, ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన పంచాయతీ కార్యదర్శి అక్రమాలకు ఒడిగడుతూ, పంచాయితీ కార్మికులతో అసభ్యంగా ప్రవర్తించడంతో బాధితులు సదరు పంచాయతీ కార్యదర్శి పై బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం! తిరుమలాయపాలెం మండలం బచ్చోడు తండా గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న విద్యాసాగర్ అనే వ్యక్తి 9 నెలలుగా గ్రామంలోని గుగులోతు విజయ, గుగులోతు సరోజా,గుగులోతు నరేష్ ముగ్గురిని తొమ్మిది నెలల క్రితం గ్రామపంచాయతీ కార్మికులుగా పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరి దగ్గర రూ.4000 వేలు లంచం తీసుకోవడమే గాక వారు ఎనిమిది నెలల కష్టపడ్డ జీతం కూడా ఇవ్వలేదని బాధితులు తెలిపారు. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శి కి మూడు నెలలు భోజనం కూడా పెట్టామని కనీసం భోజనం పైసలు కూడా ఇవ్వకపోగా మార్చిలో జరిగిన ఈ జి ఎస్ ఆడిటింగ్ చేయడానికి వచ్చిన అధికారులకు కూడా భోజనం చేస్తే ఆ పైసలు కూడా కార్యదర్శి తీసుకున్నారని వారు తెలిపారు. అంతేకాకుండా నాతో కలిసి అశ్లీల వీడియోలు చూడాలని వేధిస్తూ, మాతో పనిచేసే గుగులోతు నరేష్ ను నువ్వు ట్రాంజెండర్ గా మారితే నీకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని నిత్యం వేధిస్తుండే వాడని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇవన్నీ భరించలేక మా జీతం మాకు ఇవ్వమని కోరగా అప్పటినుండి రేపు, ఎల్లుండి అని కాలం కడుపుకుంటూ వచ్చాడని వారు తెలిపారు. సుమారు పది రోజుల క్రితం పంచాయతీ కార్యాలయానికి వెళ్లి మా జీతం ఇవ్వమని అడగగా అసభ్యమైన పదజాలంతో బూతులు తిడుతూ మీరు ఇక్కడ నుండి బయటకు వెళ్లాలని తిట్టారు. ఆరోజు నుండి ఎప్పుడు చూసినా విధులకు సరిగా రాకుండా తప్పించుకు తిరుగుతున్నారని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పిండిప్రోలు లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగాఅంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

-ప్రారంభించిన గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు...ప్రమీల దంపతులు. రాయల రాజ్ కుమార్ కల్లూరి శరత్ కుమార్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు ప్రమీల దంపతులు ,రాయల రాజ్ కుమార్ , కల్లూరి శరత్ కుమార్ విగ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పాల్గొని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజలో పాల్గొని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని కులమతాలకతీతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సంవత్సరానికి ఒకసారి ప్రతి భాద్రపద శుద్ధ చవితి నాడు వచ్చే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పండుగను ఊరువాడ ఏకమై కులాల కతీతంగా జరుపుకొని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అన్ని కుటుంబాలపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు ధారా నవీన్, పిడతల ప్రవీణ్ ,పప్పుల వరుణ్ తేజ , పిడతల వీరబాబు ,దామల్ల జస్వంత్, పిడతల వంశీ, పిడతల పండు, నాగల ఋషి, మెట్టు సారధిక్, గోపోజీ గోపీచంద్, గ్రామ పెద్దలు గోపోజి పిచ్చయ్య, పప్పుల ప్రసాదు ,పిడతల బంగారి తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ భారీ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్







పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ ఎక్స్‌రోడ్ వద్ద శ్రీ వరసిద్ది వినాయక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని భారీ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసారి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దండు రమేష్ యాదవ్‌కు అభినందనలు తెలిపారు. ప్రతిఏటా ఇదే విధంగా ఉత్సవాలను నిర్వహించి ప్రజలకు ఆనందం కలిగించాలని, గణనాథుడు నియోజకవర్గ ప్రజలకు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, బీరంగూడ దేవస్థాన చైర్మన్ సుధాకర్ యాదవ్, కార్పొరేటర్ పుష్ప నగేష్ ,బీజేపి నాయకులు ఎడ్ల రమేష్, నందవరం నరసింహ గౌడ్, శ్రీనివాస్, మల్లేష్,రాం రెడ్డి,ఈశ్వ రెడ్డి,కృష్ణ,మచెందర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి ,స్థానిక తాజా మాజీ కౌన్సిలర్లు ,నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మహోన్నతమైన సేవ.. ఉపాధ్యాయ వృత్తి - మాజీ ఎంపీ నామ

-గురువులే భవిష్యత్ మార్గనిర్దేశకులు - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



భారతదేశ మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ ఐదు న దేశవ్యాప్తంగా గురుపూజోత్సవం తో పాటుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న తరుణాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత సమాజంలో అత్యున్నత స్థానం గురువులదని, మనకు మార్గనిర్దేశం చేసే వారు గురువులేనన్నారు. ఒక మంచి గురువు తరం భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి కలిగి ఉంటారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు తన ఆలోచనలతో, తత్వబోధనలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన పాఠాలు, తత్వాలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు గురువుల పట్ల మరింత గౌరవం చూపాలని, పాఠశాలలు, కళాశాలలు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి వేదికలుగా మారాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లెర్నింగ్ పెరిగిన, జీవన విలువలను అందించేది గురువులే అని, గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న గురువులకు మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవ అని మన సమాజ అభివృద్ధి, దేశ ప్రగతికి కోసం విద్యా వెలుగులు పంచుతున్న గురువులకు నామ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రైతులు ఆందోళనకు గురి కావద్దు

**-కురిక్యాల సహకార సంఘం వద్ద యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతులను కలిసిన ఎమ్మెల్యే**

గంగాధర సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండలం కురిక్యాల సహకార సంఘం వద్ద యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతుల వద్దకు ఎమ్మెల్యే స్వయంగా చేరుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కారు దిగి రైతులతో మమేకమై మాట్లాడిన ఆయనకు, యూరియా సరఫరాలో ఆలస్యం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని రైతులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ –"రైతులు కష్టాలు పడకుండా సరిపడా యూరియాను సరఫరా చేస్తాం. నియోజకవర్గంలో ఎక్కడా కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని హామీ ఇచ్చారు. తరువాత సహకార సంఘం నిర్వాహకులతో సమావేశమై, సొసైటీకి వచ్చిన యూరియా స్టాక్, రైతులకు పంపిణీ విధానం గురించి సమీక్షించారు. పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ఒక్కరైనా రైతు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు కూడా ఎమ్మెల్యే స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఏమైనా సమస్యలను ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.





# గురుపూజోత్సవ వేడుక పాల్గొన్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

హబూబాబాద్: గురుపూజోత్సవం సందర్భంగా ఎల్ఐసి సంస్థలో ఒక ప్రత్యేకమైన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ గౌరిశెట్టి పవన్ కుమార్ ని మహబూబాబాద్ బ్రాంచ్ ఆవరణలో శాలువా కప్పి, పూలమాలలు వేసి దేవుని ఫోటో తో గౌరవప్రదంగా సన్మానించారు. గురువుల పట్ల గల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ ఈ వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ %-%"గురువుగారు అంటే గౌరిశెట్టి పవన్ కుమార్ లాంటి వారు కావాలి. మంచి మనసున్న వ్యక్తి, శిష్యులను ఎల్లప్పుడూ ప్రోత్సహించే మార్గదర్శకుడు ఆయనే. నా అభివృద్ధి ప్రస్థానంలో ఆయన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనది. ఆయన ప్రేరణ, మార్గనిర్దేశం వల్లనే నేను ఎంతో తక్కువ సమయంలోనే ఎల్ఐసి రంగంలో ప్రతిష్టాత్మకమైన MDRT స్థాయిని సాధించగలిగాను. నా జీవితంలో గురువు గారి స్థానం ఎల్లప్పుడూ ప్రత్యేకమై ఉంటుంది" అని కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. తదుపరి గౌరిశెట్టి పవన్ కుమార్ గారు మాట్లాడుతూ –"గురువు నిజమైన ఆనందం శిష్యుడు అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే లభిస్తుంది. ప్రతి ఒక్కరు తమ లక్ష్యాలను ఎత్తుగా పెట్టుకోవాలి. ఎల్ఐసి రంగంలో ప్రతి ఏజెంట్ నెంబర్ వన్ పొజిషన్లో ఉండాలని నేను కోరుకుంటున్నాను. శ్రమతో, క్రమశిక్షణతో పని చేస్తే విజయాన్ని సాధించలేని వారు ఎవరూ ఉండరు" అని ఏజెంట్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొని గురుపూజోత్సవ వేడుకను ప్రత్యేకంగా మార్చారు. కార్యక్రమం విజయవంతంగా సాగి అందరికీ స్ఫూర్తినిచ్చింది.



# అంబేద్కర్ యువ స్టార్స్ గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు

**-కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి –**

మునగాల : సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)

మునగాల మండలం కోదండ రామాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ అంబేద్కర్ యువ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసినటువంటి గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి దంపతులు పాల్గొని మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ. గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలు దేశ సమగ్రతకు శాంతి తేవాలని ఇలాంటి పండుగలు మతసామరస్యానికి ప్రతికని రాజకీయాలకు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో సనాతన ధర్మాన్ని పాటించాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ గణనాథుడు దీవెనలతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అన్నారు. ముందుగా విగ్రహ దాతలు సుధారాణి పుల్లారెడ్డి దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు పూల బోకే తో స్వాగతం పలికి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ ను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండెపంగు. బిక్షం,తిరపయ్య, వేణు మహేష్,ఉదయ్, చరణ్, సాత్విక్,వినయ్, వికాస్ . సుశాంత్. జగదీష్ ప్రతాప్,సాయి వికాస్ శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నేడే సర్వేపల్లి జయంతి!

**-కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి, సెప్టెంబర్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అది మైసూర్ నగరం. ఒక ఉపాధ్యాయుని ఇల్లు. ఆరోజు ఆ ఉపాధ్యాయుడు మైసూర్ విశ్వవిద్యాలయం నుండి శ్రీ అశు తోష్ముఖర్జీకోరికపై,కలకత్తా విశ్వవిద్యాలయంలోపనిచేయడానికివెడుతున్నారు. స్వయంగా మైసూర్ మహారాజు పంపి న బండి ఆయన కోసం సిద్ధం గా ఉంది. ఆయన వచ్చి బండీ లో కూర్చోగానే జరిగింది. ఆసం ఘటన కొంత మంది విద్యార్థు లు వచ్చి బండికి కట్టిన గుఱ్ఱా లను తీసి వేశారు. బండి కాడి ని తమ భుజాలపైన వేసుకుని ఆ ఉపాధ్యాయుని మైసూర్ రైల్వే స్టేషన్ వరకూ ఆ గురువు ను ఊరేగింపుగా తీసుకువెళ్ళా రు. బహుశః ఆధునిక ప్రపం చంలో అంతటి గౌరవం పొంది న తొలి ఉపాధ్యాయుడు ఆయనే అయిఉండవచ్చు. ఆ రోజున ఈ సత్కారాన్ని పొంది న ఉపాధ్యాయుడు డా.సర్వేప ల్లి రాధాకృష్ణన్. ఈ సత్కా రాన్ని నిర్వహించిన విద్యార్థి బృందం నాయకుడు ఆతర్వా త రోజుల్లో కర్నాటక రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా, మరియు అఖిలభారతకాంగ్రెస్అధ్యక్షునిగా చేశాడు. ఆయన పేరు ఎస్.నిజలింగప్ప. ఇది 1921 నాటిసంఘటన. ఆంధ్రాయూనివర్సిటీ, బనారస్యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ లకు వైస్ ఛాన్సలర్చేసినఘనతఆయనొక్కరిదే. ఒకసారి కొంతమంది మిత్రులుఆయనతోసంభాషిస్తూ, 'మీలాంటి వారు ఆక్స్ ఫర్డ్,కేంబ్రిడ్జివంటియూనివర్సిటీ లలో విద్యాభ్యాసం ఉంటేమీపేరుమరింతగాపరిమళించేదిఅన్నారట. అంద ుకుసమాధానమిస్తూ, "నేను ఆ యూనివర్సటీలకు విద్యార్థిగా కాదు. ఒక గురువుగా మాత్ర మే వెళతాను" అని అన్నారు. అదేవిధంగా 1937 నుండి'57 దాకా ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ విజిటంగ్ ప్రొఫెసర్ పనిచేశారు. హైస్కూల్ విద్య పూర్తిచేసు కుని కళాశాలలో చేరేటప్పుడు ఫీజుల కోసం తన బంధువు లలో ఒకరిని సహాయం అడు గుదామని బయల్దేరిన రాధా కృష్ణన్ గారికి ఆ బంధువు మద్రాస్ స్టేషన్ లోనే ఎదురై తనదగ్గర సొమ్ము లేదని, పుస్త కాలు మాత్రం తనవి ఇవ్వ గలనని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో చదువు కున్నారా యన. బనారస్ యూని వర్సిటీ లో వైస్ ఛాన్సలర్ గా కాలం లో ప్రతిరోజూ ఒక్కో అంశంపై విద్యార్థులకు ఉపన్యాసాలు చెప్పేవారు. ఆ గోడల దగ్గరకు వెడితే ఆ ఉపన్యాసాలు ఇప్ప టికీప్రతిధ్వనిస్తూనేఉంటాయి. హిందూ ధర్మం లోని విశేషాల ను అత్యంత సూక్ష్మంగా పశ్చి మ దేశాలకు వివరించి చెప్పిన మనకాలపు వివేకానందుడు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ఆంధ్ర విశ్వకళా పరిషత్తునుఅత్యున్నత స్థాయికితీసుకువెళ్ళినమహనీయుడు. ఆయన అక్కడి విద్యార్థి వసతి గృహాలకు "నాగార్జున,సిద్దార్థ,శాతవాహన"వంటి పేర్లు ఆయన పెట్టిన వే ,రష్యాకు భారత రాయబా రిగా వెళ్ళి , అత్యంత మొండి వానిగా పేరొందిన జోసె ఫ్ స్టాలిన్ ను ఆత్మీయంగా పల కరించిన ధైర్యం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ది. నన్నుప్రపంచమంతా ఒక నాయకునిగా మాత్రమే చూసింది. కాని నాలోని మని షిని నాకు చూపించిన మహ నీయుడు రాధాకృష్ణన్!" అని స్టాలిన్ చెప్పారు. స్వతంత్ర భారతావనికి తొలి ఉపరాష్ట్ర పతి గా, రాష్ట్రపతిగా రాధా కృష్ణన్ఆపదవులకేఅలంకారమయ్యారు. అప్పటి గ్రీక్ దేశపు అధ్యక్షునికి స్వాగతంచెబుతూ "మీకన్నా ముందే మీదేశం నుం డి మా దేశానికికొంతమంది వచ్చారు. కాని భారతదేశం తన హృదయకవాటాలుతెరచి ఆహ్వానిస్తున్న గ్రీక్దేశపుఅధ్యక్షు లు మీరు." అని అలగ్జాండర్ గురించి నర్మగర్భంగా చెప్పారు స్వతంత్ర భారతదేశాన్ని తొలి సారిగా సందర్శించిన అప్పటి అమెరికా అధ్యక్షుడు "ఐసెన్ హొవర్" ను భారత పార్లమెం ట్ సభ్యులకు పరిచయం చేస్తూ, రాధాకృష్ణన్ మాట్లా డిన తీరుకు, ఆయన వాడిన ఆంగ్ల పద సంపదకు అచ్చెరు వొంది, ఐసెన్ హొవర్ తాను వ్రాసుకొచ్చినఉపన్యాసాన్ని తడబడుతూ చదివాడట. అటువంటి మహనీయుని జన్మదినాన్నియావద్భారతదేశం ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించుకుంటుంది. ఈ సందర్భంగా డా.సర్వేపల్లి రాధా కృష్ణన్ గారికి సహృద య నివాళి.ఈ దేశ ప్రగతి నిర్మాతలు ,బోధన రంగంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధ్యా య దినోత్సవ శుభాకాంక్షలు.



## తల్లాడ మండల ప్రజలు నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్సై వెంకటకృష్ణ.**

తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4




తల్లాడ పీఎస్ పరిధిలోని ప్రజలకు... సెప్టెంబర్ 13వ తారీఖున జే ఎఫ్ సి ఎం మధిర కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్,ఉందికాబట్టి మీ మీద కానీ మీకు తెలిసిన వాళ్ల మీద కానీ మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజి చేసుకునేందుకు సెప్టెంబర్ 13 వరకు రెండు పార్టీలు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడును యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు చిట్ఫండ్ కేసులు ,భూతగాదాలు కు సంబంధించిన కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు మొదలైనవి,ఈ లోకదాలత్ లో రాజి చేసుకుని కేసును క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని మధిర కోర్టు కు రావాల్సిందిగా కోరుచున్నాం అని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడారు

## ఘనంగా వినాయకుని నిమజ్జనం

**-శోభయాత్రలో ఆకట్టుకున్న యువకుల నృత్యాలు**



ముధోల్, 04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని బోరిగాం, బ్రహ్మన్ గావ్ గ్రామాల్లో గురువారం వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలో ప్రతిష్టించిన వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలను చే సి శోభాయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా అ లంకరించిన ట్రాక్టర్లలో వినాయ క విగ్రహాలను ప్రతిష్టించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా డిజే సౌం డ్ తో సంస్కృతిక పాటలతో యువకులు, చిన్నారులు నృత్యాలు చేశారు. తొమ్మిది రోజులుగా వినాయకునికి ప్రత్యేక పూజలను చేసిన భక్తు లు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. వినాయక సెల విక అంటూ స్వామీ వారికి మొ క్కులను చెల్లించుకున్నారు. శోభ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో బిట్ల పెర్సెస్ పోలీ స్ సిబ్బందికి గట్టి బందోబస్తు ను చేపట్టారు.

## గురువుల దినోత్సవ సందర్భంగా st పీటర్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపుమత్యాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక సెప్టెంబర్4



ప్రిన్సిపాల్ మత్యాస్ రెడ్డి మాట్లాడుతూ అనుభవం ఉన్న గురువులు మాకు దొరకడం గొప్ప అదృష్టం అన్నారు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ విజేత,సీనియర్ కరాటే మాస్టర్ తాటికొండ విశ్వనాథ్ ప్రత్యేకంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్లు పిల్లలు అభినందించారు.

## తహసీల్దారు ను కలిసిన బొంతుపల్లి వాసులు

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక)



ఇటీవల వీణవంక కు బదిలీపై వచ్చిన జోగినిపల్లి అనుపమ రావును మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, పలువురు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా గ్రామంలోని భూసమస్యలు భూభారతీలో వచ్చిన దరఖాస్తులపై త్వరిత గతంగా నిర్ణయాలు తీసుకుంటూ రైతులపట్ల సానుకుల నిర్ణయాలు తీసుకోవాలని తహసీల్దార్ ని కోరారు. ఇందులో మరో మాజీ ఉపసర్పంచ్ బావు రాయమల్లు, ఎండీ సలీం, పొన్నాల లక్ష్మణ్ ,బావు నాగయ్య తదితరులు ఉన్నారు.

## మంచినీళ్ల భావి సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ ఘనంగా గణేష్ నిమజ్జనం శోభాయాత్ర.

కోదాడ : సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక )



కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలోని మంచినీళ్లబావి సెంటర్ వద్ద గల గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ నవరాత్రులను ముగించుకొని ఘనంగా నిమజ్జనం శోభయాత్రకు గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో స్వామి వారిని ఊరేగింపుగా నిమజ్జనానికి వెళ్లడం జరిగింది. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. ప్రతి ఏటా గణేష్ నవరాత్రుల ఉత్సవ సంబరాలను ఘనంగా నిర్వహిస్తుంటామని, గణేష్ నవరాత్రులకు సహకరించిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఇరంకి తిరపయ్య ఈశ్వరి, కమిటీ సభ్యులు పూసపాటి చిన్న వెంకన్న,టేరాల బాస్వామి, గూడెపు గోపి, షేక్ లాల్, కొండా లింగయ్య, గూడెపు వీరబాబు, బాల బోయిన వెంకట రాములు, పూసపాటి నరేష్, రుద్రారపు తేజ తదితరులు భక్తులు మరియు మహిళలు యువకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వినాయకుడికి పూజలు జరిపించిన కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి



కూకట్‌పల్లి సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక)

బాలానగర్ 120 డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ లో శివపార్వతి యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని వినాయకుడిని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి దర్శించుకుని స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులతో కలిసి భక్తులకు యుగంధర్ రెడ్డి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, జనార్ధన్, నరేందర్, స్వాతి, మమత, త్రిలోచన్, ప్రమోద్, వికాస్, కుముద్, పవన్, మురళి, రాఖీ, సింహాద్రి, స్వదీప్ మోహన్ నాయుడు, శ్రీను, సాయి, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## రోడ్డు పై టెంట్, పట్టించుకోని ట్రాఫిక్ రూల్స్, రోడ్డుపై పడకేసిన షోరూం నిర్వాహకం.

కోదాడ : సెప్టెంబర్ 04 ( తెలంగాణ పత్రిక )



రోడ్డు పై వ్యాపారులు ఏకంగా టెంట్లు వేసి అందులో బండ్లు పెట్టి వ్యాపారం చేస్తున్నారు.కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న యమహా షోరూం ఎదురుగా టెంట్ వేసి అందులో బండ్లు పెట్టి వ్యాపారం చేయడంతో ట్రాఫిక్ తో పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. అసలే అదే ఏరియాలో టీ స్టాల్, టిఫిన్ సెంటర్,బ్యాంకు వచ్చే వారితో ద్విచక్ర వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది అవుతుంటే యమహా షోరూమ్ వారు ఏకంగా రోడ్డుపైనే టెంటు వేసి వ్యాపారం చేయడంతో నడిచే పాదాచారు లకు, పార్కింగ్ కు చాలా ఇబ్బంది అవుతుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు.ట్రాఫిక్ పోలీసులు అదే రహదారి గుండా వాహనంలో వెళుతున్నారు గాని, వాహనదారులకు చలాన్లు వేసే దాని మీద ఉన్న శ్రద్ధ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై లేదని ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి వారిపై చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు

ముధోల్,04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



వినాయక నిమజ్జన శోభయాత్రలో మండల కేంద్రానికి చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు, డీజే ఆపరేటర్లు నిబంధనలు ఉల్లంఘించడంతో కేసులను నమోదు చేసిన ట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 02 తేదీ గణేష్ నిమజ్జన శోభా యాత్రలో సాయంత్రం 5 గంటల నుం డి 3న ఉదయం 4 గంటల వరకు ఎలాంటి అనుమతులు లేకుండా మండపాల నిర్వాహకులు శోభయా త్రను నిర్వహించారన్నారు. దీంతో పాటు డీజే ఆపరేటర్లు పరిమితికి మించి సౌండ్ సిస్టం, ఎల్ఈడి లైట్స్ తో ప్రజలకు ఇబ్బంది పెట్టి ప్రజా ఆరో గ్యానికి భంగం కలిగించినందుకు కేసులను నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..





వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 4( తెలంగాణ పత్రిక).

ప్రభుత్వజూనియర్ కళాశాల వీణవంక లో ముందస్తుగా జాతీయఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడమైనది. ఇందులో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నారు ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క జయంతి గురించి విద్యార్థులకు తన యొక్క సేవల గురించి విద్యార్థులకు పలు విషయాల గురించి వివరించారు. ఇది కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కే.రాజిరెడ్డి అధ్యక్షత సమావేశం నిర్వహించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశభవిష్యత్ తరగతి గదిలో నిర్మాణంజరుగుతుందని విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి సమయపాలన పాటించాలని అభివృద్ధి దిశలో పయనించాలని కోరారు. తాను కొవ్వొత్తి లాగా కరిగి విద్యార్థుల జీవితాలలో విజ్ఞానమనే వెలిగు నింపే వారే ఉపాధ్యాయులని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులందరికీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకుడు ఎన్. రామ్ మోహన్,అధ్యాపకులు సిహెచ్ భాస్కర్, కత్తెర శాల, సుమలత, కల్పన, కరుణ, జైపాల్ రెడ్డి తోపాటు విద్యార్థిని, విద్యార్థుల సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేసిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

భారతదేశ అభివృద్ధి పథంలో నిరంతరం కృషి చేస్తూ, ప్రజల సంక్షేమాన్ని ముఖ్యంగా పరిగణనలోకి తీసుకుంటున్న దేశ నాయకుడు భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు. దేశ ఆర్థిక రంగం బలోపేతం కావడమే కాకుండా, ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా పథకాలు అమలు చేస్తున్నారు. ప్రధానంగా జీవిత బీమా మరియు ఆరోగ్య బీమాపై ఇప్పటివరకు అమలు చేస్తున్న జీఎస్టీ పన్నులను పూర్తిగా మినహాయించి జీరో శాతం చేయడం ద్వారా కోట్లాది కుటుంబాలకు ఉపశమనం కలిగించారు. ఈ నిర్ణయం వల్ల బీమా మరింత చేరువై, సాధారణ కుటుంబాలు కూడా భవిష్యత్తుకు భద్రత కల్పించుకునే అవకాశం పొందుతున్నాయి. ఇది ప్రజల సంక్షేమం పట్ల మోడీ దూరదృష్టిని ప్రతిబింబించే చారిత్రక నిర్ణయం. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డిమాట్లాడుతూ – "ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టి వల్లే నేడు ప్రతి పౌరుడు జీవిత బీమా, ఆరోగ్య బీమా



సులభంగా పొందగలుగుతున్నారు. జీఎస్టీని పూర్తిగా రద్దు చేసి జీరో చేయడం వలన సాధారణ ప్రజల మీద భారం తగ్గింది. ఇది మధ్యతరగతి, పేదల భవిష్యత్తు భద్రతకు ఎంతో ఉపయోగపడే నిర్ణయం. ఇలాంటి సంస్కరణలు మాత్రమే దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తాయి. ఇందుకు గాను మోడీ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ నేడు ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని, ఆయన చేసిన సంస్కరణలు భవిష్యత్తు తరాలకు కూడా మేలుచేస్తాయని నమ్మకం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు బీరెల్లి జానకి రెడ్డి బీరెల్లి సుచిత్ రెడ్డి ,నిహార్ రెడ్డి మరికొందరు పాల్గొన్నారు.

# గట్లనర్సింగపూర్ హై స్కూల్ లో 57 సైకిళ్ళ పంపిణి

-మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్

భీమదేవరపల్లి మండల ప్రతినిధి, బుగ్గ సుధీర్ కుమార్,( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4

భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గట్లనర్సింగపూర్ గ్రామంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని "మోడీ గిఫ్ట్"గా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల ఎంఈఓ సునీత రాణి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని భవిష్యత్తులో సంజయ్‌న్న గర్వపడేలా ఉండాలని ఆకాంక్షించారు.

మండల విద్య అధికారి సునీత రాణి మాట్లాడుతూ

మోడీ తీసుకున్న నిర్ణయాలు దేశం లో సాధారణ



ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయి. ఆయన సేవలు ఆదర్శప్రాయమైనవి" అని తెలిపారు. అలాగే, బండి సంజయ్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. కష్టపడి చదివితేనే జీవితంలో సుఖం ఉంటుందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు సేవ చేయాలని సూచించారు. ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మోడీ కిట్ స్కూల్ బ్యాగులు కిట్టు రాబోయే రోజుల్లో ఇస్తా అని చెప్పడం జరిగింది . రాబోయే మూడు సంవత్సరాలు ఇప్పుడున్న 7. 8.9. క్లాసులు పిల్లలకు సైకిల్ ఇస్తా అని మాట



ఇవ్వడం జరిగింది. బావి భవిష్యత్తులో మీరంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలని బండి సంజయ్ కుమార్ ఆశయాన్ని మీరు నెరవేర్చాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్,సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, పొలానేని సుధాకర్, రావు,శక్తి కేంద్రం ఇన్చార్జి మొలుగు సంపత్, దొంగల వేణు,సిద్ధమల్ల రమేష్ బోనగిరి రాంబాబు, మొండెడ్ల ఉదయ్, వైకుంఠం, పాపారావు,టీచర్ రమేష్, అలుగు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు గణేశుని విగ్రహాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు

-కార్యక్రమాలలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 04. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాల మండపాల దగ్గర, మహా అన్నదాన



కార్యక్రమాలలో పాల్గొన్న, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మండల



కాంగ్రెస్ నాయకులు రూపురెడ్డి వెంకట్ రెడ్డి, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్, గోనె శోభన్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

-పరితోష్ పంకజ్ ఐపిఎస్

జహీరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణం లోని పోలీసు స్టేషన్ ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత రికార్డుల మెయింటెనెన్స్ ను పరిశీలించారు అనంతరం పెండింగ్ కేసులు స్టేషన్ రికార్డుల పరిశీలన ప్రతి ధరఖాస్తు ను ఆన్లైన్ లో నమోదు చేయాలి వినాయక శోభా యాత్ర నిమర్జనాలు దృష్ట్యా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలి నిమర్జనాలు జరగనున్న నారింజ బ్రిడ్జ్ వద్ద ఏర్పాట్లను పరిశీలన నేరాల నియంత్రణ నేర చేదనలో ఉపయోగపడే సిసికెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు స్టేషన్ రికార్డును తనిఖీ చేస్తూ లాంగ్ పెండింగ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలని లాంగ్ పెండింగ్ కేసులు ఎన్.బి.డబ్ల్యూ చేదనకు సబ్-డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని డిఎస్పీ కి సూచించడం జరిగింది అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అన్నీ వర్టికల్



విభాగాలలో ప్రావీణ్యం కలిగి ఉండాలని అన్నారు. పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని వారిసమస్యను ఓపికగా విని సత్వర న్యాయానికి కృషి చేయాలని ఎస్.హెచ్.ఓ లకు సూచించడం జరిగింది. గణేష్ నిమర్జనాలను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లను చేసుకోవాలని వినాయక శోభాయాత్ర సందర్భంగా వివిధ మతాలకు చెందిన పవిత్ర స్థలాలు గుడులపై రంగులు పడకుండా ఎత్తైన బారికెట్స్ ఏర్పాటు చేయాలని ఎస్ హెచ్ ఓ కు సూచించడం జరిగింది. అనంతరం వినాయక నిమర్జనాలు జరగనున్న నారింజ బ్రిడ్జ్ ను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు నిమర్జన సమయంలో



ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా క్రేన్ లను గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని డిఎస్పీ కి సూచించడం జరిగింది అనంతరం జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు మందిరంలో ఏర్పాటు చేసిన వినాయక పూజకు ఎస్పీ హాజరై గణనాధునికి పూజలు చేసి జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అల్లర్లు సృష్టించే సంఘవిద్రోహ శక్తులనుండి కాపాడాలని జిల్లా ప్రజలను సుఖ:సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీర్వాదహించాలని గణనాధునికి పూజలు నిర్వహించారు ఈ సందర్శనలో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్ తదితరులు ఉన్నారు

# ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

భీమారం సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక :

భీమారం మండల కేంద్రంలోని తాళ్ల గూడెం లో గల ఎం పి పి ఎస్ స్కూల్లో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఉమా మాట్లాడుతూ.. శుక్రవారం రోజున గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా సెలవు దినం కావడంతో గురువారం రోజున ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి ఒక మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని సాధించే వైపుగా ప్రణాళికలు వేసుకొని కష్టపడి చదవాలని ఆ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషవేణి శ్రీనివాస్ యాదవ్ ఎల్ఐసి, కొమ్ము సురేందర్ యాదవ్, పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**-తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 04(తెలంగాణ పత్రిక)**



వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం జహీరాబాద్ పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి వినాయకుడి పూజలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి ఆ ఘననాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్బంగా ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలంతా సకల విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు అనంతరం వారిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి నర్సింహారెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ నాగిరెడ్డి మాజీ కౌన్సిలర్లు అక్తర్ గోరి రంగా అరుణ్ కుమార్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి నల్లా ప్రతాప్ రెడ్డి నథానెయల్ నర్సింహా యాదవ్ మాజీ జెడ్పీటీసీ నరేష్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్ ఎన్ఎస్యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఎస్టీ సెల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ రాజు నాయక్,ఇమామ్ పటేల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు వివిధ గణేష్ మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను నమ్ముకుంటే ఉన్నత స్థాయిలో ఉంటాం

**- ఎమ్మెల్యే మట్టా దంపతులు,**

**కల్లూరు, సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**





విద్యను నమ్ముకుంటే ఉన్నత స్థాయిలో ఉంటామని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అన్నారు. గురువారం కల్లూరు గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. స్టేజి అలంకరించిన ముఖ్య అతిథులు సబ్ కలెక్టర్ అజయ్ జాదవ్,ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఏఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఎమ్మార్వో పులి సాంబశివుడు,ఎస్సై డి హరిత, ఎంపీడీవో చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు వెళ్తారని, మీలోనే కలెక్టర్లు, డాక్టర్లు, పోలీస్ అధికారులు ఉన్నతమైన స్థానాల్లో ఉండవచ్చునని అది గ్రహించి విద్యనభ్యసించాలని విద్యార్థులను కోరారు. క్రమశిక్షణతో ముందుకెళ్లాలని హాస్టల్లో ఉండే విద్యార్థులకు చదువు తప్ప వేరే ధ్యాస ఉండకూడదని చదువును మాత్రమే ప్రమాణికంగా తీసుకొని బాగా చదువుకొని అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. మీకు ఏమైనా బాధలు ఉంటే మాకు చెప్పండి అని ఎమ్మెల్యే పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయిలో అధ్యాయం చేస్తున్నట్లు తెలిపారు, విద్యార్థులు చదువుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులను సున్నితంగా కోరారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తక్షణం వాటిపై స్పందించి విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# త్వరగా గణేశ్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించండి

**-దేశభక్తి ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు**

**-ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం చేసి స్ఫూర్తిదాయక సందేశమిద్దాం**

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**-మానకొండూరు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4:**



ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. అందుల భాగంగా ఉదయం నుండే గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్దలతో, క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడం ద్వారా సమాజానికి కరీంనగర్ నుండి స్ఫూర్తిదాయకమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాల నేపథ్యంలో కేంద్ర మంత్రి మాజీ మేయర్ సునీల్ రావు, రెవిన్యూ, పోలీసు అధికారులతో కలిసి మానకొండూరు చెరువును నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ దేశవ్యాప్తంగా, ఇతర దేశాల్లోనూ హిందువులంతా శక్తివంతమైన పండుగ భావించే గణేశ్ ఉత్సవాలను ఘనంగా, భక్తియుత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. గతంతో పోలిస్తే ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. చిన్న పిల్లలు కూడా వాళ్ల బస్తీల్లో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చాలా మంది దీక్షలు తీసుకుంటున్నారు. స్వామి వారికి పూజ చేస్తూ పది మందిని పూజల్లో పాల్గొనేలా చేస్తే మంచి జరుగుతుందనే నమ్మకం అందరిలో ఉంది. ఆనాడు బ్రిటీష్ వాళ్లను పారద్రోలేందుకు హిందువులను ఐక్యంగా ఉంచేందుకు బాలగంగాధర్ తిలక్ గణేశ్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కొందరు పండుగల పట్ల సమాజంలో తప్పుడు ఆలోచనలు కలిగించడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి దేశభక్తితో ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు. కరీంనగర్ లో గత పదేళ్లుగా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జోత్సవం జరుపుకుంటున్నాం. ఈసారి కూడా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవంలో పాల్గొనాలి. పోలీసులు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గతంతో పోలిస్తే క్రేన్లు, స్విమ్మర్ల సంఖ్యను పెంచారు. పోయిన సారి జరిగిన ఇబ్బందులను ద్రుష్టిలో ఉంచుకుని మంచినీరు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గణేశ్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంట్ వైర్లు, చెట్లు అడ్డు లేకుండా తొలగిస్తున్నారు. పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టరు. ఎక్కడైనా ఇబ్బంది కలిగితే వెంటనే అధికారుల ద్రుష్టికి తీసుకురావాలే తప్ప దయచేసి తప్పుడు సమాచారం ఎవరూ నమ్మవద్దని కోరుతున్నా. త్వరగా గణేశ్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలి. భక్తిశ్రద్దలతో క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా చేసుకోవాలన్నారు

## బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్ కు సన్మానం




**సెప్టెంబర్4(తెలంగాణ పత్రిక):**

సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రమాదేవి పదోన్నతిపై హైదరాబాద్ కు వెళ్తున్న తరుణంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మోసర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పయ్యావుల నర్సింలు,రవి గౌడ్,మోసార్ల శ్యామ్ రెడ్డి,లింబాద్రి,మారుతీ,ఐకెపి అధికారి లింగం,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడల్లో ప్రతిభను చాటుకున్న జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు.

**కోదాడ: సెప్టెంబర్ 04 ( తెలంగాణ పత్రిక )**



పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థినులు మండల స్థాయిలో జరిగిన కబడ్డీ క్రీడల్లో తమ ప్రతిభను చాటుతూ రెండవ స్థానం సాధించారు.ఈ విజయంతో పాఠశాల గర్వించదగ్గ ఫలితాన్ని అందుకుంది.క్రీడా కార్యక్రమంలో విద్యార్థినులకు శిక్షణనిచ్చి అన్ని విధాలుగా ప్రోత్సహించిన పాఠశాల పిడి నీరజ మేడం ప్రత్యేక కృషి చేశారు. అలాగే పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల క్రీడా ప్రగతి కోసం ఎల్లప్పుడూ అండగా నిలిచే ప్రధానోపాధ్యాయురాలు బి. సుసీలాబాయి అందించిన సహకారం అమూల్యమైనదని తెలియజేస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ అభినందించారు.ఈ విజయంతో విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేస్తూ, మరింత ఉన్నత స్థాయిలలో విజయం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

## ఎన్ ఎస్ పి కాలువ లో పడి మహిళ మృతి

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక 04:**



మండల పరిధిలో ఎన్ ఎస్ పి కాలవలో కాలుజారి మహిళ మృతి చెందింది. మృతురాలు దుగ్గిరాల శిరీష ( 24) తన భర్త రోజు లాగానే కాలల్లో బట్టలు ఉతికే ఎందుకు తీసుకెళ్లాడు సుమారు ఉదయం 9 గంటలకు ఎన్ ఎస్ పి కాలవ వద్ద ద్విచక్ర వాహనంపై దింపాడు తన భార్య ఉదయం 10:00 అయినా రాకపోయేసరికి ఫోన్ చేశాడు ఫోన్ ఎత్తక పోవడంతో ఎన్ ఎస్ పి కాలువ వద్దకు వచ్చి చూడగా తన భార్య కనిపించకపోవడంతో. చుట్టుపక్క గ్రామస్తులకి తెలియపరిచి తాను వెతకగా ఎన్ ఎస్ పి లాకర్ల వద్ద మృతదేహం కనిపించింది ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రఫీ తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**



పెద్దపల్లి మండలం మారేడుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జానకీ దేవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించే దేవుడు వినాయకుడు

**-ఎమ్మెల్యే మాణిక్ రావు**



**జహీరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక)**

జహీరాబాద్ పట్టణం లోని రామ్ నాగర్ హౌసింగ్ బోర్డు వెంకటరమణ కాలనీ విద్యుత్ కాలనీ ఆదర్శ నగర్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపలలో గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే సర్వ విఘ్నాలను తొలగించి సకల శుభాలను కలిగించే దేవుడు భాద్రపద శుద్ధ చవితి నుండి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుని గంగమ్మ ఒడికి చేరే ఆ గణనాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు అన్నారు వారితో పాటుగా మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటీషియన్ లో మహానంది అవార్డు అందుకున్న స్వాతి

**జహీరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక)**




జహీరాబాద్ నియోజకవర్గం లోన ఝరాసంగం, మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన గడ్డం స్వాత్తి కి బుధవారం ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యూటిషియన్ లో మహానంది అవార్డును అందజేశారు. బ్యూటిషియన్ లో యువతి కనబర్చిన ప్రతిభన గుర్తించి ఆ సంస్థ యాజమాన్యం ఈ అవార్డును అందజేయడం జరిగింది రెండు సంవత్సరాలు గా సంగారెడ్డి పట్టణంలోని ఓ బ్యూటీ పార్లర్ లో శిక్షణ తీసుకోవడం జరిగింది ఈ అవార్డును అందుకోవడం పట్ల గ్రామస్తులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమలు



**(తెలంగాణ పత్రిక రేగోడు సెప్టెంబర్ 4)**

మండల కేంద్రమైన రేగోడు లోని గాంధీ చౌకు వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమనీ వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎక్కిల్లి శ్రీకాంత్, సతీష్ గౌడ్, పట్లోళ్ల మహేష్, చారి, కృష్ణ, తూర్పు మానేయ, పు ్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నినాదం



## సేవాలాల్ గణేష్ లడ్డూ వేలం పాట 28 వేలకు

-హలవత్ సీతారాం నాయక్ కైవసం



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4.

కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండా గ్రామంలో సేవాలాల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట వేశారు. ఈ వేలం పాటలో తాండ వాసులు పాల్గొని వేలంపాట నిర్వహించగా ఈ వేలం పాటలో అత్యధిక వేలం 28 రూపాయలకు హలవత్ సీతారాం నాయక్ స్వంతం చేసుకున్నారని సేవాలాల్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ.... హలవత్ సీతారాం నాయక్ సేవాలాల్ విగ్నేశ్వరుడి కృప దీవెనలు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని వారు దీవించారు. 8000 కు పూలదండ జయరాం కైవసం చేసుకోగా, పండ్లు సక్రు నాయక్, కొబ్బరికాయ పూల్ సింగ్ దక్కించుకున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. నాయక్ దేవులా నాయక్ మాజీ సర్పంచ్ తుకారం సితారాం నాయక్ కిషన్ తుకారం బలరాం తారా సింగ్ సురేష్ బిక్యా నాయక్ సేవలాల్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాకులు సేవాలాల్ సేన కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ హెచ్ఎమ్ రామయ్యకు సన్మానం



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 :

గన్నేరువరం మండల కేంద్రములో జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గా పనిచేస్తున్న మండల విద్యాధికారి కె రామయ్య బుధవారం ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు గా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం గన్నేరువరం జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ రైతు మిత్ర సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్లెల జగన్ మోహన్ కె రామయ్య ను శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పుల్లెల రాము జీల కుమార్ యాదవ్ జీల ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భీమారం లోని ఫ్రెండ్స్ యూత్ గణేషుని వద్ద మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



భీమారం సెప్టెంబర్ 04 తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రం లో గల ఫ్రెండ్స్ యూత్ గణేష్ మండలి వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. గురువారం 8వ రోజు సందర్భంగా మహిళ లు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేసిన తరువాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో మహిళా అధికారి

-మొదటిపేజీ తరువాయి రూ.20 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో నూతన సభ్యులను చేర్చుకునేందుకు వీలుగా అనుమతిచ్చేందుకు ఆమె లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. నగదును రికవరీ చేసుకున్న పోలీసులు, ఆమెపై కేసు నమోదు చేశారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆమె నివాసంలో కూడా సోదాలు చేపట్టారు. శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. అయితే వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నా అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పనికోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు జిల్లా మత్స్య శాఖ అధికారి. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ-లో కొత్త సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించడం కోసం ఓ వ్యక్తి దగ్గర లంచం డిమాండ్ చేశారు చరిత రెడ్డి. ఈ క్రమంలో గురువారం బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చరిత రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.

# 100 ఏళ్లలో రాని భారీ వరద వచ్చింది

-ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటాం సీఎం రేవంత్ రెడ్డి
-కోడంగల్ తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి
-ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
-వరద నష్టం పై పూర్తిస్థాయి అంచనాలను అధికారులు తయారు చేయాలి
-వరద వల్ల నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందిస్తాం
-కష్టాల్లో ఉన్న ప్రజలకు నాయకులు దగ్గరగా ఉండాలి
-వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి





కామారెడ్డి, సెప్టెంబర్4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

100 ఏళ్లలో రాని భారీ వరద వచ్చింది ఫలితంగా కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి కామారెడ్డి నియోజకవర్గం నుండి తెగిపోయాయి రోడ్డు ఎక్కడికక్కడ కొట్టుకపోయి రవాణా స్తంభించిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు ఇవన్నీ అయినా దృష్టికి వచ్చాయి తప్పకుండా ప్రభుత్వం ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. గురువారం కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్ హెలిప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు. పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలో దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు బ్రిడ్జి, బుడిగిద గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలను కామారెడ్డి పట్టణం జి ఆర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్డు, ముంపుకు గురైన భవనాలను సీఎం పరిశీలించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11 వేల 500 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వరద సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని సీఎం తెలిపారు. కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్య రాగానే అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు. వరద ముప్పు రాగానే ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క , సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల రెవెన్యూ, పోలీస్ , ఆర్– బీ పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు. కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100 శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి వెంటనే మంజూరు చేయాలని అన్నారు. వరద బాధితుల సహాయార్థం స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులను సమర్థనీయంగా వినియోగించాలని సీఎం సూచించారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు తాను ముందు ఉంటానని అన్నారు. 103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని దృఢంగా ఉందని అన్నారు. వరదల వల్ల తెగిపోయిన రోడ్డు బ్రిడ్జి లను మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అన్నారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. పశు సంపద నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందించాలని, ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ ఎవరు మిస్ కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్%ఆబీ వంతెన తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 100 సంవత్సరాల్లో రానంత భారీ వరద వచ్చిందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని అన్నారు. వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మేటలు తొలగిస్తామని, వరద నష్టం పై అధికారులు అంచనా సమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నిజామాబాద్ ఇంచార్జి మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నేడు కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు . పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూవరదల సమయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని , పోచారం, నిజం సాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ వరదల వల్ల కామారెడ్డి జిల్లా లో తీవ్ర నష్టం జరిగిందని , ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసి ప్రజల ప్రాణాల సంరక్షించుకున్నారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నీ మోడల్ జిల్లా గా మార్చాలి

-సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి



కామారెడ్డి ,సెప్టెంబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవత్వంతో వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. కామారెడ్డి జిల్లాలో వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాలపై తీసుకునే చర్యలు సంక్షోభ నివారణలో ఒక మోడల్ జిల్లాగా నిలవాలని అన్నారు. సహాయక చర్యలకు సంబంధించి అధికారులు పరిష్కారాలతో అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. వారి అంచనాల ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, 15 రోజుల తర్వాత మరోసారి పరిస్థితులను సమీక్షిస్తామని తెలిపారు. వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్ ఐడీఓసీలో ఉన్నతస్థాయి సమావేశంలో పరిస్థితులను సమీక్షించారు. ప్రజలను ఆదుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రభుత్వానికి సంబంధించి అన్ని శాఖల మధ్య సమన్వయం చాలా అవసరమని నొక్కి చెప్పారు. వరదలొచ్చినప్పుడు దాని ప్రభావం, పర్యవసనాలు నీటి పారుదల, వ్యవసాయం, విద్యుత్, రోడ్లు భవనాలు, మున్సిపాలిటీ.. ఇలా ఒకదానిపై ఇంకొకటి ఆధారపడి ఉంటుందని అన్నారు. శాఖల మధ్య సమన్వయం లోపిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పలు అంశాలను ఉదహరించారు. వరదల వల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జరిగిన నష్టంపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో రోజంతా ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని ఇంచార్జ్ మంత్రి ధనసరి సీతక్కకి సూచించారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి జరిగిన నష్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలు రూపొందించి, ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. అధికారుల ప్రతిపాదనలపై తక్షణం నిధులను విడుదల చేసి ప్రజలను ఆదుకుంటామన్నారు.

## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి గణేశ్ మహానిమజ్జనానికి కేంద్రహోంమంత్రి అమిత్ షా రానుండడం తో ఈ యేడు ప్రత్యేకతను సంతరించుకోనుంది. దీనికితోడు పోలీసులు కూడా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగనంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు- పారిశుద్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన వర్గం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నామని సీపీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్టీవీ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# అవయవ దానం చేద్దాం - జీవన ప్రదాతలమవుదాం

**-సదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సదస్సు.**

హుజురాబాద్ సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలోని కార్తికేయ ఐటిఐ కళాశాలలో చైర్మన్ లెంకలపెల్లి శరత్ సమక్షంలో, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి గురూజీ విద్యార్థులకు అవయవ దానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం,ఈ కార్యక్రమంలో లెంకలపల్లి శరత్ మరియు యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ.. మన తనువు మట్టిలో కలిసిన మన అవయవాలతో ఇతరులకు పునర్జన్మను ఇవ్వడమే అవయవ దానం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మరణం తర్వాత శరీరం దేనికి



పనికిరాదని, కాల్చి వేస్తే బూడిద తప్ప ఏమీ రాదని, గుంతలో పూడిస్తే మట్టిపాలవుతుందని, అదే అవయవ దానం చేస్తే జీవితంలో మనం ఒక గొప్ప పని చేశామన్న సంతృప్తి ఈ రకంగా కలుగుతుందని అన్నారు.ఒకరి మరణాంతరం చేసే అవయవదానం మరొకరి ప్రాణాన్ని, ఓ కుటుంబాన్ని నిలబడుతుందని, మరణం తర్వాత కూడా జీవించగలిగేటటువంటి ఓ గొప్ప ప్రయత్నమే అవయవదానం అని కొనియాడారు. ఈ సందర్భంగా, ప్రపంచమే చీకటిగా బ్రతుకుతున్న చూపు లేని వారి కోసం, మా వంతుగా మా కళ్ళను దానం చేస్తామని తెలియజేశారు. తద్వారా ఇతరుల జీవితాలలో వెలుగులు నింపడమే కాకుండా మనం మరణించిన కూడా అవయవ దానం పొందిన వారిలో మాత్రం జీవించే ఉంటామని అన్నారు. అదే విధంగా, అవయవదానం చేయడానికి అందరూ ఐక్యతతో ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, యాంసాని సందీప్, అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ బరిలో విద్యావంతుడు కర్నె రవి

**-ఆయనకంటూ తెలియని అధికారి లేదు.**

**-అన్యాయం జరిగిన చోట సింహస్వప్నం లా వాలిపోతాడు.**

**-మండలంలో ఇరవై శాతం ఓటు బ్యాంకు సాధించిన సమాజిక సేవ కార్యకర్త ప్రముఖ న్యాయవాది కర్నె రవి.**

మణుగూరు సెప్టెంబర్ 4, తెలంగాణ పత్రిక.

అతనొక రగిలే జ్వాల, అన్యాయం జరిగిన చోట, నేనున్నానంటూ అభాగ్యులకు ఆసరాగా నిలిచే నాయకుడు, ఉన్నత చదువులు చదివిన సరస్వతీ పుత్రుడు తనకున్న మేదస్సుతో కూర్చున్న కాడే తన పలుకుబడిని తన విజ్ఞానాన్ని ప్రదర్శించి లక్షల రూపాయలు సంపాదించ వచ్చు కానీ అవేవీ అతనికి వద్దు, ప్రజలే ముద్దు. పైగా న్యాయవాది, అయినా వాటన్నిటిని పక్కనపెట్టి ప్రజల శ్రేయస్సే తన అభిమతమని ప్రతిరోజు ఏదో ఒక గ్రామం వెళ్లి అక్కడి సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత వరకు తనకు తెలిసినా అధికారుల సహాయ సహకారంతో తాత్కాలిక పరిష్కార మార్గాలు చూపుతూ పేద బడుగు బలహీన వర్గాల హృదయాల్లో నిలిచిపోతున్నారు. అతనే మనకు నిత్యం కనిపించే యువ నాయకుడు మణుగూరు లో చిన్నపిల్లాడిని అడిగిన టక్కున చెప్పేస్తారు సామాజిక సేవ కార్యకర్త ప్రముఖ న్యాయవాది కర్నె రవి.

కర్నే రవి అంటే చాలు గుర్తుకొచ్చేది పేదల సంక్షేమం కోసం పోరాడే నాయకడు, పరిష్కార మార్గం కొరకు అధికారులకు చెమటలు పట్టించేవాడు, అధికారులకు సమస్యల కోసం వినతి పత్రాలు అందించడం, తద్వారా పరిష్కారం లభించేంతవరకు



నిష్క్రమించని పోరాట నాయకుడు, కమ్యూనిస్టు భావాల కలవాడు కర్నె రవి. మణుగూరు జడ్పీటిసిగా రెండు మార్లు బరిలో నిలిచి ఉద్దండుల ఎత్తుగడలను తిప్పి కొట్టి 20 శాతం ఓట్లను చేజెక్కించుకున్న ఘనుడు రవి. ఉన్నత చదువులే కాదు,ప్రజా సమస్యలకు పరిష్కరం చూపాలన్న సంఘంలో కనీసం చిన్నాచితక పదవులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. మచ్చలేని నాయకుడు, నిత్యం పేదల కోసం పరితపించే మకుటం లేని మహారాజు కర్నె రవి. ఉన్నత చదువులు చదువుకొని ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో సామాన్య పేద ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తూ, సాధ్యమైనంతవరకు బాధితులకు న్యాయం చేస్తున్నాడు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు చదివి, ఎంఎ రూరల్ డెవలప్మెంట్, ఎల్ ఎల్ ఎం చదివి ప్రస్తుతం న్యాయవాది గా కొనసాగుతున్నారు. పట్టణంలో న్యాయ సలహా సూచనలు, తీసుకొనని వారు లేరంటే ఆతియోశక్తి కాదు. ప్రజలకు న్యాయ సలహా సూచనలు అందిస్తూ ప్రజలను మేల్కొల్పుతున్నాడు. ఈ సందర్భంగా ప్రజలు కర్నె రవికి ప్రోత్సాహాన్ని అందిస్తు పోరాటంలో భాగస్వాములు అవుతున్నారు. మండలంలోని పలు విధులు, పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ మెయిన్ రోడ్డు పరిసర డ్రైనేజీ కాలువలు అపరిశుభ్రతతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మనకు నిత్యం దర్శనమిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా వేసవి కలం వస్తుందంటే చాలు పట్టణ ప్రజలకు తాగునీరు సమస్య విపరీతంగా తలెత్తుతుంది. ఉన్నత చదువులు చదివిన యువకుడు న్యాయం కోసం పోరాడే నాయకుడు, పైగా న్యాయవాది ప్రజా ప్రతినిధిగా ఉంటే అధికారికంగా మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో మణుగూరు మండల ప్రజలు, అభిమానులు కర్నె రవి ని రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అధికార పార్టీకి ప్రతిపక్ష విపక్ష పార్టీలకు జడ్పిటిసి అభ్యర్థుల వేట కొనసాగుతోందని సమాచారం. ఈ నేపథ్యంలో అందరికీ సుపరిచితుడు ఒక ఫోన్ కాల్ చేస్తే అట్టే ఇంటి ముందు వాలిపోయే యువ నాయకుడు న్యాయవాది కర్నె రవి కి అత్యధిక ఓట్లు వేసి మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిమానులు ఓటర్ లకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈసారి ఎన్నికల్లో కర్నె రవి అత్యధిక మెజార్టీతో గెలిచి విజయ డంక మ్రోగిస్తాడని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

**-మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌలపై సిద్ధం చేయాలి**

**-డ్రైనేజ్, నీటి సమస్య పరిష్కరించాలి**

**-ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 04

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా



గ్యాస్ సిలిండర్ మీద తయారుచేయాలని నిర్వాహకులకు సూచించారు. డ్రైనేజీ, నీటి సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు రిజిస్టర్ల పరిశీలించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో నిత్యం అన్ని పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని, అభ్యాసన సామర్థ్యాల ఆధారంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణపతి పూజలో పాల్గొన్న రాజకీయ నాయకులు

వాంకిడి, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని గణేష్ మండపాలలో ఏర్పాటుచేసిన వినాయకునికి మండల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వాంకిడి మాజీ జెడ్పీటిసి అజయ్ కుమార్ మరియు సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటు మండల కేంద్రంలోని ఇంద్ర నగర్,హనుమాన్ ఆలయం మరియు లక్ష్మీ నగర్ మండలాల్లోని పలు మండపాల్లో గణపతి దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ.. వినాయకుని అందరికీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పంటలు మంచిగా పండాలని ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని ఆయన



కోరారు.అనంతరం గణేష్ మండలి ఆధ్వర్యంలో అజయ్ కుమార్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. మరియు మండల కాంగ్రెస్ యువ నాయకుడు దీపక్ ముండే మండలంలోని బెండర , కోమటి గూడ ,ఖమాన గ్రామంలో వినాయకునికి



ప్రత్యేక పూజ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులందరికీ అన్నప్రసాదాన్ని అందించారు.

# అనుమతులు లేకుండా డీజేలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవు

**- యాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి**

యాచారం సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక):-




అనుమతులు లేకుండా డీజేలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవు అని యాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి అన్నారు.యాచారం మండలం మొగుళ్ల వంపు గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటల సమయంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ గణేష్ నిమజ్జనంలో భాగంగా మండపం యొక్క ఆర్గనైజర్స్ అయిన బండ శ్రీనివాస్ రెడ్డి,గౌరారం లింగారెడ్డి,నందీశ్వర్ రెడ్డి,రేసు రాము,పట్టణ చంద్రశేఖర్ రెడ్డి,మూడేళ్ల శ్యాంసుందర్,నాయిని వెంకట్ రెడ్డి లు డిజె సౌండ్ హై వాల్యూమ్ పెట్టి ప్రజలకు ఇబ్బందికరంగా,వారి రాకపోకలకు,పోలీసు విధులకు ఆటంకం కలిగించినందున యాచారం పిఎస్ నందు కేసు నమోదు చేశారు.నిమజ్జనంలో వాడినటువంటి డీజే,ఆటోను సీజ్ చేసి కోర్టులో ప్రొడ్యూస్ చేసినట్లు తెలిపారు.

# మదర్ తెరిసా యూత్ గణేష్ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం



కోదాడ : సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక )

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు కోదాడ పట్టణంలోని మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎడవల్లి బాల్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ లు హాజరై వినాయకుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.భారత దేశ సంస్కృతిలో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. పురాతన సంప్రదాయాలను గౌరవించడం మన బాధ్యతని గుర్తు చేశారు.అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ పండితులు, విష్ణుబొట్లహరిప్రసాద్ శర్మ యూత్ అధ్యక్షులు చలిగంటి ప్రసాద్ బాలేబోయిన శ్రీనివాస్ చలిగంటి మురళి కొలిపాక రాజేష్ బాడిష రమేష్ సత్తార్ తో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.**




జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4

జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను,స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని. రోగి లక్షణాలు రికార్డు చేయాలని ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

**-సిపిఎం జిల్లా నాయకులు గౌరీ డిమాండ్**



**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 04(తెలంగాణ పత్రిక):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు గౌరీ డిమాండ్ చేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించాలని, ఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కాస్మోటిక్స్ శానిటేషన్ వస్తువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య, పోచయ్య, రాజు, సుశీల, నరేందర్, కుమారు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ కేడ్స్ ప్రారంభించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4**

అల్లిపూర్ గ్రామంలో దారి మళ్లించబడే బారి కేడ్స్ ప్రారంభించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి.దాతలని సన్మానించి అభినందించారు. వినాయక నిమజ్జన సమయం గ్రామానికి అత్యంత అవసరం అన్నారు.బారి కేడ్స్ ప్రారంభోత్సవ అనంతరం అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో మంచి నీటి సరఫరా శానిటేషన్ ప్రదానం అధికారులు వాటి పైన దృష్టి పెట్టాలని సూచించారు.గ్రామస్తుల వినతి మేరకు అధికారులకు సూచించి అల్లిపూర్ గ్రామంలో ఆదివారం నిత్యావసర మార్కెట్ కొనసాగేలా గ్రామ పంచాయతీ తీర్మానం చేసి అనుమతి ఇవ్వాలని అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించారు.

## జైపూర్ గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ చేసిన

**- డి పి ఓ డి. వెంకటేశ్వరరావు.**

**- పారిశుద్ధ పనుల పరిశీలన**



**సెప్టెంబర్ 04 తెలంగాణ పత్రిక:**



గురువారం రోజున జిల్లా పంచాయితి అధికారి డి.వెంకటేశ్వర రావు జైపూర్ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్డు ప్రక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని గ్రామము ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంను సందర్శించి ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్ల, మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించి ఎటువంటి తప్పిదములు లేకుండా చూసుకోవాలని సూచించారు. అందరు పంచాయితి కార్యదర్శులు పి ఏ ఐ డేటాను అందరి సంతకాలతో హార్డ్ కాపీలను సమర్పించాలని సూచించారు. ఈ పర్యటనలో డీపీవో వెంట ఎంపిడిఓ జి సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు , కార్యాలయ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి , జైపూర్ జూనియర్ అసిస్టెంట్ టి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## షేఖాపూర్లో హజ్రత్ షేక్ షాబుద్దీన్ షహీద్ తుర్కీయొక్క మూడు రోజుల ఉర్సు ఉత్సవాలు

**జహీరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక)**

జహీరాబాద్ హజ్రత్ షేక్ షాబుద్దీన్ షహీద్ తుర్కీ యొక్క మూడు రోజుల 675వ వార్షిక ఉర్స్ వేడుకలు సెప్టెంబర్ 8 సోమవారం నుండి జహీరాబాద్ లోని షేఖాపూర్ ప్రముఖ సామాజిక కార్యకర్త మరియు సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఖిజర్ యాఫీ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. సెప్టెంబర్ 10, సోమవారం, మంగళ వారం, బుధవారం సెప్టెంబర్ 8 2025, 15 16 17 రభీయులవల్ 1447 హిజ్రీ అనుగుణంగా ఈ సంవత్సరం కూడా, ప్రతి సంవత్సరం మాదిరిగానే, గొప్ప వైభవం మరియు ప్రదర్శనతో జరుపుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఉ రుసు% 0% సందర్భంగా, సీరత్ ఔలియా సమావేశం నిర్వహిస్తున్నామని, దీనిలో హైదరాబాద్ పండితులు, స్థానిక పండితులు, ప్రత్యేక అతిథులు, ముఖ్యంగా మౌలానా సయ్యద్ అఫ్సర్ పాషా ఖాద్రీ, అధ్యక్షుడు అట్లా సున్నత్ జమాత్ సంగారెడ్డి, అఖిల భారత సమాజ సంస్కరణ సంస్థ అధ్యక్షుడు మరియు



సమాజ్ సిద్దర్ వార్తాపత్రిక చీఫ్ ఎడిటర్ మౌలానా అబ్దుల్ హమీద్ రెహమానీ మరియు మౌలానా ముహమ్మద్ యూసుఫ్ సూఫీ ఖాద్రీ ప్రత్యేక ప్రసంగాలు ఇస్తారని ఆయన అన్నారు. సెప్టెంబర్ 9 సోమవారం మరియు సెప్టెంబర్ 8 మంగళ వారం రెండు రోజుల గ్రాండ్ ఖవ్వాలి పోటీలు జరుగుతు న్నాయని ఇందులో మొదటి రోజు ఇషా ప్రార్థనల తర్వాత, మురాద్ అతిష్ కవ్వల్ కర్నా తక్ రాజస్థాన్కు చెందిన దిల్షాద్ అర్షద్తో పోటీ పడతారని రెండవ రోజు అషర్ ప్రార్థనల తర్వాత అనీస్ సబ్రి కవ్వల్ ఉ త్తరప్రదేశ్ ఉత్తరప్రదేశ్కు చెందిన జునైద్ సల్మానీతో పోటీ పడుతుందని ఆయన అన్నారు సెప్టెంబర్ 8 సోమవారం అధికారిక పోలీస్ పటేల్ మరియు మాలి పటేల్ ఇంటి నుండి బయలుదేరి షేకపూర్ లోని వివిధ మార్గాల ద్వారా దర్గా షరీఫ్కు చేరుకుంటాయని, దర్గా మోట్లో జరుగుతుంది ఫతేహ్ పారాయణం చేయడానికి మరియు ఆశీర్వాదం కోసం ప్రార్థించడానికి ఒక సమావేశం ఉంటుంది మరియు దర్గా ప్రాంగణంలోని లంగర్ ఖానా ద్వారా ఉర్స్ యాత్రి కులకు ప్రత్యేక మరియు బహిరంగ భోజనం ఏర్పాటు చెప్పుల మాలి ఆచారం జరుగుతుందని ఆయన చెప్పారు సెప్టెంబర్ 10 మంగళవారం, అర్ధరాత్రి దర్గాలో చందన మాలి ఆచారం నిర్వహించిన తర్వాత వివిధ ప్రైవేట్ చెప్పుల వేడుకలు జరుగుతాయని ఆయన చెప్పారు సెప్టెంబర్ 10 బుధవారం ఫజ్ ప్రార్థనల తర్వాత, దర్గా సందర్శన చేయబడు తుంది. దీనితో, మూడు రోజుల ఉర్స్ వేడుకలు ముగుస్తాయి. నవా జవావాన్ షేఖాపూర్ ముఖ్యంగా ఉర్స్ ఎంటెజామి యామిని మతం లేదా జాతీయతతో సంబంధం లేకుండా ప్రజలు ఉర్స్ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అభ్యర్థించారు

# నిస్వార్థ సేవకులు ఆర్యవైశ్యులు

**-వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువులకు జర్నలిస్టులకు సన్మానం...**

**-గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు.**

**హుజురాబాద్ సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)**





వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె సి గుప్తా జయంతి సందర్భంగా సెప్టెంబర్ మొదటి వారంలో వివిధ సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు ఒక ప్రకటన లో తెలిపారు. వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు కేసి గుప్తా జయంతిని పురస్కరించుకొని వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా బుధవారం గురువులను జర్నలిస్టులను సన్మానించడం జరిగిందని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఆకినపల్లి శ్రీనివాస్ అయిత సుధాకర్ లను ఘనంగా సన్మానించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టు లుగా పని చేస్తున్న వైశ్య కుటుంబానికి చెందిన అయిత రాధాకృష్ణ పెద్ది సంతోష్ కుమార్ కండెం వంశి లను శాలువాతో ఘనంగా సత్కరించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్ జిల్లా బాధ్యులు వ్యాంసాని రమేష్ లు మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసి గుప్త జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే సెప్టెంబర్ మొదటి వారంలో అన్ని రంగాల్లో ఉన్న వారిని సన్మానించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సమాజంలో ఎవరికి సేవ చేయాలన్న ముందు ఉండేది ఆర్యవైశ్యులే అని అలాంటి ఆర్యవైశ్యులు ఏకతాటిపై నిలబడి వాసవి క్లబ్ ద్వారా నిస్వార్థంగా సేవ చేస్తూ ఎంతోమందికి చేయూతను ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాసవి క్లబ్ కోశాధికారి రేణిగుంట రాజు మాజీ అధ్యక్షులు గంప సురేందర్ సభ్యులు అల్లాడి వీరన్న అయితు గంగాధర్ రాధాకృష్ణ సంతోష్ కుమార్ వంశీకృష్ణ తోపాటు పలువురు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో కార్పొరేట్ వైద్యులకు దీటుగా 500 పడకల నూతన భవ నా నిర్మాణానికి శంకుస్థాపన







**-కనిపించే దేవుడు వైద్యుడు: దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.**

**-గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారు.**

**-ఆ పరిస్థితి మార్చేందుకే ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి.**

**-, రూ.186 కోట్లతో నిర్మించిన సంగారెడ్డి మెడికల్ కళాశాల ,హాస్టల్ భవనాల ప్రారంభించిన మంత్రి.**

**-రూ.23.75 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ వార్డ్ ప్రారంభించిన మంత్రి.**

**-రూ.273.4 కోట్లతో 500 పడకల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన.**

**సంగారెడ్డి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**

నిపించే దేవుడే వైద్యుడు అని మన పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయని (వైద్యో నారాయణో హరి) రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ . 23. 75 కోట్లతో 50 బెడ్ల క్రిటికల్ కేర్ బ్లాక్ ను , రూ . 186 కోట్లతో మెడికల్ కాలేజీ , హాస్టల్స్ లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. రూ . 273.4 కోట్ల వ్యయం తో నిర్మించనున్న 500 పడకల సామర్థ్యం గల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . అనంతరం , సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో కళాశాల ఆడిటోరియం లో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు - వైద్య వృత్తికి ఎంతో పవిత్ర మైన వృత్తిగా ప్రజలు భావిస్తారని వైద్యుడిని దేవునితో సమానంగా చూస్తారని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో గతంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల పాలు అయ్యేవారని అలాంటి పరిస్థితిని మార్చేందుకు కోసం ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందజేయడం కోసం ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని మంత్రి అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రభుత్వం అదునాతన వసతులతో కూడిన 50 పడకల క్రిటికల్ కేర్ వార్డును ప్రారంభించింది అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల్లో గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. జిల్లా నుండి ఒక్క రోగి కూడా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు వెళ్లకుండా స్థానికంగానే చికిత్స అందించేలా రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు సంగారెడ్డి వైద్య కళాశాల, ఆసుపత్రులలో అందేలా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సిఎస్ఆర్ నిధులకు మౌలిక వసతుల మెరుగు కోసం ప్రత్యేక చర్య చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని వైద్య విద్యార్థులు మంచి నైపుణ్యం గల వైద్యులుగా రూపొంది ప్రజలకు సేవలు అందించాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగామెడికల్ కాలేజీ విద్యార్థుల ఉద్దేశించి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ... యువ డాక్టర్లు అందరు రాజకీయాలకు రావాలని, రాజకీయాలను ప్రక్షాళన చేయాలని, విద్యావంతులు రాజకీయాలకు వస్తే దేశం మరింత పురోగతి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమము లో హెల్త్ సెక్రటరి డా . క్రిస్టినా , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, %మీణా% లు చింతా ప్రభాకర్ , డా . సంజీవ రెడ్డి , మాణిక్ రావు , , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ప్రకాష్ రావు, వైద్య కళాశాల అధికారులు, వైద్యశాఖాధికారులు , విద్యార్థులు, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కవిత ఆరోపణలపై కేసీఆర్ మౌనం సిగ్గుచేటు - కొల్కూరి నరసింహారెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కూరి నర్సింహారెడ్డి బిఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాట్లాడుతూ, "బిఆర్ఎస్ పార్టీ లో బీసీ, ఎస్సీ వర్గాల నాయకులైన మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఉప ముఖ్యమంత్రి డా. టి. రాజయ్యపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు వారిని నిర్దాక్షిణ్యంగా పార్టీలో నుండి బయటకు పంపిన కేసీఆర్, ఇప్పుడు తన కూతురు కవిత చేసిన ఆరోపణలపై మాత్రం మౌనం వహించడం ద్వంద్వ వైఖరి" అని అన్నారు. కవిత పత్రికా సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ భారీ అవినీతికి పాల్పడ్డారని స్పష్టం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, "ప్రజల ముందే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని సమర్థిస్తున్న బిఆర్ఎస్ నాయకులు సిగ్గుపడాలి. హరీష్ రావు, సంతోష్ లను వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది" అని నర్సింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే నేరెళ్ళలో ఇసుక మాఫియాను అడ్డుకున్న దళిత యువకులపై పోలీసుల ద్వారా థర్డ్ డిగ్రీ వాడి కుటుంబాల్ని నాశనం చేసిన ఘటనపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కవిత చేసిన వ్యాఖ్యల ప్రకారం హరీష్ రావు ఎన్నికల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని బయటపడిన విషయం పట్ల రాష్ట్ర ఎన్నికల కమిషన్ సుమోటోగా విచారణ జరిపి అధిక వ్యయం చేసిన అభ్యర్థులను అర్హత లేనివారిగా ప్రకటించాలని కూడా కోరారు.

"అవినీతి ముద్రతో నిండిపోయిన బిఆర్ఎస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని" నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పాఠశాలల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 5వ, తారీఖున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ ఐదున మీలాద్ ఉల్ నబీ సెలవు ఉన్న సందర్భంగా, అనేక పాఠశాలలో గురువారం రోజే, గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అనేక పాఠశాలలలో విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలతో అలంకరించడంతో పాటు, ఉదయం నుంచి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా తమకు విద్యను బోధిస్తున్న గురువులను పూలదండలతోనూ, శాలువాలతోనూ సన్మానించారు. అదేవిధంగా గురువుల లేనిదే తమ జీవితాలు లేవని, తమ అభివృద్ధికి ఉపాధ్యాయులు కొవ్వతిలా కరిగిపోతూ.. విద్యార్థులు దీపంలా వెలిగే విధంగా కృషి చేస్తారని గుర్తు చేసుకున్నారు. ఈ భూమి మీద ఉన్నటువంటి అత్యంత ఉన్నతమైనటువంటి బంధాలలో గురు, శిష్యుల బంధం ఎంతో ఉన్నతమైనదని, అందుకు గుర్తుగానే గురుబ్రహ్మ, గురువిష్ణు గురుదేవో మహేశ్వర, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అనేటువంటి శ్లోకం వచ్చిందని, ఈ విధంగా గురువులను సన్మానించుకునే అవకాశం రావడం మా అదృష్టం అంటూ విద్యార్థులు తెలియజేశారు. సన్మానాలను అందుకున్నటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులు తమ బోధించే విద్యలను స్వీకరించి, శ్రద్ధగా నేర్చుకొని ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, గురువులకు చదువుకున్న పాఠశాలకు, తమ సొంత గ్రామానికి మంచి పేరు తేవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జింజిరాల రవి కుమార్, షాహిదాలి, లక్ష పతి, ఫరూక్ , ఎ. సుజాత, సత్యనారాయణ, మంగీలాల్, ఎస్. రవిచంద్ర, మండల వెంకటేశ్వర్లు, ఆనంద్, జగ్గయ్య, ఏం. రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన కలెక్టర్

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 04





ఇటీవల భారీ వర్షాలతో దెబ్బతిన్న వంతెన వద్ద యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ గురువారం పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాల మరమ్మత్తు పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, పీఆర్ డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

-తగ్గించిన జిఎస్టి పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుంది..

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ బి.జె.పి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు పెద్దపల్లి పట్టణ,మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల ఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు జీఎస్టీ రేట్ల మీద కీలక నిర్ణయం తీసుకోన్నారు. వినియోగ వస్తువులపై పన్ను రేట్లను తగ్గించడానికి వస్తువుల సేవలు పన్ను సవరణలపై కూడా కీలక నిర్ణయం తీసుకున్నారు. నరేంద్ర మోడీ జిఎస్టీ సంస్కరణలను ప్రకటించి దీపావళికి దేశ ప్రజలకు మంచి బహుమతి ఇస్తున్నట్లుగా అన్ని ఆహార పదార్థాలపై 5% పన్ను విధించే అవకాశం ప్రస్తుత వీటిపై వేర్వేరు రేట్లు విధించబడుతున్నాయి. రిఫ్రిజిరేటర్లు,టీవీలు,ఎయిర్ కండిషనర్లపై కూడా జీఎస్టీ తగ్గించవచ్చు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన నరేంద్ర మోడీ జీఎస్టీ పై తీసుకున్న నిర్ణయం వల్ల ప్రతి పేద మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు,పోల్సాని సంపత్ రావు,పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్,బోలోవేన సురేందర్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి ఉమేష్,బొడ్డుపల్లి కుమార్,ముంజ రాజేంద్రప్రసాద్, బొడ్డుపల్లి అంజి, షిండే శివసాయి,బండారి శ్రీకాంత్, నవీన్,కలవేన అంజి,దేవేందర్, పోతుల సంజీవ్,మధు,ప్రశాంత్, కుక్క అంజి,రమేష్,రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన కలెక్టర్

-ఉద్యోగులు, సిబ్బందికి వడ్డించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-అందరితో కలిసి భోజనం

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 04





గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు నిర్మాతలు గురువులు

-గ్రీన్ వుడ్ ప్రిన్సిపాల్ మహేష్ రెడ్డి

రాయికల్ సెప్టెంబర్ 04 ( తెలంగాణ ప్రతిక):



రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా పనిచేసి స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ గురువు అంటే "మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అని అర్థం. విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి, మన జీవితంలో గురువు ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ మనకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, అజ్ఞానాన్ని తొలగించి, సరైన మార్గంలో నడిపిస్తారు. గురువుల మార్గదర్శకత్వం, విలువల పట్ల అవగాహన, నైపుణ్యాల అభివృద్ధికి సహాయపడుతుంది, వ్యక్తిగత ఎదుగుదలకు దోహదపడుతుంది. వారు ఒక ఆదర్శప్రాయులుగా నిలచి, మనం విజయం సాధించడానికి, స్వీయ-సాక్షాత్కారం పొందడానికి తోడ్పడతారు. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి అనిత యజ్ఞశ్రీ రాజేష్ ఉపాధ్యాయులు టీచర్లు పిల్లలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వై ఎస్ సి ఏ యూత్ సభ్యులకు 5000 రూపాయలు విరాళం అందజేత

-డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళధాత.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 4.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీ గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా యూత్ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం విరాళం అందజేసినారు. ఈ కార్యక్రమంలో కొండూరు సాయి కొండూరు అజయ్ జాల వలిబాషా యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు మీడియా ద్వారా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డికి ధన్యవాదాలు తెలిపినారు.

## టీ స్టాప్ పాయింట్ ను ప్రారంభించిన...ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని చీకురాయి కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టీ స్టాప్ పాయింట్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి తదుపరి షాపు యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నర్మాల గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంప్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మాల గురుకుల సాంఘిక సంక్షేమ హాస్టల్లో గురువారం రోజున హెల్త్ క్యాప్ నిర్వహించారు 446 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగ అందులో 24 జలుబు,3 దగ్గు,4 చర్మ సంబంధ వ్యాధులు, 4 కడుపునొప్పి 2 జ్వరం,1పసిరికలు మొత్తం 48 నిర్ధారణ అవ్వగా వారికి పరీక్షించిన అనంతరం మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్, భారతి శిల్ప హేమలత కల్ప లతా తోపాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4.



పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో దొంతుల విట్టల్ తండ్రి మారుతి నివాసపు ఇల్లు పూర్తిగా కూలిపోయి నేలమట్టమయింది. ఇంటి యజమాని మాట్లాడుతూ.... ప్రస్తుతం అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని ఆయన పాత్రికేయులతో తెలిపారు. ప్రభుత్వం తరపున ఇల్లు కూలిపోయినందుకు నష్టపరిహారం ఇప్పించాలని అధికారులకు కోరారు. ఉన్నతాధికారులు ఇల్లు వివరాలను సేకరించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టుకొనుటకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి ఆయన కోరారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బాధిత కుటుంబానికి పరామర్శ

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక):



మండల కేంద్రానికి చెందిన అంబకంటి సూర్యకిరణ్ నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డేటా ఎంట్రీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం ఆయన మాతృమూర్తి స్వర్గస్తులవడంతో విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఆస్పత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ముఖేష్(ఎండి) గురువారం సూర్యకిరణ్ నివాసానికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వర్కుడు పెల్లి లో మీసాల ఎల్లయ్య పూలమ్మ జ్ఞాపకార్థం గణేష్ మండపం

-అన్నదాన కార్యక్రమం. -అన్నదాత మీసాల మధుబాబు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 4.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మీసాల మధుబాబు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచ్ మీసాల శేఖర్ గ్రామ పెద్దలు రామిరెడ్డి పెద్దిరెడ్డి లింగారెడ్డి దానయ్య శంకర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అక్షర పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం



ముధోల్,04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం ముందస్తుగా ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా పాఠ శాల డైరెక్టర్ సుభాష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమా ల వేసి ఉపాధ్యాయులకు శుభాకాం క్షలు తెలిపారు.దీంతో ఆయన మా ట్లాడుతూ .. గురువు అంటే చీకటి నుంచి వెలుగులోకి మన జీవనాన్ని ప్రకాశింపజేసి విద్యా బుద్ధులు నేర్పే ఏకైక వ్యక్తి గురువే అని అన్నారు. అలాంటి గుణా లు కలిగినటువంటి సర్వగుణ సంపన్నుడు మన సర్వేప ల్లి రాధాకృష్ణనన్ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులు తమకు పాఠాలు నేర్పే గురువు ల గురించి అభిప్రాయాలను వ్యక్తం చేసి ఉపా ధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్, అకాడమీ కి ఇంచార్జ్ మధు, ఉపాధ్యాయులు సంతోష్, మహేందర్, ప్రకాష్, మహేం దర్ , పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలతో కలిసి గణేశుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక)

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన గణేశు డి మండపాలను నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆర్.సతీష్ అరోరా, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ పార్టీ మాజీ అధ్యక్షులు మందలపు సాయిబాబు చౌదరి, పాతూరి గోపి ప్రభృతులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం సందర్శించి వినాయకుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ, తొలి పూజలు అందుకునే వినాయకుడిని భక్తిశ్రద్ధలతో కొలవడం ద్వారా సిరిసంపదలు పొందవచ్చునన్నారు. విఘ్నాలు తొలగించే వినాయకుడిని పూజిస్తే చేస్తున్న పనుల్లో విజయం సిద్ధిస్తుందన్నారు. సాంప్రదాయబద్ధంగా ఏటా నియోజకవర్గం వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సాహాలతో వైభవంగా జరుపుకోవడం శుభ పరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, భక్తులు, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# తెల్లం వెంకట్రావు సోయం బాబురావులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4:

ఎతెల్లం వెంకట్రావు సోయం బాబురావులపై రాజ్య ద్రోహం కేసు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి గిరిజన సంఘాల నాయకులు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బంజారా జేఏసీ జిల్లా కన్వీనర్ భూక్యా తిరుపతి నాయక్ మంత్రి బండి సంజయ్ కుమార్ కి తెలుపుతూ లంబాడి జాతిని ST జాబితా నుండి తొలగించాలనే కుట్రను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడి జాతిని %ూ% జాబితా నుండి తొలగించాలని ఇటీవల సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం MLA తెల్లం వెంకట్రావు తో పిటిషన్ వేయించడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మోసపూరితమైన కుట్రను లంబాడీజాతి పక్షాన బిజెపి పార్టీ నుండి తిప్పి కొట్టాలని గిరిజన సంఘాల వైపున తమరికి విజ్ఞప్తి చేస్తున్నామని వారితో అన్నారు. భారత రాజ్యాంగం ST ల రిజర్వేషన్ 342 ప్రకారమే లంబాడి జాతిని ST జాబితాలో కలపడం జరిగింది. తెల్లం వెంకట్రావు ఆరోపణ నిజంకాదని లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని అన్నారు . లంబాడి, కోయ జాతుల మధ్య విద్వేషాలు సృష్టించి, రాజకీయ పబ్బం గడపడానికి జాతిని అడ్డుపెట్టుకుని లబ్ది పొందాలని చూస్తున్నారు. ఈ విధంగా అన్నదమ్ములలా కలిసి మెలిసి ఉన్న లంబాడి కోయ జాతుల మధ్య విబేధాలు సృష్టిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లో "ఫార్మాసిటీ" కేంద్రం తీసుకురావాలని ప్రయత్నం చేయగా, అక్కడ ఉన్న లంబాడీలు అడ్డుకోగా, ఫార్మాసిటీ కేంద్రం ప్రతిపాదన వెనుకకు తీసుకున్నారు. ఈ విషయాని మనసులో పెట్టుకుని ముఖ్యమంత్రి , ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావును BJP నుండి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుని, అప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిఉన్న



తెల్లం వెంకట్రావు ని కలుపుకొని లంబాడీలను అణగదొక్కాలని కుట్రపన్నినారు. (సుప్రీం కోర్టులో లంబాడీ జాతిని ST జాబితా నుండి తొలగించాలనే కేసుపై ముఖ్యమంత్రి మౌనం వహించడం వెనుక కుట్ర వున్నట్లు తెలుస్తుందని అన్నారూ సుప్రీంకోర్టులో పిట 1976 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం బంజారాలను ఎస్టిగా గుర్తించాలని, ఎస్టీ జాబితాలోకి చేరడం అనేది దశాబ్దాల పోరాటం, చారిత్రక హక్కు, రాజ్యాంగబద్ధ గుర్తింపు ఫలితం, ఈ హక్కును ప్రశ్నించే లేదా తగ్గించే ఏ ప్రయత్నమూ మా గౌరవం, వారసత్వం, సామాజిక న్యాయం మీద దాడి చేసినట్టే, అందువల్ల అన్ని బంజారా సోదర సోదరీమణులు ఐక్యంగా, క్రమశిక్షణతో, శాంతియుతంగా ఉండి చట్టపరమైన పోరాటానికి అండగా నిలబడాలని మా బంజారా కులం పైన జరుగుతున్న దాడిని రాష్ట్రా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం, మా వర్గం హక్కుల పరిరక్షణలో న్యాయపరంగా పోరాటానికి మేము సిద్ధంగా ఉన్నాము సుప్రీంకోర్టు న్యాయం చేస్తుందని మాకు పూర్తి విశ్వాసం ఉంది. బంజారా లు ఆదివాసుల మధ్య చిచ్చుపెట్టి ఆ ప్రభుత్వం రెండు వర్గాలతో హైదరాబాదు నడిబొడ్డులో ఆదివాసి కులాలతో, మరియు లంబాడ కులాలతో బహిరంగ సభలు పెట్టించి మా గిరిజనుల మధ్య గొడవలకు కారణమై ఆదిలాబాద్లో గతంలో ఆస్తి నష్టం, ప్రాణా నష్టం కూడా జరిగినాయి, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్ళీ గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతూ శాంతియుతంగా బ్రతుకుతున్న గిరిజనుల మధ్య గొడవలు సృష్టించే వారి రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు ఇద్దరు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అండతో లంబాడ ప్రజల పైన విషం కక్కుతున్నారు కావున దయానియులైన మీరు ఈ అంశంపై మన బిజెపి పార్టీ వైఖరిని స్పష్టం చేసి గిరిజన కులాలలో చిచ్చు పెడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించి , గిరిజన తెగల ప్రజలు శాంతియుతంగా బ్రతకడానికి తమరు ఈ విషయంపై బహిరంగంగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఈ అంశాన్ని ముగిస్తారని కరీంనగర్ ఉమ్మడి జిల్లా బంజారా నాయకుల తరఫున కోరుకుంటున్నాం విజ్ఞప్తి చేశారు దీనిపై బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలోనే బిజెపిలో ఉన్న బాబురావు బంజారాల పట్ల వ్యవహరించిన తీరును బిజెపి పార్టీ తీవ్రంగా ఖండించిందని బంజారాలంటే హిందూ సాంప్రదాయాలకు ప్రతీకలుగా ఉన్నవారిని వారిపట్ల భిన్న అభిప్రాయాలు వచ్చే విధంగా మాట్లాడవద్దని చెబితే అది జీర్ణించుకొని బాబురావు రేవంత్ రెడ్డికి వత్తాసుగా పలికి కాంగ్రెస్ పార్టీలో చేరినాడని మీరు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని దీనిని ఎవరు కూడా వ్యతిరేకించారని బిజెపి పార్టీ సంపూర్ణంగా బంజారా జాతుల పక్షాన గిరిజన జాతి పక్షాన నిలబడుతుందని అన్నారు దీని వెనుక ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి బువచ్చే విధంగా మీరు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాలని దానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ అంశంపై పార్టీ పరంగా తెలియజేస్తామని అన్నారు ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ... భూక్య తిరుపతి నాయక్ లంబాడ జేఏసీ కన్వీనర్... గుగులోతు తిరుపతి నాయక్ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు..... గుగులోత్ రాజు నాయక్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గుగులోతు రవి నాయక్, గుగులోతు సదానందం, నాయక్,గిరిజన సంఘాల కోఆర్డినేటర్..... తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలోని అంతర్గత శక్తులను వెలికి తీయడానికి దోహదపడేది విద్య అని అటువంటి విద్యను బోధించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ కూడా అభినందనలు



తెలియజేశారు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి, భారత దేశ ఔన్నత్యానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని, ఉపాధ్యాయ వృత్తి మాత్రమే కాకుండా రాజనీతివేత్త, విద్యావేత్త, దౌత్యవేత్త గొప్ప రాజనీతి కోవిదుడని కొనియాడారు. భారతదేశం మొదటి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా,సోవియట్ యూనియన్ కి దౌత్య రాయబారిగా అతడు చేసిన సేవలు అనిర్వచనీయమని ప్రశంసించారు. విద్యార్థులందరూ అతని అడుగుజాడలో నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి.వాణి టీఎస్ కేసి, కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రావణ్ కుమార్,డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్.కె. వి.బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్ ,కృష్ణ ప్రసాద్ ,మహేష్, జగన్నాథం, శైలజ,భార్గవి, దీపిక, రమ్య,రవీందర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం పూర్తి చేయుటకు తగు చర్యలు

-జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్.

ధర్మపురి మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జన ప్రాంతాలైన ధర్మపురి మండల కేంద్రంలో గోదావరి నదిని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల కోసం గణేష్ నిమజ్జనం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, భారీ వినాయకులకు అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని



నియంత్రించడం,ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్ హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, లైటింగ్,మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణం లో నిమజ్జనం జరిగేలా చూడాలని అన్నారు.విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు.చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ,రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ది స్కౌట్స్ - గైడ్స్ ఆర్గనైజేషన్‌లో డి.ఓ.సి పోస్టుల భర్తీ

"తెలంగాణ పత్రిక" మంచిర్యాల జిల్లా ఆర్సి తుడుం జితేందర్, సెప్టెంబర్ 4:

మంచిర్యాల, జిల్లాలోని మండలాల వారీగా ది స్కౌట్/గైడ్స్ ఆర్గనైజేషన్‌లో పనిచేయడానికి డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ ( DOC ) ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా స్కౌట్ ఆర్గనైజింగ్ కమిషనర్ కె.పి. రాజేష్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 12వ తేదీ వరకు, ఐ.బి.లోని రాధాకృష్ణ స్కూల్ పక్కన గల జిల్లా కార్యాలయంలో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్హతలు: ఏదైనా డిగ్రీ



పాస్ అయి ఉండాలి. వయస్సు 18 నుండి 30 ఏళ్ల మధ్య ఉండాలి. స్త్రీ, పురుషులు ఇద్దరూ దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. వేతనం: నెలకు రూ.15,000. జిల్లాలోని నిరుద్యోగ యువత




ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కమిషనర్ సూచించారు. మరిన్ని వివరాలకు క్రింది నెంబర్ 9030751406 ని సంప్రదించండి.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్ కు దోచిపెడతారు?

**-ఒక్కో కటింగ్ మిషన్ షాపు నుండి సభ్యత్వం పేరుతో రూ.10 నుండి రూ.50 లక్షలు వసూలు చేశారు?**
**-వసూలు చేసిన పైసల లెక్కలన్నీ తీస్తా**
**-నాపై నిందలేసినా ఖండించరా?**
**-చైనాతో సంబంధాలు మెరుగుపర్చినా మోదీకి థ్యాంక్స్ చెప్పరా?**
**-భయపడుతూ ఎన్నాళ్లు వ్యాపారం చేస్తారు**
**-స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితిని నేను కల్పిస్తా**
**-గ్రానైట్ వ్యాపారుల ఎదుట కేంద్ర మంత్రి బండి సంజయ్ నర్మగర్భ వ్యాఖ్యలు**
**-ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు**
**-సమాజానికి సేవ చేస్తామని చెప్పిన సంఘం నేతలు**
**-అధికారులకు సహకరించాలని కోరిన బండి సంజయ్**



**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదని అన్నారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ "మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు."అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. "ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పించలేదు కదా. కానీ బయట మాత్రం కొందరు నాకు 700 కోట్ల రూపాయలు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నరు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు."అని వ్యాఖ్యానించారు. చింతకుంట చెరువు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతుండగా మల్లిఖార్జున మధుతో కలిసి కొందరు గ్రానైట్ వ్యాపారులు అక్కడిక వచ్చారు. మళ్లీ వాళ్లను ఉద్దేశించి "గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణాల నుండి సభ్యత్వం పేరుతో ఒక్కో దుకాణం నుండి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా గ్రానైట్ అసోసియేషన్ వసూలు చేసింది. దాదాపు 350 నుండి 500 షాపుల దాకా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉంది. మరి ఆ సొమ్మును ఏం చేశారు? సమాజానికి ఏమైనా సేవ చేశారా? గణేశ్ పండుగ సందర్భంగా గల్లీగల్లీలో గణేష్ మండపాలు పెడతారు. కనీసం తట్టెడు మట్టి పోశారా? కరెంట్ బిల్లులైనా కట్టారా? అధికారులు, పోలీసులు సొంతంగా ఖర్చు పెట్టుకుని తిండి తింటూ రాత్రింబవళ్లు డ్యూటీ చేస్తారు. అట్లాంటి వాళ్లకు భోజన, మంచి నీళ్ల సదుపాయాలైనా కల్పించారా? అవేమీ చేయరు. మరి వసూలు చేసిన కోట్ల రూపాయలను ఏం చేశారు? తీస్తా... ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీస్తా..."అని అన్నారు. దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని అన్నారు.

# బోయిన్ చెరువు వద్ద నిమజ్జన,భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన

**-ఎమ్మెల్యే మాధవరం,కార్పొరేటర్ ముద్దం..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్04 తెలంగాణ పత్రిక :**
బోయిన్ చెరువు సుందరీ కరణకు ప్రణాళికలు సిద్ధం చేశామని, అందులోభాగంగానే ఈ ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం,చెరువు సుందరీకరణ పనులు చేపట్టామని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పై గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్ పల్లి లోని బోయిన్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం కోటి రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఒకప్పుడు ఈ ప్రాంతం వర్షం వస్తే ఎంతో





అస్తవ్యస్తంగా తయారయ్యేదని గుర్రపు టెక్క చెరువు అంతా నిండి చుట్టుపక్కల వారు దోమలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ ఆధ్వర్యంలో బోయిన్ చెరువు సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేశామని, అందులో భాగంగానే ఈ ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం,చెరువు సుందరీకరణ పనులు చేపట్టామని గుర్తు చేశారు.బోయిన్ పల్లి లోని ఇప్పటికే దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించామని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనుల్లో జాప్యం జరుగుతుందని,నిధులు కేటాయించినా కూడా వేగవంతంగా పనులు జరగడం లేదని అసహనం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్,డిఈ నిఖిల్ రెడ్డి,ఏఈ ఆశ,ఓల్డ్ బోయినపల్లి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలి

**-ఎస్సై గొల్లపల్లి అనూష**

**జన్నారం భోజనపు సురేందర్ సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక )**
జన్నారం మండలంలో గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని ఎస్సై గొల్లపల్లి అనూష కోరారు.నిమజ్జనం సమయంలో డీజేలు, శబ్ద పరికరాలు వాడకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ మెసేజ్‌లు, ఫార్వర్డ్ మెసేజ్‌లు నమ్మి గొడవలకు పాల్పడవద్దన్నారు. నిమజ్జన ప్రదేశాలకు వెళ్ళేటప్పుడు పిల్లలు, వృద్ధులు, మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి నిమజ్జనానికి రావద్దని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి




ఒక్కరూ పోలీస్ విభాగం, స్థానిక కమిటీ సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిమజ్జనం కోసం వెళ్ళే వాహనాలను రూల్స్‌కి లోబడి నడపాలి, ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలన్నారు.నిమజ్జనం సమయంలో ఏవైనా అనుమానాస్పద విషయాలు, గొడవలు గమనించిన వెంటనే 100 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులు సహా అన్నీ మతాల ప్రజలు పరస్పర సౌహార్దంతో సహకరించి పండుగను శాంతియుతంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా, భక్తి భావంతో, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం శాంతియుతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

# నిమర్జన ఏర్పాట్లను పరిశీలించిన మంచిర్యాల ఎసిపి ప్రకాష్ గారు

**గణేష్ శోభయాత్ర, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలి : మంచిర్యాల ఏసీపీ ప్రకాష్**

**సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక )**
రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పరిసర ప్రాంతాల్లో గణేష్ నిమర్జన వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మాంచిర్యాల ఎసిపి ప్రకాష్ గారు అన్నారు. లక్షెట్టిపేట పట్టణ గోదావరి నది వద్ద నిమార్జన ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గణేష్ నవరాత్రుల అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జనం రోజు పూజ కార్యక్రమాలు త్వరితగతికన పూర్తి చేసుకొని విగ్రహాలు ను శోభయాత్ర నిమజ్జన ప్రక్రియ



ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని, సమస్యత్మక ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో అన్ని రకాల భద్రత, రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహానాలపై వెళ్లే వారిపై రంగులు చల్లకూడదని, విగ్రహాల ఎత్తును బట్టి నిర్దేశించిన స్థానాలకు విగ్రహాలను తీసుకు వెళ్లాలని, శోభాయాత్ర సమయాల్లో విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండాలని, చిన్న పిల్లలను గోదావరి, చెరువుల వద్దకు నిమార్జనానికి తీసులెల్లకూడదని, నీటిలో నేరుగా ఎవరు దిగకూడదన్న విషయాలు మండపాల నిర్వాహకులకు తెలియజేయాలని అధికాయులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ రమణమూర్తి, ఎస్సై సురేష్, తహాసీల్దార్ దిలీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ ఉన్నారు.

# రాయికల్‌లో వీధికుక్కల బెడద

**-మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం.**



**రాయికల్ సెప్టెంబర్ 04 (తెలంగాణ ప్రతిక):**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో వీధికుక్కల బెడద తీవ్రంగా పెరుగుతోంది. ఈ సమస్యపై ఆందోళన చెందిన పట్టణ ప్రజలు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కు గురువారం వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ ప్రజలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయి.ఇటీవల పదుల సంఖ్యలో పిల్లలు, పెద్దలు కుక్కల దాడులకు గురై ఆస్పత్రి పాలైన ఘటనలు చోటుచేసుకున్నాయి. చర్మవ్యాధులతో బాధపడుతున్న కుక్కలు కూడా వీధుల్లో తిరుగుతూ వాహనదారులపై దూకడం, వెంటపడడం వంటి ఘటనలు భయాందోళన కలిగిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరుతూ,పట్టణాన్ని వీధికుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సామల్ల సతీష్, లింగ శ్రీనివాస్, అందె శంకర్, అల్లె నర్సయ్య,శ్రీ గద్దె సుమన్, కడకుంట్ల మనోహర్, గట్ల కిషన్, వాసం గంగాధర్, నవీన్ తదితరులు వినతి పత్రం అందజేశారు.

## వర్కుడు పెల్లిలో. కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 4**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామంలో గణేష్ మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాత నాగవెల్లి దశరథ భారతమ్మ వారి కుమారులు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. అన్నదాత మీడియాతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గణేష్ మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామం ప్రజలు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనారు.



## శ్రీ గణేష్ మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 4.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో శ్రీ గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా వేముల సహదేవు అండాలు వెంకటేశం కల్పన చరిత అద్వైత మరియు కోతి వీరేందర్ రెడ్డి అశ్విత రెడ్డి అయాన్స్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని గణేష్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిని పాండు వెంకటేశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి మరియు వెంకటేశ్వర నగర్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.





## వీణవంక లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 4( తెలంగాణ పత్రిక).**
వీణవంక మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీణవంక గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుక లు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీణవంకలో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయం తి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా ని ర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడేనని అభివర్ణించారు.ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యా బుద్ధులు నేర్పడం తమకు దేవుడిచ్చిన వరంగా భావిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు, ఉపన్యాసాలు, పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## “ ప్రభుత్వ పాఠశాలలకు కుర్చీల వితరణ



సదాశివనగర్, సెప్టెంబర్4(తెలంగాణ పత్రిక):
సదాశివనగర్ మండలం ఉత్తనూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు పూర్వ ఉపాధ్యయుడు బానోత్ శ్రీరామ్ నాయక్ 5 వేల విలువగల కుర్చీలను వితరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని,విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రవేట్ పాఠశాల కంటే మెరుగైన వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బాలంబాయి,ఉపాధ్యాయులు చాంద్ పాషా,అశోక్,వర్మ,సదానంద్,బాపురెడ్డి,గంగారాం,మహేష్,శ్రవంతి,మూర్తి పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



సదాశివనగర్, సెప్టెంబర్4(తెలంగాణ పత్రిక):
బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టుల పట్ల సదాశివనగర్ మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తమ పార్టీ నాయకులు,కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అకాల వర్షంతో వరదల తీవ్రతతో నష్టపోయిన పంటలకు 200 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వం ఆదుకోవాలి కానీ అక్రమ అరెస్టు చేయడం కరెక్ట్ కాదని చెప్పారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్ని మండలాల్లో తిరిగి రైతుల సమస్యలు విన్నవించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నర్సింలు,మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్,మండల ప్రధాన కార్యదర్శి తీగల నాగగౌడ్,నాయకులు రమేష్,దత్తురావు,రాజు,సుధాకర్ రావు,సంగారావు,పరమేష్,ఉమర్, సతీష్ తదితరులు

## అంతిమ యాత్ర పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్



వెల్గటూర్ సెప్టెంబర్ 04(తెలంగాణ పత్రిక)
వెల్గటూర్ మండలం కప్పరావుపేట గ్రామానికి చెందిన గంద్ర రంగారావు మృతి చెందగా విషయం తెలుసుకున్న మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం నిర్వహించిన అంతిమయాత్ర దహన సంస్కారాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు, మద్దుల గోపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి,గోళ్ళ తిరుపతి,గాజుల రవి,నేరెళ్ళ రమేష్, కుసా లక్ష్మణ్,వేముల ప్రవీణ్, గర్వాందుల శ్రీనివాస్, దావుల లక్ష్మణ్, శేశి, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు..

## పేపర్ బాయ్ సన్మానించిన వాసవి వాగ్దేవి క్లబ్ అధ్యక్షులు

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4:
వాసవి వాగ్దేవి క్లబ్ అధ్యక్షులు రూప శ్రీ నివాసం లో అంతర్జాతీయ పేపర్ బాయ్ దినోత్సవ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఓజ్జల రాజమణి తో కలసి తెల్లవారక ముందే ఇంటింటికి వార్త పత్రిక లను చేరవేసే పేపర్ బాయ్ ని శాలువా కప్పి జ్ఞాపికతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రూప శ్రీ మాట్లాడు తూ వార్త పత్రికల ను ఇంటింటికి చేరవేసే న్యూస్ పేపర్ బాయ్స్ తెల్లవారకముందే ప్రపంచంలోని వార్తలన్నింటిని ప్రజల కళ్ళ ముందు ఉంచే వారి ప్రయత్నం ఎంతో గర్వనీయ మని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్త పత్రిక డిస్ట్రిబ్యూటర్ ప్రకాష్, స్థానికులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థులైన నేటి ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 ధర్మారం
వారంతా చిన్ననాడు బుడిబుడి అడుగులు వేసుకుంటూ నడిచిన బడి అది. ఓనమాలు దిద్ది విద్యార్థిగా బాల్యదశలో శ్రీకారం చుట్టిన విద్యాలయం అది. ఎన్నో ఆటలు ఆడుకుంటూ ఆనందించిన ఆనందనిలయం అది.తర్వాతి కాలంలో జీవితంలో ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నారు వారు.ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారిని తమకు చదువు నేర్పిన బడి ఆత్మీయంగా ఆహ్వానం పలికింది. తన ఒడిలో అక్షరాభ్యాసం చేసి ఎదిగిన ఆ ఉపాధ్యాయులను చూసి ఆ పాఠశాల ఆనందించింది. వారికి స్వాగతం పలికి ఆత్మీయంగా సత్కరించింది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన ఐదుగురు ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పత్తిపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్




రావు, ఇదే మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఖిలవనపర్తిలో ఎస్. జి. టీ గా పనిచేస్తున్న ఈగం సంతోష్ కుమార్, కొత్తపల్లి ఎస్. టి. సి. ప్రాథమిక పాఠశాలలో ఎస్. జి. టి. గా పనిచేస్తున్న ఎల్మదాసరి రవి, కటికెనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్. జి. టి. గా పని చేస్తున్న భాగ్యలక్ష్మి, జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచెర్ల బి సి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఈగం రాజేందర్ లను పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాలువా, మొమంటోలతో ఘనంగా సన్మానించారు. వారు చదివిన పాఠశాలలో సన్మానం పొందిన సందర్భంగా



సన్మాన గ్రహీతలైన ఉపాధ్యాయులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.తమలాగే ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని అభిలసించారు. తాము ఎల్లవేళలా తమ చిన్ననాటి పాఠశాల అభివృద్ధికై సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయులు గండ్రాతి శ్రీలత, అనుమల్ల శారదా, సిరిపురం సునిల్, చెక్కపల్లి అరుణశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఉత్సవ ఏర్పాట్ల కోసం మున్సిపల్ ఆఫీస్ ముట్టడి

-ముట్టడి చేసిన భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4
భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ మాట్లాడుతూ వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ పూర్తిగా విఫలమైందని హిందువుల పండుగలను చిన్నచూపు చూస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హిందువులందరు గమనిస్తున్నారని వినాయక ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ శాఖ నుండి ఎటువంటి ఏర్పాట్లు చేయడం లేదని రోడ్లు చాలా



వరకు గుంతలు పడి వినాయక విగ్రహాలు కిందపడి ప్రమాదం ఉందని,లైటింగ్ వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయడం పోవడం దురదృష్టకరమని ప్రధాన కూడలిలో ఎటువంటి లైటింగ్ ఏర్పాటు చేయలేదని వారు తప్పు పట్టారు ఇట్టి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే జగిత్యాల బంద్ కూడా పిలుపు ఇస్తామని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ డిఇ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న, ఉపాధ్యక్షులు ఠాగూర్ పవన్ సింగ్, ఇట్యాల రాము, ముద్దం రాము కార్యదర్శులు గడ్డల లక్ష్మి, మేడిపల్లి పుష్ప,రెడ్డి,ముద్దం గంగారెడ్డి, బిజెపి జిల్లా నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, బొడ్డు పెద్ద గంగారం,సాంబారి కళావతి,బిజెపి నాయకులు గుండేటి గోపి, దురిశెట్టి,మమత,మేకల లక్ష్మి, పిండేరు సోమ లక్ష్మి ,భానుప్రియ మధురిమ,ఓడ్నాల మహేష్, కాసెట్టి తిరుపతి,తిరుపురం రామచంద్రం,జున్ను సంతోష్ ,రాధా కిషన్, జున్ను రాజేందర్, సొట్ట సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ కేక్ కట్ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాసును ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో




సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రొఫెసర్గా,వైస్ ఛాన్సలర్ మన దేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎనలేని సేవలు అందించారని,వారి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు తో సత్కరించడం జరిగిందని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు గొప్పగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హొటళ్లలోను బీర్ల తయారీ విక్రయం

- ‘మైక్రో బ్రూవరీ’లకు లైసెన్సులు జారీ చేయనున్న ఆబ్కారీశాఖ

సంగారెడ్డి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...
ఇకపై హొటల్ లేదా రెస్టారెంట్లోనూ బీర్ల విక్రయించవచ్చు. వాటిలో అక్కడికక్కడే తయారు చేసి అమ్మేందుకు తెలం గాణ ఆబ్కారీశాఖ లైసెన్ను జారీ చేయనుంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రూవరీ యూనిట్ల ఏర్పాటుకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను బుధవారం ప్రారంభించింది. ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రమే మైక్రో బ్రూవరీల నిర్వహణకు అవ కాశముంది. 18 మైక్రో బ్రూవరీలు ఉన్నాయి. వీటిని మున్సిపల్ కార్పొరేషన్లకు విస్తరించేందుకు ఆబ్కారీశాఖ తాజా నోటిఫికేషన్ జారీ చేసింది. దర ఖాస్తుదారులు రూ. లక్ష తిరిగి చెల్లించలేని రుసుంతో కూడిన దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. హొటళు ,, రెస్టారెంట్లు, 2బీ బార్లు, ఎలైట్ బార్లు, సీ1 క్లబ్, టీడీ1, టీడీ2 లాంటి ప్రాంగణాల్లో వీటిని ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే కనీసం 1,000 చదరపు మీటర్ల విస్తీర్ణంతో కూడిన ప్రాంగణం అవ సరం. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలో బోడు ప్పల్, జవహర్ నగర్, పీర్జాదీగూడ, నిజాంపేట్, బడంగ్పట్, బండ్లగూడ జాగీర్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లతోపాటు కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, ఆదిలాబాద్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆబ్కారీశాఖ ప్రకటించింది. టీసీయూఆర్ పరిధిలోని వారు ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో.. మిగిలిన కార్పొరేషన్లకు సంబంధించి ఆయా డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో దర ఖాస్తులు అందజేయాలంది. పూర్తి వివరాలకు tgbcl.telangana.gov.in వెబ్సైట్ను సందర్శించాలని సూచించింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించిన

-శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

నర్సంపేట సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక
నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కాలేజీలో నూతన సిటీ స్కాన్ సెంటర్ ను ప్రారంభించారు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాధవ రెడ్డి మాట్లాడుతూ సిటీ స్కాన్ సేవలను నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు మన రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అందిస్తుంది అన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నారు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ,ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆర్డీవో ఉమారాణి గారు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మోహన్ దాస్ కిషన్ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మెదక్ భరోసా కేంద్రం ఆధ్వర్యంలో







**-విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సిలింగ్ ప్రదర్శించారు**

**-మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్**

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 04(తెలంగాణ పత్రిక):

మెదక్ భరోసా కేంద్రం ఆధ్వర్యంలో టీజీడబ్ల్యూఆర్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ స్వేత, కౌన్సిలర్ సౌమ్య, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ పద్ధతులను ప్రదర్శించారు. ఫిల్లిస్ క్రిస్టల్ మెథడ్ ద్వారా మానసిక శాంతి, అవగాహన పెరుగుతుందని వివరించారు. మేపోల్ యాక్టివిటీ ద్వారా ప్రతికూల ఆలోచనలు తగ్గుతాయని, బీచ్ బాల్ థెరపీతో భయం, అసురక్షిత భావాలు తొలగుతాయని తెలియజేశారు. అలాగే గోల్డెన్ సర్కిల్ మరియు స్టార్ థెరపీల ద్వారా విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగగలరని వివరించారు. ఈ పద్ధతులను విద్యార్థులు ప్రతిరోజూ సాధన చేయగలిగేలా పీటీ టీచర్‌కు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అదనంగా విద్యార్థులకు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. భరోసా సేవలు, బాలికల భద్రత, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజ్ చట్టం పరిణామాలు, స్వీయరక్షణ పద్ధతులు, విద్య ప్రాముఖ్యత, లక్ష్య నిర్ధారణ, సానుకూల ప్రవర్తన, గుడ్ టచ్ %–% బ్యాడ్ టచ్ గుర్తించడం, సోషల్ మీడియా వినియోగం, హెల్ప్‌లైన్ నంబర్లు, టి–సేఫ్ యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా కేస్ స్టడీస్ కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. యువతకు చట్టపరమైన అవగాహన, భద్రతా చర్యలు, మానసిక ఆరోగ్య పద్ధతులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో అక్కన్నపేట మండలంలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి 9.75 కోట్ల రూపాయలు మంజూరు

**– మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న గారికి ప్రత్యేక దన్యవాదములు**

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.04

హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాల నిమిత్తం గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ నిధులనుండి రూ. 9.75 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. పంతులు తండా నుండి ధరావత్ తండా వరకు సిసి రోడ్డు, పంతులు తండా నుండి పిక్కు తండా వరకు సిసి రోడ్డు, తుక్కి తండా నుండి నందారం వరకు బీటీ రోడ్డు, పంజాగుట్ట తండా క్రాస్ నుండి రాజు తండా వరకు బీటీ రోడ్డు, అక్కన్నపేట నుండి నర్సింగ్ తండా వరకు



సిసి రోడ్డు, అక్కన్నపేట నుండి గోవర్ధనగిరి కి వయా బోడిగపల్లి ఆర్ అండ్ బి రోడ్డు లు ఈ నిధుల కింద మంజూరయ్యాయి. మంజూరు అయిన పనులు వేగంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. పెద్ద ఎత్తున రోడ్లు ఇతర అభివృద్ధి పనులు మంజూరు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి అక్కన్న పేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు గిరిజన ప్రజలు మంత్రి పోన్నం ప్రభాకర్ అన్న గారికి కాంగ్రెస్ పార్టీ నేత ధరావత్ తిరుపతి నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి పథకం పేదల సామజిక గౌరవానికి ప్రతిభింబం

**-గూడులేని పేదలు ఉండకూడదనే దృఢసంకల్పంతో కృషిచేస్తున్నా**

**-ప్రభుత్వ పెద్దలను నిలదీసి అభివృద్ధి నిధులు సాధిస్తున్నా**

**-కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం శుభపరిణామం**

**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**-ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**

**-సంక్షేమపథకాలు పంపిణీ, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద వర్గాల సామాజిక గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని, పేదల సొంతింటి కల నెరవేరడంలో ఈ పథకం కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండలంలో సుజాతనగర్, సింగభూపాలెం, గరీబ్‌పేట, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం సుజాతనగర్ రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో మంజూరిపత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే దృఢ సంకల్పంతో అక్రమాలకూ తావులేకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి మొదటిదఫా ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. దశలవారీగా ప్రతి పేద



కుటుంబానికి గృహవసతి కల్పిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి నిధుల మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అనునిత్యం శ్రమిస్తున్నానని, నిధులకోసం ప్రభుత్వాన్ని ఎదురించడానికైనా వెనుకాడబోనన్నారు. నాలుగు పంచాయతీల పరిధిలో 136మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిపత్రాలు అందించడం జరిగిందని, రూ. 60లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా చుంచుపల్లి మండలంలోని ధన్బాద్, అంబేద్కర్ నగర్, రాంపూర్లో నిర్మించిన జిపి కార్యాలయాలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లక్ష్మీదేవిపల్లిలో రూ. 24లక్షల వ్యయంతో నిర్మించిన జిపి కార్యాలయం మీటింగ్ హాల్, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా విద్యానగర్, సారయ్య కాలనీల ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ. 70లక్షలతో వాటర్ ట్యాంక్, నూతన పైప్ లైన్ నిర్మాణం, పైపులైన్ల పొడగింపు పనులకు శంకుస్థాపన, విద్యానగర్లో రూ. 5. 22కోట్ల ఎల్డబ్ల్యూఈ నిధులతో నిర్మించిన భవనంలో నర్సింగ్ కళాశాలను ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి ప్రారంభించడం జరిగిందని కూనంనేని తెలిపారు. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన ఇండ్లు నిర్మించడమే లక్షంగా



ప్రభుత్వం పనిచేస్తోందని, సొంత ఇల్లు పేదకుటుంబాల కల అని, ఆ కళను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని, కేంద్రం నుంచి ఆశించినంత సహాయం అందకపోయినప్పటికీ పక్కాగృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అమలు నిర్విరామంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తానని పేరొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులునాగ సీతారాములు, ఆళ్ల మురళి, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, కూచిపూడి జగన్, రజాక్, పూనెం శ్రీనివాస్, చింతలపూడి రాజశేఖర్, చీకటి కార్తీక్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, కొమారి హన్మంతరావు, దీటి లక్ష్మీపతి, వట్టికొండ మల్లికార్జునరావు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, తాళ్లూరి పాపారావు, తహసీల్దార్లు కృష్ణప్రసాద్, శిరీష, కృష్ణ, ఎంపిడివోలు భారతి, అంకుబాబు, శుభాషిణి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పిఆర్ ఏఈ శివలాల్, నవీన్, రామకృష్ణ, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం నిలిచిన చల్లూరు విద్యార్థులు

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్4( తెలంగాణ పత్రిక).

సమగ్ర శిక్ష ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ కింద జిల్లా స్థాయిలో ఎలమెంటరీ స్థాయిలో 8, 9 తరగతుల విద్యార్థులకు రా క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది . ఈ పోటీలలో జడ్పిహెచ్ఎస్ చల్లూరు పాఠశాల నుండి సాత్విక్ ,సాయి దీక్ష ,సాత్విక ,భావన చరిత టీం పాల్గొనగా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందారు. విద్యార్థుల ప్రతిభను జిల్లా విద్యాధికారి చైతన్యజైని , సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు అభినందించారు.




## అంత్యక్రియలకు స్నేహితుల ఆర్థిక సహాయం



ముధోల్, 04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లకు చెందిన 2005–2006 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు స్నేహితుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని గురువారం కుటుంబీకులకు అందజేశారు. మండల కేంద్రంలోని కోట్ గల్లీకి చెందిన రాజేశ్వర్ బాల్యమిత్రుడు ఇటీవలే మృతి చెందాడు. దీంతో చిన్ననాటి మిత్రుడు మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని ప్రతి ఒక్కరికి తోచినంత రూ .11వేలను పోగు చేసి అంత్యక్రియలకు అందజేశారు. ప్రతి ఒక్కరు కష్టసుఖాల్లో తోడుండాలని స్నేహితులు అన్నారు

## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని పురాణా బస్తీ కాలనీకి చెందిన అహమ్మది కథాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని గురువారం క్యాంపు కార్యాలయంలో అహమ్మది కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక)



ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఆర్‌పి కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులందరినీ 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు గురువారం ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవీ మాట్లాడుతూ, దేశ మాజీ రాష్ట్రపతి, మహా విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయుల పాత్రను కొనియాడుతూ సమాజ భవిష్యత్తు నిర్మాణంలో వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. విద్య మాత్రమే కాకుండా విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి గొప్ప గుణాలను విద్యార్థుల్లో నాటేది ఉపాధ్యాయులేనని చెప్పారు. ఉపాధ్యాయుల కృషి వల్లనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొంటూ, ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఇందిరా, రవీందర్, నరసింహ, సంధ్యారాణి, గోపిక, చంద్ర రాణి, అఫ్సర, విద్యార్థులు రాజేందర్, శ్రీనివాస్, నరేష్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా గీకురు రవీందర్ నియామకం

చిగురుమామిడి,సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక):




కరీంనగర్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఎంపికయ్యారు. గురువారం రోజున జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘ నాయకులు సమావేశమై శాసనమండలి డిప్యూటీ చైర్మన్,రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశానుసారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన గీకురు రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో ముదిరాజు మత్స్యకారులను చైతన్య పరుస్తూ,మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ముదిరాజులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. తనకు అప్పగించిన



బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ స్థానిక సంస్థలలో ముదిరాజుల ప్రజా ప్రాతినిధ్యాన్ని పెంచుట కొరకు పని చేస్తానన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం గార్లు, సహకరించిన రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు, ఏయంసి ఛైర్మెన్ తిరుపతి, కొలకాని నర్సయ్యతో పాటు జిల్లా సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక


# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా రాజగోపాలపేట పాలిటెక్నిక్ ఉపన్యాసకుడు

**-ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందనున్న రామకృష్ణ**

**నంగునూరు, సెప్టెంబరు 04(తెలంగాణ పత్రిక):**



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో సీనియర్ ఉపన్యాసకుడు (లెక్చరర్) వి.రామకృష్ణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో వి. రామకృష్ణ సీనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో ఎంటెక్ చదివిన రామకృష్ణ 2012 మే 12వ తేదీన సిరిసిల్లలోని ఎస్ఆర్ఆర్ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో లెక్చరర్ గా ఉద్యోగంలో చేరారు. వరంగల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కు బదిలీపై వెళ్లిన ఆయన అక్కడ ఆగస్టు 2024 వరకు పనిచేశారు. లెక్చరర్ గా పనిచేస్తూనే జైపూర్ లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీలో పి.హెచ్ డి. చేశారు. ఆగస్టు 2024లో పదోన్నతి పొంది రాజగోపాలపేటలోని సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో సీనియర్ ఉపన్యాసకుడిగా విధుల్లో చేరారు. పాలిటెక్నిక్ లో సీనియర్ ఉపన్యాసకుడిగా పనిచేస్తూనే కంప్యూటర్ సైన్స్ లో "ఎన్హాన్సింగ్ ద క్వాలిటీ ఫర్ డిస్ట్రిబ్యూటెడ్ క్లౌడ్ స్టోరేజ్ సిస్టం యూజింగ్ బ్లాక్ చైన్ బేస్డ్ ఫీచర్ సెలక్షన్ మెథడ్స్" అనే సిద్ధాంత వ్యాసానికి జైపూర్ లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ రామకృష్ణకు పి.హెచ్ డి పట్టా అందించింది. డాక్టరేట్ పట్టాను పొందిన రామకృష్ణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలలోని పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థుల కోసం 15 పాఠ్య పుస్తకాలను రూపొందించారు. మొత్తం 20 సంవత్సరాల తన సర్వీసులో ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థులకు 18 సంవత్సరాల పాటు కంప్యూటర్ సైన్స్ బోధించడమే కాక, రెండేళ్లు కంప్యూటర్ పరిశ్రమకు తన సేవలను అందించారు. రామకృష్ణ సేవలను గుర్తించిన రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రభుత్వానికి ప్రతిపాదించింది. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రామకృష్ణను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసింది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన రామకృష్ణను రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధాన ఆచార్యుడు అలుగోజు గోవర్ధన్, ఉపన్యాసకులు అభినవ్, షెహబాజ్, రాజు పాతూరి శ్రీనివాసరెడ్డి, రాజేష్, కమాల్ అహ్మద్, రాజమౌళి, కవిత, జ్యోతి, శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# ఎస్సీ కాలనికి రోడ్డు బ్రిడ్జి నిర్మించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కు వినతి

**- స్పందించిన ఛైర్మెన్ మంత్రితో మాట్లాడి సమస్యను తీరుస్తానని హామీ.**

**- డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్.**



**దుబ్బాక, సెప్టెంబర్04**

దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామం, మధిర గ్రామం అయిన ఎల్లాపూర్(ఎస్సీ కాలనీ) రెండు గ్రామాల సమస్య అయిన రోడ్డు, బ్రిడ్జి మంజూరు చేయించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్ గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఛైర్మెన్ బక్కి వెంకటయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భీమ్ శేఖర్ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల క్రితం ఈ రెండు గ్రామాల మధ్య మట్టి దారిని వెయ్యడం జరిగింది. కాని వర్షాలు కురిస్తే చాలు రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిపోవడంతో, నిత్యవసర సరుకులకు, వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళాలంటే పక్క గ్రామం అయిన మెహినికుంట నుండి మూడు కిలోమీటర్ల దూరం చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని, అందువల్ల రెండు గ్రామాల ప్రజలు చాలా సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాజక్కపేట నుండి ఎల్లాపూర్ మీదుగా వెంకట్రావుపల్లి స్టేజి వరకు దాదాపు మూడు కిలోమీటర్ల రహదారి,బ్రిడ్జి మంజూరు చేయించాలని కమిషన్ చైర్మన్ కు వివరించడం జరిగిందన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన కమిషన్ చైర్మన్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)**





ఆమనగల్లు పట్టణములోనీ శ్రీలక్ష్మి గార్డెన్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని అన్నారు. కార్యకర్తల కృషి వల్లే కల్వకుర్తి నియోజకవర్గంలో 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ జెండా ఎగిరిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసినా ధైర్యం, ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. త్వరలో గ్రామాల్లో కమిటీలు వెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరి భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు,మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మార్కెట్ డైరక్టర్లు వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ ధనుంజయ్య , మాజీ వైస్ ఎంపీపీ ఆనంత రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ నిట్ట నారాయణ,పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు ఎంగాలి ప్రసాద్, ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి పరీధ్,వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు పట్టణ ముఖ్య నాయకులు ఆదివాసీ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్,సత్యం,వేంకట్ రెడ్డి,ఖాదర్,శ్రీధర్,కాలే మల్లయ్య, అలీం, దుడ్డు కృష్ణ, విజయ్ రాథోడ్,కొప్పు సుదర్శన్, ద్యాసాని బాల్ రెడ్డి, రమణరెడ్డి, మల్లేష్ నాయక్,శ్రీను నాయక్, కొప్పు సాయిలు, కొప్పు శ్రీశైలం, కొప్పుయాదయ్య,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం







**-పాల్గొన్న బిఆర్ఎస్ యూత్ వింగ్,అంజయ్య నగర్ గోల్డెన్ మక్కల ప్రభాకర్,మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్04 తెలంగాణ పత్రిక :**

గణపతి నవరాత్రులు పురస్కరించుకుని గత కొన్ని సంవత్సరాలుగా అంజయ్య నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచముఖ గణపతి ని ఏర్పాటు చేసి గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి నిర్వాహకులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిలుగా బిఆర్ఎస్ యూత్ వింగ్ అంజయ్య నగర్ గోల్డెన్ మక్కల ప్రభాకర్, (ప్రభు) మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాతో సన్మానించారు.అనంతరం 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నేతలు మక్కల అశోక్,ఫిరోజ్, మక్కల సత్యనారాయణ, దేవులపల్లి శ్రీనివాస్,నవీన్,రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున యాదవ్, కనకరాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు..

# భద్రాచలంలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక**



కొత్తగూడెం : భద్రాచల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృత భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని ఆయన హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మానసిక వికలాంగులకు చేయూతనందించడం అదృష్టం

**-అభయ జ్యోతి విద్యార్థులకు 35 వేల చేయూత**

**- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాండిల్య**

**సిద్దిపేట, సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక)**






మానసిక వికలాంగ విద్యార్థులకు చేయూతనందించే అవకాశం రావడం మహాభాగ్యం అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాండిల్య అన్నారు. గురువారం లయన్స్ భవన్ లో నిర్వహిస్తున్న అభయ జ్యోతి మనోవికాస కేంద్రం విద్యార్థులకు 35 వేల విలువ గల స్కూల్ బ్యాగులు, స్టీల్ ప్లేట్లు, నోట్ బుక్స్, స్టేషనరీ తో పాటు ఒక నెలకు సరిపడా భోజనం సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల కేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ సైనికుల నుండి సేకరించిన విరాళాలతో ప్రతి యేట వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ తారకనాథ్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ ప్రతినిధులు బాలమురలీకృష్ణ, రామకృష్ణ, యాదయ్య, నరసింహ చారి, లయన్స్ ప్రతినిధులు గంప రమేష్, కొమురవెల్లి శేఖర్, మంతపూరి నారాయణ, జోజి, నిర్మలా రాణి తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు పరిధిలో పలు గణేష్ మండపాలన సందర్శించిన : జంపన ప్రతాప్

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్04 తెలంగాణ పత్రిక :**





గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఆరోవ వార్డు రెడ్డి కంపౌండ్ బస్తీ వాసులు,మర్రి రాంరెడ్డి కాలనీ అసోసియేషన్, కాలనీ వాసులు,మాల్యాద్రి ఆహ్వానంమేరకు గణేష్ మండపాలను బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సందర్శించి ప్రత్యక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు జంపన ప్రతాప్ కు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్ మురారీ,సంపత్ కుమార్,రాజశేఖర్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com